Downloaded from https:// www.studiestoday.com

కర్నాటక ప్రభుత్వం

# విజ్ఞానం

# SCIENCE

## భాగం - 1

## PART - 1

(పరిష్కృత-REVISED)

తెలుగు మాధ్యమం

TELUGU MEDIUM

7

ఏడవ తరగతి

SEVENTH STANDARD

©KTBS
Not to be republished

కర్నాటక పాఠ్య పుస్తక సంఘం (రి.)
100 అడుగుల రింగ్ రోడ్డు, బనశంకరి 3వ స్టేజి,
బెంగళూరు - 560 085.

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# Preface

The Textbook Society, Karnataka, has been engaged in producing new textbooks according to the new syllabi which in turn are designed on NCF - 2005 since June 2010. Textbooks are prepared in 12 languages; seven of them serve as the media of instruction. From Standard 1 to 4 there is the EVS, mathematics and 5th to 10th there are three core subjects, namely, mathematics, science and social science.

NCF - 2005 has a number of special features and they are:

- connecting knowledge to life activities.
- learning to shift from rote methods.
- enriching the curriculum beyond textbooks.
- learning experiences for the construction of knowledge.
- making examinations flexible and integrating them with classroom experiences.
- caring concerns within the democratic policy of the country.
- making education relevant to the present and future needs.
- softening the subject boundaries integrated knowledge and the joy of learning.
- the child is the constructor of knowledge.

The new books are produced based on three fundamental approaches namely, Constructive approach, Spiral approach and Intergrated approach.

The learner is encouraged to think, engage in activities, master skills and competencies. The materials presented in these books are integrated with values. The new books are not examination oriented in their nature. On the other hand they help the learner in the all round development of his/her personality, thus help him/her become a healthy member of a healthy society and a productive citizen of this great country, India.

Mathematics is essential in the study of various subjects and in real life. NCF 2005 proposes moving away from complete calculations, construction of a framework of concepts, relate mathematics to real life experiences and cooperative learning. Many students have a maths phobia and in order to help them overcome this phobia, jokes,

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

puzzles, riddles, stories and games have been included in textbooks. Each concept is introduced through an activity or an interesting story at the primary level. The contributions of great Indian mathematicians are mentioned at appropriate places.

We live in an age of Science and Technology. During the past five decades man has achieved great things and realized his dreams and reached pinnacle of glory. He has produced everything to make life comfortable. In the same way he has given himself to pleasures and reached the stage in which he seems to have forgotten basic sciences. We hope that at least a good number of young learners take to science in higher studies and become leading scientists and contribute their share to the existing stock of knowledge in order to make life prosperous. Ample opportunity has been given to learners to think, read, discuss and learn on their own with very little help from teachers. Learning is expected to be activity centered with the learners doing experiments, assignments and projects.

7th standard Social Science Textbook has been prepared based on the prescribed syllabus. And all the features of NCF 2005 and KCF 2007 have been included in the Text Book. This new Text Book has given importance to enhance the creativity of students by including activities. Many projects are included to help students to gain knowledge. This Text Book has been written in such a way that students need not memorise historical dates and other information.

The Textbook Society expresses grateful thanks to the Chairpersons, Writers, Scrutinisers, Artists, Staff of DIETs and CTEs and the Members of the Editorial Board and Printers in helping the Textbook Society in producing these textbooks.

©KTBS Not to be republished

**Prof. G.S. Mudambadithaya**
chief Coordinator
Curriculum Revision and Textbook Preparation
Karnataka Textbook Society®
Bengaluru, Karnataka

**Nagendra Kumar**
Managing Director
Karnataka Textbook Society®
Bengaluru, Karnataka



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## Chairpersons Speak

NCERT has framed **National Curriculum Framework-2005** considering the educational changes at the global level. Based on this, **Karnataka Curriculum Framework** has been designed by involving teachers, subject experts and those who are interested in education.

Keeping in view the meaning and nature of science, the text book has been prepared on the basis of constructivism. Observation and experimentation are the basis of science. They are closely related to constructivism. An effort has been made to provide ample opportunities and encouragement to the children to draw conclusions by doing activities which promote thinking, exploring and self experience. It helps to apply scientific concepts to real life experience and examples.

We hope that the box items such as **Word help, Know this** and **Think** given in each unit promote meaningful learning by involving the children in self-learning and participatory learning. We expect that the teachers and parents will help the children to develop research mind and creativity by giving co-operation and guidance to conduct the experiments and project works.

We thank all who involved in the preparation of the text book. Suggestions to improve the quality of the text book are always welcome.

**Dr. G.M. Nijaguna**

**Dr. H.S. Ganesha Bhatta**

Chairpersons

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# Text Book Committee

**Chairpersons:**

1. **Dr. G.M. Nijaguna,** Prinicipal(Retd.) Vijaya College, RV Road, Bengaluru.
2. **Dr. H.S. Ganesha Bhatta,** Principal, MES College of Education, Rajajinagar, Bengaluru.

**Members:**

1. **Dr. P. Nagaraju,** Vice Principal, Vijaya College, RV Road, Bengaluru.
2. **Sri M. Manjunathachar,** H.M. GHS, Talamari, Raichur Dist.
3. **Smt. Vimala Unni,** # 77, Himagiri Apts., 15th Cross, Malleshwarm, Bengaluru.
4. **Smt. Anuradha,** Asst. teacher, Govt. PU College, Thekkatte, Kundapura Tq., Udupi Dist.
5. **Smt. A.N. Shamala,** Asst. teacher, Saraswathi Vidyanikethan, Dommasandra, Anekal Tq., Bengaluru.
6. **Sri. L.D. Murahari,** Asst. teacher, G.H.S, Kodambala, Humnabad Tq., Bidar Dist.
7. **Sri V.B. Shinge,** Drawing teacher, Karnataka High School, Dharwad.

**Scrutinizers:**

1. **Dr. R. Shailaja,** Director, Regional Environmental Studies Center, South Zone, 143, Infantry Road, Bengaluru.
2. **Sri. B.N. Suryanarayana,** Principal(Retd.), KVS, West of Chord Road, Bengaluru.

**Editorial Board:**

1. **Dr.K.S. Sameera Simha,** Professor(Retd.), Vijaya Teachers' College, Bengaluru.
2. **Sri B.R. Guruprasad,** Scientist /Public Relations Officer, ISRO, Bengaluru.
3. **Dr. Katre Shakuntala,** Professor of Zoology(Retd.), Bangalore University, Bengaluru.
4. **Prof. V. V. Anand,** Regional Institute of Education, Mysuru.

**Translators:**

1. **Sri. G. Ravindra Reddy,** H.M., Govt. Telugu H.P.S, Shivajinagar, Bengaluru.
2. **Smt. R.S. Usharani,** A.M., Govt. Telugu H.P.S, Murphy Town, Bengaluru.
3. **Sri. V. Chiranjeevi,** A.M., Govt. Telugu H.P.S, Shivajinagar, Bengaluru.

**Chief Co-ordinator:**

**Prof. G.S. Mudambadithaya,** Co-ordinator, Curriculum revision and Text book preparation, KTBS, Bengaluru.

**Chief Advisors:**

**Sri Nagendra Kumar,** Managing Director, KTBS, Bengaluru.

**Smt. C. Nagamani,** Deputy Director, KTBS, Bengaluru.

**Programme Co-ordinator:**

**Smt. N.R. Shylaja Kumari,** Senior Assistant Director, KTBS, Bengaluru.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## About the Revision of Textbooks

Honourable Chief Minister Sri Siddaramaiah who is also the Finance Minister of Karnataka, in his response to the public opinion about the new textbooks from standard I to X, announced, in his 2014-15 budget speech of constituting an expert-committee, to look into the matter. He also spoke of the basic expectations there in, which the textbook experts should follow: " The textbooks should aim at inculcating social equality, moral values, development of personality, scientific temper, critical acumen, secularism and the sense of national commitment", he said.

Later, for the revision of the textbooks from class I to X, the Department of Education constituted twenty seven committees and passed an order on 24-11-2014. The committees so constituted were subject and class-wise and were in accordance with the standards prescribed. Teachers who are experts in matters of subjects and syllabi were in the committees.

There were already many complaints, and analyses about the Textbooks. So, a freehand was given in the order dated 24-11-2014 to the responsible committees to examine and review text and even to prepare new text and revise if necessary. Eventually, a new order was passed on 19-9-2015 which also gave freedom even to re-write the textbooks if necessary. In the same order, it was said that the completely revised textbooks could be put to force from 2017-18 instead of 2016-17.

Many self inspired individuals and institutions, listing out the wrong information and mistakes there in the text, had send them to the Education Minister and to the Textbook Society. They were rectified. Before rectification we had exchanged ideas by arranging debates. Discussions had taken place with Primary and Secondary Education Teachers' Associations. Questionnaires were administered among teachers to pool up opinions. Separate meetings were held with teachers, subject inspectors and DIET Principals. Analytical opinions had been collected. To the subject experts of science, social science, mathematics and languages, textbooks were sent in advance and later meetings were held for discussions. Women associations and science related organisation were also invited for discussions. Thus, on the basis of all inputs received from various sources, the textbooks have been revised where ever necessary.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

Another important aspect has to be shared here. We constituted three expert committees. They were constituted to make suggestions after making a comparative study of the texts of science, mathematics and social science subjects of central schools (NCERT), along with state textbooks. Thus, the state text books have been enriched based on the comparative analysis and suggestions made by the experts. The state textbooks have been guarded not to go lower in standards than the textbooks of central school. Besides, these textbooks have been examined along side with the textbooks of Andhra Pradesh, Kerala, Tamil Nadu and Maharashtra states.

Another clarification has to be given here. Whatever we have done in the committees is only revision, it is not the total preparation of the textbooks. Therefore, the structure of the already prepared textbooks have in no way been affected or distorted. They have only been revised in the background of gender equality, regional representation, national integrity, equality and social harmony. While doing so, the curriculum frames of both central and state have not been transgressed. Besides, the aspirations of the constitution are incorporated carefully. Further, the reviews of the committees were once given to higher expert committees for examination and their opinions have been effected into the textbooks.

Finally, we express our grateful thanks to those who strived in all those 27 committees with complete dedication and also to those who served in higher committees. At the same time, we thank all the supervising officers of the Textbook Society who sincerely worked hard in forming the committees and managed to see the task reach its logical completion. We thank all the members of the staff who co-operated in this venture. Our thanks are also due to the subject experts and to the associations who gave valuable suggestions.

**Narasimhaiah**
Managing Director
Karnataka Textbook Society (R)
Bengaluru.

**Prof. Baraguru Ramachandrappa**
Chairman-in-Chief
Textbook Revision Committees
Karnataka Textbook Society (R)
Bengaluru.

© KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## Revision Committee

**Chairman-in-Chief :**

**Prof. Baraguru Ramachandrappa,** State Textbook Revision Committees, Karnataka Textbook Society, Bengaluru.

**Chairperson :**

**Dr.S.Shishupala,** Professor and Chairman, Department of microbiology, Davanagere University, Davanagere

**Members:**

**Smt.K. Mamatha,** Asst. teacher, GHS, Kengeri Upanagara, Bengaluru.

**Sri.K.S. Gireesh,** Asst. teacher, GHS, Jalige, Devanahalli Tq., Bengaluru Rural Dist.

**Smt. G. Renuka,** Asst. teacher, GHS, Honnashettihally, Gubbi Tq., Tumakuru Dist.

**Smt. R.N. Vasantha Sujay,** Asst. teacher, GHS, Hebbala, Bengaluru.

**Smt. A. Lakshmidevi,** Asst. teacher, GHPS, Kaveripura, Bengaluru.

**Smt. B. Hemalatha,** Asst. teacher, GLPS, K. Narayanapura, Bengaluru.

**Artist :**

**Sri. U. Hazarat Ali.,** Lecturer, Department of Fine Arts,Tumkur University, Tumakuru.

**High Power Review Committee Members :**

**Dr. T.R. Anantharamu,** Senior Scientist(Retd.), Geological Survey of India, Bengaluru.

**Prof. V.S. Vatsala,** Principal (Retd.), M.E.S College, Malleswaram, Bengaluru.

**Dr. G.M. Nijaguna,** Principal (Retd.), Vijaya College, Basavanagudi, Bengaluru.

**Prof. K.S. Nataraj,** Professor of Physics(Retd.), National College, Jayanagara, Bengaluru.

**Translators :**

**Sri. G. Ravindra Reddy,** A.M, Govt. Telugu and Kannada H.P.S, OPH Road, Shivajinagar, Bengaluru

**Smt R.S. Usharani,** H.M, Govt. Telugu and Kannada H.P.S, OPH Road, Shivajinagar, Bengaluru

**Chief Advisors :**

**Sri. Narasimhaiah,** Managing Director, Karnataka Textbook Society, Bengaluru.

**Smt. C. Nagamani,** Deputy Director, Karnataka Textbook Society, Bengaluru.

**Programme Co-ordinator :**

**Smt. N.R. Shylaja kumari,** Senior Assistant Director, KTBS, Bengaluru.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## విషయ సూచిక

### భాగం - I


| క్ర.సం. | అధ్యాయం | పుట సంఖ్య |
|---|---|---|
| 1. | ఆహారం మరియు దాని అంశాలు | 1 - 14 |
| 2. | జీవకణాలు మరియు జీవకణాల నిర్మాణం | 15 - 26 |
| 3. | ఘర్షణ | 27 - 44 |
| 4. | త్వరణం | 45 - 57 |
| 5. | శక్తి | 58 - 71 |
| 6. | ఘన, ద్రవ మరియు వాయువుల లక్షణాలు | 72 - 79 |
| 7. | ఉష్ణం మరియు ఉష్ణోగ్రత | 80 - 87 |
| 8. | ఆమ్లాలు-క్షారాలు మరియు లవణాలు | 88 - 113 |
| 9. | పరమాణువు | 114 - 127 |
| 10. | కఠిన మరియు మృదు జలం | 128 - 139 |


©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## అధ్యాయం - 1

# ఆహారం మరియు దాని అంశాలు

## (FOOD AND ITS CONSTITUENTS)

**ఈ అధ్యాయం అభ్యసించిన తరువాత మీరు;**

- ఆహారం అవశ్యకతను అర్థం చేసుకుంటారు.
- ఆహారం మూలాలు, అంశాలను గురిస్తారు.
- సమతూలన ఆహారం ప్రాముఖ్యతను ప్రశంసిస్తారు.
- కార్బో హైడ్రేట్‌లు, ప్రోటీన్లు మరియు లైపిడ్‌ల అర్థం మరియు రకాలను ఉదాహరణలతో వివరిస్తారు.
- ఆరోగ్యకర ఆహార అలవాట్లను పెంచుకుంటారు.

©KTBS Not to be republished

**ఉపాధ్యాయుడు** : ఈ రోజు మీరందరూ చాలా ఉత్సాహంతో, చురుకుగా ఉన్నట్లు కనిపిస్తున్నారు. దీనికేమి కారణమో నేను తెలుసుకోవచ్చా?

**మోహన్** : ఓహో ! ఈ రోజు ఉపహారానికి నాకిష్టమైన ఇడ్లి సాంబారు, చట్నీతో తిన్నాను.

**ఉపాధ్యాయుడు** : నువ్వేమి తిన్నావు రజియా?

**రజియా** : చపాతి మరియు కూరగాయల పళ్యం.

**ఉపాధ్యాయుడు** : గుర్మీత్ నువ్వేమి తిన్నావు?

**గుర్మీత్** : బ్రెడ్, ఆమ్లెట్

**ఉపాధ్యాయుడు** : జాన్, నువ్వేమి తిన్నావు?

**జాన్** : నేను బిస్కెట్లు తిన్నాను, పాలు త్రాగాను.

**ఉపాధ్యాయుడు** : రాము, నువ్వేమి తిన్నావు?

**రాము** : నేను రాగిముద్ద, కందిబేళ్ళ సాంబార్ మరియు అన్నంతోపాటు కూరగాయల పళ్యం తిని, మజ్జిగ త్రాగాను.

మన దేహ పెరుగుదలకు మన శరీర కార్యాచరణాలకు శక్తిని పొందడానికి, దెబ్బతిన్న అవయవాల మరమ్మతుకు మరియు అవసరమైన శక్తిని పొందుటకు మనకు ఆహార అవసరం ఉందని మనం కిందటి తరగతులలో తెలుసుకున్నాం. మనం ఆహారాన్ని మొక్కలు, ప్రాణుల మూలాలనుండి పొందుతాం. మీరు తిన్న



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఉపహారాలు వివిధరకాల ఆహార పదార్థాలను కలిగియున్నదని మన సంభాషణద్వారా నేను తెలుసుకున్నాను. అయితే ఆహారపు అన్ని అంశాలను అవసరమైన ప్రమాణంలో మీ ఉపాహారంలో ఉన్నదా అని మీరు ఆలోచించారా?

మీరు తెలుసుకొన్నట్లుగా ఉత్తమ ఆహారం, కార్బో హైడ్రేట్లు, ప్రోటీనులు, లైపిడ్‌లు, విటమిన్‌లు, ఖనిజాలు మరియు పీచు పదార్థాలను కలిగియుంటుంది. మనకు అవసరమైన పోషకాంశాలను(nutrients) నిర్ధిష్ట ప్రమాణంలో గల ఆహారాన్ని **సమతోలన ఆహారం**(balanced diet) అంటారు.




చిత్రం 1.1 : సమతోలన ఆహార మూలాలు

**దీనిని తెలుసుకోండి :**

భూమి పై గల ప్రతి జీవికీ నీరు అవసరం మన శరీరపు జీవకణాలు ఉత్తమంగా కార్యం నిర్వహించుటకు కావలసిన ప్రమాణపు నీరు అవసరమున్నది. దేహంలోని అన్నిక్రియలు నీటిని అవలంభించివుంటాయి. దీనికి శరీరంలో పోషకాంశాలను తీసుకొనుటకు, మరియు వ్యర్థపదార్థాలను బయటకు పంపడానికి నీరు సహాయపడుతుంది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఇక్కడ రాము ఉపహార విశ్లేషణ ఉంది. ఇందులో,

| | | |
|---|---|---|
| రాగిముద్ద | - | కార్బోహైడ్రేట్లు, పీచుపదార్థాలు కలిగియుంటుంది. |
| సాంబారు పళ్యం | - | ప్రోటీన్లు, లైపిడ్‌లు, విటమినులు, ఖనిజాలు మరియు పీచు పదార్థాలు కలిగియుంటుంది. |
| అన్నం | - | కార్బో హైడ్రేట్లు కలిగియుంటుంది. |
| మజ్జిగ | - | చాలావరకు క్రొవ్వును వేరుపరచి, పాలలోని ఇతర అంశాలను కలిగియుంటుంది. |

మీ తీర్మానమేమిటి? రాము ఉపహారం సమతోలన ఆహారమా?

శరీరానికి కావలసిన అన్ని పోషకాంశాలను ఏదో ఒకరకమైన ఆహారం సమకూర్చుటకు సాధ్యమా?

**కార్యాచరణం 1.1 :** ఆహారపు వివిధ మూలాలు మరియు వాటిలోని పోషకాలను చూపు ఒక చార్టు(chart)ను మీ ఉపాధ్యాయుల సహాయంతో తయారు చేయండి.

**కార్యాచరణం 1.2 :** మీ స్నేహితుల వివిధ ఉపహారాలను పట్టిక తయారుచేసి, వాటిలోగల పోషకాంశాలను కింద ఇవ్వబడిన పట్టికలో (✓) గుర్తు వేయండి.

| పేరు | ఉపహారాల పేర్లు | కార్బోహైడ్రేట్లు | ప్రోటీన్లు | లైపిడ్‌లు | విటమినులు | ఖనిజాలు | పీచు పదార్థాలు |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఎవరి ఆహారం సమతోలన ఆహారం? ఎందుకు?

ఈ అధ్యాయంలో మీరు, కార్బోహైడ్రేట్లు, ప్రోటీనులు, లైపిడ్‌ల గురించి ఎక్కువ విషయాలు తెలుసుకుంటారు.

## 1. కార్బో హైడ్రేట్లు (పిండి పదార్థాలు) :

కార్బోహైడ్రేట్లను సాధారణంగా **చక్కెరలు**(sugars)లేదా **శాకరైడ్‌లు** (saccharides) అంటారు. ఇవి కార్బన్, హైడ్రోజన్ మరియు ఆక్సిజన్‌లను కల్గియుంటాయి.

కార్బోహైడ్రేట్ అణువు(molecule) నిర్మాణాన్ని ప్రక్క చిత్రంలో గమనించండి. ఎర్ర బంతులు కార్బన్‌ను నలుపు బంతులు ఆక్సిజన్‌ను మరియు పచ్చని బంతులు హైడ్రోజన్‌ను పరమాణువును చూపుతున్నాయి. ఇక్కడ చూపించిన గొట్టాలు వీటన్నింటిని ఒకటిగా బంధించియున్నవి. మన శరీరంలో విడుదలగు ఎక్కువ శక్తి కార్బో హైడ్రేట్ల నుండే విడుదలవుతుంది.



చిత్రం 1.2
కార్బోహైడ్రేట్ల అణు నిర్మాణం

### కార్బో హైడ్రేట్ల రకాలు (Types of carbohydrates):

కార్బోహైడ్రేట్లలో మూడు రకాలు ఉన్నాయి. అవి **మోనోశాకరైడ్లు, ఆలిగో శాకరైడ్లు** మరియు **పాలి శాకరైడ్లు**.

రోగులకు, క్రీడాకారులకు గ్లూకోస్‌ను ఎందుకు ఇస్తారో మీకు తెలుసా?

**గ్లూకోస్** అత్యంత సరళమైన చక్కెర **అణువు**(molecule). పండ్లు దేనిని కల్గివుంటాయి? అవి **ఫ్రక్టోస్**(fructose)అను ఇంకొక సరళ చక్కెరను కల్గివుంటాయి. గ్లూకోస్, ఫ్రక్టోస్‌లను **మోనోశాకరైడ్లు**(monosaccharides)అంటారు. **గ్యాలక్టోస్**(galactose)అను ఇంకొక రకమైన చక్కెర కూడా ఈ గుంపుకు చేరుతుంది. ఇవి ఆరు కార్బన్ పరమాణువులను(atoms) కల్గివుంటాయి. కావున వీటిని **హెక్సోస్ చక్కెరలు**(hexose sugars) అంటారు. ఐదు కార్బన్ పరమాణువులు గల చక్కెరలను **పెంటోసస్**(pentoses) అంటారు. **రైబోస్**(ribose) మరియు **డి-ఆక్సిరైబోస్** (de-oxy-ribose)లు పెంటోస్‌లు. ఇలా ఒక సరళ చక్కెర అణువును (molecule) కల్గియున్న కార్బోహైడ్రేట్లే మోనోశాకరైడ్లు. ఇవి రుచికి తియ్యగా ఉంటాయి. నీటిలో సులభంగా(soluble) విలీనమవుతాయి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**దీనిని తెలుసుకోండి :**

గ్లూకోస్, ఫ్రక్టోస్ మరియు గ్యాలక్టోస్ ఒకే సామాన్య అణు సూత్రాన్ని కలిగి యుంటాయి. వీటి నిర్మాణంలో పరమాణువుల అమరికలో వ్యత్యాసం కల్గియుంటాయి.

గ్లూకోస్ ఫ్రక్టోస్ గ్యాలక్టోస్



$C_6H_{12}O_6$ $C_6H_{12}O_6$ $C_6H_{12}O_6$

*చిత్రం 1.3 : సరళ చక్కెరల నిర్మాణం*

మీరు రోజూ పాలు త్రాగుతారా? చక్కెర వేసుకోకుండా పాలను రుచి చూచారా? అది తీపిగా ఉందా? పాలలో **ల్యాక్టోస్**(lactose) అను చక్కెర ఉటుందని మీకు తెలుసా? పాలలో మీరు కలుపు చక్కెర **సుక్రోస్**(sucrose) లేదా **సామాన్య చక్కెర**(common sugar) ల్యాక్టోస్ మరియు సుక్రోస్. ఇవి రెండూ **డైశాకరైడ్** (disaccharide)లకు ఉదాహరణాలు. ధాన్యాలలోగల **మాల్టోస్**(maltose) కూడా ఒక డైశాకరైడ్. డైశాకరైడ్ అంశాలు కల్గియుంటాయి. డైశాకరైడ్‌లు కూడా తీపిగానుండి నీటిలో విలీనమవుతాయి.

ల్యాక్టోస్(పాలలోని చక్కెర) = గ్లూకోస్ + గ్యాలక్టోస్

సుక్రోస్( చెరుకులోని చక్కెర లేదా వంట చక్కెర) = గ్లూకోస్ + ఫ్రక్టోస్

మాల్టోస్(మాల్ట్ చక్కెర) = గ్లూకోస్ + గ్లూకోస్

**ఆలిగోసాకరైడ్‌లు**(oligosaccharides)రెండు నుండి పది మోనోశాకరైడ్ అంశాల సంయోజనంలో ఏర్పడుతుంది. ఇరు ప్రక్కల రెండు మోనోసాకరైడ్‌ల మధ్య గొలుసు లేదా కొక్కము(linkage)లను **గ్లైకోసైడిక్ బంధం**(glycosidic bond) అంటారు.

ఒక సస్య జీవకణం **కణపొర**(cell membrane) మరియు **కణకవచం**(cell wall)ను కల్గియుంటుంది. సామాన్యంగా కణకవచం **సెల్యులోస్**(cellulose)తో నిర్మించబడుతుంది. సెల్యులోస్ అనేక మోనోసాకరైడ్ అంశాలతో (10 కంటే ఎక్కువ) చేయబడివుంటాయి. అందువలన దీనిని **పాలిసాకరైడ్**(polysaccharide) అంటారు. పాలిసాకరైడ్‌కు మరొక ఉదాహరణ స్టార్చ్(starch). స్టార్చ్ మొక్కలలో సంగ్రహింపబడిన కార్బో హైడ్రేటు(reserve carbohydrate).

Not to be republished ©KTBS



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

స్టార్చ్ రుచి రహితంగా ఉండి, నీటిలో విలీనంకాదు. కార్బోహైడ్రేట్ గ్లూకోస్ అణువులుగా విభజించబడి, గ్లూకోస్ రక్తం ద్వారా పీల్చుకోబడుతుంది.

మానవులతో సహా ప్రాణులలో **గ్లైకోజన్**(glycogen) అను మరొక పాలిసాకరైడ్ ఉంటుంది. గ్లైకోజన్‌ను **ప్రాణిజన్య స్టార్చ్**(animal starch) అని వర్ణించబడింది.

మన దేహంలో గ్లూకోస్ ప్రమాణం ఎక్కువైనప్పుడు దీనిలో కొంతభాగం గ్లైకోజన్‌గా మార్పుచెందుతుంది. అది సామాన్యంగా కాలేయం(liver) మరియు కండరాలలో(muscle) విశేషంగా అస్థికండరాల(skeletal muscle)లో సేకరించ బడుతుంది. ఎక్కువైన గ్లూకోస్‌లోని కొంత భాగం కొవ్వుగా మార్పుచెందుతుంది. గ్లైకోజన్ మరియు కొవ్వు(fat) దీర్ఘకాల అనారోగ్య రోజులలో మరియు ఆకలి సమయంలో మనకు శక్తిని సమకూర్చుతుంది.

©KTBS Not to be republished

**దీనిని తెలుసుకోండి :**

*మానవుని కాలేయం 100g గ్లూకోస్‌ను గ్లైకోజన్‌గా సేకరిస్తే, అస్థికండరాలు 400g గ్లూకోస్‌ను గ్లైకోజన్‌గా సేకరిస్తాయి.*

**కార్బోహైడ్రేట్ల ప్రాముఖ్యత (Importance of carbohydrates):**

1. మనం చేయు కార్యాచరణాలన్నింటికి గ్లూకోస్ శక్తి ప్రధాన మూలం.
2. డి ఆక్సిరైబోస్ అను పెంటోస్ చక్కెర మన వంశపార్యంపరమైన(hereditary) భాగంగా ఉంటుంది.
3. కార్బోహైడ్రేట్లు ,గ్లైకోజన్‌లు శక్తి ఉత్పాదకాలుగా (సంగ్రాహకాలు) పనిచేస్తాయి.
4. సెల్యులోస్(cellulose), హెమిసెల్యులోస్(hemicellulose), లిగ్నిన్(lignin) మరియు పెక్టిన్(pectin) లాంటి పాలిశాకరైడ్లు శక్తిని సరఫరా చేయకున్ననూ, మన ఆహారంలో పీచు పదార్థాలుగా(roughage) అవసరమవుతాయి.

**ఆలోచించండి :**

సెల్యులోస్ మరియు ఇతర పీచు పదార్థాలను మనం జీర్ణం చేసుకొనుటకు సాధ్యంకాదు? ఎందుకు?



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

### 2. ప్రోటీన్లు :

ప్రోటీన్లు అమైనో ఆమ్లాలతో చేయబడ్డాయి. అమైనో ఆమ్లాలు కార్బన్, హైడ్రోజన్, ఆక్సిజన్ మరియు నైట్రోజన్‌లను కల్గియుంటాయి. 20 వివిధ రకాల అమైనో ఆమ్లాలు ఉంటాయి. ఈ అమైనో ఆమ్లాల పెప్టైడ్ బంధాలతో(peptide bond) కలిసి ప్రోటీన్లను (పాలి పెప్టైడ్) ఏర్పరుస్తాయి.

**దీనిని తెలుసుకోండి :**




*చిత్రం 1.4 : సాధారణ అమైనో ఆమ్లపు పరమాణు నిర్మాణం*

**దీనిని తెలుసుకోండి :**

అమైనో ఆమ్లాలను అవసరమైన అమైనో ఆమ్లాలు మరియు అనవసరమైన అమైనో ఆమ్లాలుగా విభజించవచ్చును.

***i) అవసరమైన అమైనో ఆమ్లాలు*** *(Essential amino acids):*

*ఇవి మన శరీరంలో ఉత్పత్తికావు. అయితే ఇవి దేహ పెరుగుదలకు మరియు కార్యనిర్వహణకు అవసరమైనందువల్ల వీటిని మన ఆహారంలో భాగంగా సేవించవలెను. అవసరమైన అమైనో ఆమ్లాలు సోయాబీన్, పప్పుదినుసులు, మాంసం మరియు పాలు మొదలగు వాటిలో ఉంటాయి. ఉదాహరణకు, లైసిన్(lysine) మరియు వ్యాలిన్(valine).*

*ఇరవై అమైనో ఆమ్లాలలో తొమ్మిది మాత్రం అవసరమైన అమైనో ఆమ్లాలు ఉంటాయి. మాంసంలో ఈ తొమ్మిది అమైనో ఆమ్లాలు పూరించబడుతాయి. కాయగూరలలో అన్ని అమైనో ఆమ్లాలు దొరకకపోవచ్చు.*

***ii)అనవసరమైన అమైనో ఆమ్లాలు*** *(Non-essential amino acids):*

*ఇవి మన దేహంలోనే ఉత్పత్తి అవుతాయి. కావున వీటిని మన ఆహారంలో ఒక భాగంగా సేవించనవసరంలేదు. ఉదాహరణకు, ప్రోలిన్(proline) మరియు సెరిన్ (serine).*

### ప్రోటీన్ల రకాలు (Types of proteins):

మనం సాధారణంగా పప్పుదినుసులు మరియు పాలను నియమానుసారంగా సేవిస్తుంటాం. ఎందుకో మీకు తెలుసా? అవి ప్రోటీన్లతో కూడియుంటాయి. గ్రుడ్లు, మాంసం కూడా ప్రోటీన్లతో సమృద్ధంగా ఉంటాయి. గ్రుడ్లలోని తెల్లసొన కేవలం అమైనో ఆమ్లాలతో చేయబడిన ప్రోటీన్లను (అల్బుమిన్-*Albumin*) కల్గియుంటుంది. అలాంటి ప్రోటీన్లను **సరళ ప్రోటీనులు**(*simple proteins*) అంటారు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

మన రక్తం ఎరుపు రంగులో ఉంటుందని మీకు తెలుసు. రక్తం మనకు ఎరుపు రంగునిచ్చు వస్తువును మీరు పేర్కొనగలరా? అది **హిమో గ్లోబిన్. గ్లోబిన్** అను సరళ ప్రోటీన్ మరియు **హీమ్** అను ప్రోటీన్ కాని పదార్థంతో తయారు చేయబడి యుంటుంది. ఈ విధంగా ప్రోటీన్ మరియు ప్రోటీన్ కాని పదార్థాలతో తయారు చేయబడ్డ ప్రోటీన్లను **సంయుక్త ప్రోటీన్లు**(conjugated proteins) అంటారు.

> **కార్యాచరణం 1.3** : ఏదైనా ఒక రోగ పరీక్ష *(diagnostic)* ప్రయోగాలయం లేదా ఆసుపత్రిని సందర్శించండి. కనీసం 20-25 మంది ప్రజల హిమోగ్లోబిన్ స్థాయిని పొందండి. ఈ హిమోగ్లోబిన్ స్థాయిని పోల్చే వివరాలను విశ్లేషించండి. వారిలో ఎంత మంది సాధారణ హిమోగ్లోబిన్ స్థాయి కల్గియున్నారు. ఎంత మంది సాధారణ స్థాయికంటే తక్కువ హిమోగ్లోబిన్ కల్గియున్నారో గుర్తించండి. మీ నిర్ధారణ ఏమిటి?

**ప్రోటీన్ల ప్రాముఖ్యత (Importance of Proteins):**

1. ప్రోటీన్ల కణపొర, వెంట్రుకలు, గోర్లు, ఎముకలు, మృదులాస్థి(cartilage), స్నాయుబంధనాలు(tendons), కండరాలు మొదలగు వాటిలో ఉంటాయి.
2. ప్రోటీన్లు వివిధ రకాల జైవిక క్రియలను నియంత్రిస్తాయి.
3. ప్రోటీన్లు మన శరీరంలోని రసాయనిక క్రియల వేగాన్ని పెంచుతాయి.
4. ప్రోటీన్లు కండరాల సంకోచ క్రియకు కారణమై మన చలనానికి సహాయ పడుతాయి.
5. ప్రోటీన్లు పదార్థాల రవాణాకు సహాయపడుతాయి. ఉదాహరణకు, హిమోగ్లోబిన్, ఆక్సిజన్‌ను రవాణా చేస్తుంది.
6. ప్రోటీన్లు శరీరానికి రోగ నిరోధక శక్తినిస్తాయి.
7. ప్రోటీన్లు రక్తం గడ్డకట్టుటకు సహాయం చేసి, రక్తస్రావాన్ని అరికట్టుతాయి.
8. ప్రోటీన్ల శరీర భాగాల పెరుగుదలకు అవసరం అవుతాయి.

**3. లైపిడ్‌లు** : కార్బోహైడ్రేట్ల లాగా లైపిడ్‌లు కూడా కార్బన్, హైడ్రోజన్ మరియు ఆక్సిజన్‌లతో తయారయ్యాయి. అయితే ఇవి కార్బోహైడ్రేట్లకంటే తక్కువ ప్రమాణంలో ఆక్సిజన్‌ను కల్గియుంటాయి. **ఎస్టర్‌బంధం**(ester bond)లతో అమర్చబడిన **క్రొవ్వులఆమ్లాలనబడు**(fatty acids) మూల అంశాలతో లైపిడ్ అణువు ఏర్పడు తుంది. లైపిడ్‌లు నీటిలో విలీనం కావు. అయితే ఈథర్(ether) లాంటి సేంద్రీయ ద్రావణం(organic solvent)లలో కరుగుతాయి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

మీకు వెన్న(butter), నెయ్యి(ghee) మరియు చీస్(cheese) ఇష్టమా? అవి ఏమిటి? అవి **ప్రాణిజన్య క్రొవ్వులు**. వేరు శెనగనూనె, ఆవాలనూనె, నువ్వులనూనె మరియు కొబ్బరినూనె లాంటివి సస్యజన్య నూనెలను మనం సేవిస్తాం. క్రొవ్వులు మరియు నూనెలు కొబ్బరి ఆమ్లాలు మరియు గ్లిసరాల్‌లనుండి నిర్మాణమై **సరళలైపిడ్‌లు** అయ్యాయి. గది ఉష్ణోగ్రత (room temperature)వద్ద క్రొవ్వులు ఘనస్థితిలో, నూనెలు ద్రవస్థితిలో ఉంటాయి. లైపిడ్‌లు గ్లూకోస్ మరియు ప్రోటీన్లు లాంటి వేరే వర్గాలలో సంయోగం చెందినపుడు **సంయుక్త లైపిడ్‌లు**(compound lipids) ఏర్పడుతాయి. **లిపో ప్రోటీన్** సంయుక్త లైపిడ్‌లకు ఒక ఉదాహరణం.

**లైపిడ్‌ల ప్రాముఖ్యత (Importance of lipids):**

1. కార్బో హైడ్రేట్లతో పాటు లైపిడ్‌లు అయిన క్రొవ్వులు మన శరీరానికి శక్తినిస్తాయి.
2. క్రొవ్వులు ఉష్ణోగ్రత నియంత్రకాలుగా శరీర ఉష్ణోగ్రతను సమస్థితిలో ఉంచుతాయి.
3. లైపిడ్‌లు కణపొరలో భాగంగావుంటాయి.

**దీనిని తెలుసుకోండి :** *క్రొవ్వు ఆమ్లాలు అణు నిర్మాణంలో ఏదైనా ద్విబంధాలు లేకుండానే సంతృప్తంగా (saturated) వుండవచ్చు లేదా ఒకటి లేదా ఎక్కువ ద్విబంధాలను కల్గియుండి, అసంతృప్తంగా (unsaturated) వుండవచ్చు. సూర్యకాంతి నూనె మరియు సోయాబీన్ నూనెలాంటి సస్యజన్య నూనెలు బహు అసంతృప్త క్రొవ్వులు (unsaturated). అయితే జంతు సంబంధ క్రొవ్వు , కొబ్బరి నూనె మరియు పామ్ నూనెలాంటి సస్యజన్య నూనెలు సంతృప్తక్రొవ్వులు. సంతృప్త క్రొవ్వులు రక్తనాళాలను సంకోచింపజేసి, రక్త పోటు మరియు హృదయఘాతాలకు కారణమగు హానికర క్రొవ్వులు.*

## 4. ఆహారంలో పీచు పదార్థాల అవశ్యకత (Necessity of fibre in food)

సురేష్ కడుపు నొప్పి అని ఏడుస్తుండెను. ఉపాధ్యాయులు విచారించినప్పుడు అతడు అతనికి మల విసర్జనం కష్టంగా నుండెను అని తెలిపాడు. దీనిని **మలబద్ధకం** అంటారు మలబద్ధకం వున్నప్పుడు వైద్యులు అరటిపండును తినమని చెప్పడాన్ని మీరు వినివుండవచ్చు? మనం తినే ఆహారంలో పీచుపదార్థం వుండటం చాలా ముఖ్యం. ఆహారం జీర్ణమయినప్పుడు ఆహారంలోని పీచుపదార్థం మలం గట్టియగుటను అరికట్టుతుంది. పచ్చని కూరగాయలు చిరుధాన్యాలైన రాగి, సజ్జ, జొన్న, అనుములు మొదలగు వాటివలన మరియు అరటిపండులో పీచుపదార్థం అతి ఎక్కువగా వుండి, ఇది జీర్ణక్రియకు సహాయం చేయడమే కాక మలబద్ధకాన్ని నివారిస్తుంది.

**కార్యాచరణం ;** 1.4 మనం ఉదయోగించు ఆహార పదార్థాలలో పీచుపదార్థం గల పదార్థాలను పట్టి చేయండి వేటిలోగల పీచుపదార్థం శాతం ప్రయాణాన్ని ఉపాధ్యాయులు సహాయంతో తెలుసుకొండి

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## దీనిని తెలుసుకోండి:

ఆహార పదార్థాలు మరియు వాటి ప్రమాణాల కనుగుణంగా వాటి శక్తి విలువలను కిలో కెలోరీలలో *(Kcal)* ఇవ్వబడ్డాయి. (మూలం : *Dietary guidelines for Indians, National Institute of Nutrition, ICMR, Hyderabad, 1998)*

| ఆహార పదార్థాలు | ప్రమాణం | శక్తి కిలో కెలోరీలలో |
|---|---|---|
| అన్నం | 1 కప్పు | 170 |
| బ్రెడ్ | 2 ముక్కలు | 170 |
| ఉప్మా | 1 కప్పు | 270 |
| ఇడ్లీ | 2 | 150 |
| దోశ | 1 | 125 |
| పూరీ | 1 | 100 |
| సీరియల్స్ , పాలు | 1 కప్పు | 220 |
| ముద్ద పప్పు | 1/2 కప్పు | 100 |
| ఉడక బెట్టిన గ్రుడ్డు | 1 | 90 |
| చేప (వేపుడు) | 2 పెద్ద ముక్కలు | 220 |
| ఆమ్లెట్ | 1 | 160 |
| వడ | 2 | 140 |
| చీజ్ బాల్స్ | 2 | 250 |
| ఐస్ క్రీమ్ | 1/2 కప్పు | 200 |
| టీ/కాఫి | 1 కప్పు | 100 |
| పాలు | 100 g | 70 |
| ముంతమామిడి | 10 | 95 |
| వేరుశెనగ | 50 | 90 |
| ఆపిల్ పండు | 1 సాధారణ | 65 |
| అరటి పండు | 1 సాధారణ | 90 |
| జామ పండు | 1 సాధారణ | 50 |
| ద్రాక్షి | 30 | 70 |
| పనస | 4 ముక్కలు | 90 |
| మామిడి | 1 సాధారణ | 180 |
| చీని/నారింజ | 1 సాధారణ | 40 |
| బొప్పాయి | 1 ముక్క | 80 |
| పుచ్చకాయ | 1 కప్పు | 15 |
| సపోట | 1 సాధారణ | 80 |
| సోయాబీన్స్ | 100 g | 432 |
| బఠాణి | 100 g | 315 |
| శెనగపప్పు | 100 g | 360 |

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**పద సహాయం :**

కెలోరి- 1 g వస్తువు ఉష్ణోగ్రతను 1$^0$C కు పెంచడానికి కావలసిన ఉష్ణ ప్రమాణం.

1 కెలోరి = 4.2 జౌల్‌లు.

**దీనిని తెలుసుకోండి:**

**కుపోషణ**(malnutrition) : పోషకాంశాలు సంపూర్ణంగా లేనప్పుడు లేదా ఒకట్రెండు అవసరమైన పోషకాలు ఎక్కువైనప్పుడు ఏర్పడు స్థితిని **కుపోషణ** అంటారు. ఇది పార్శ్వ పోషణ, అధిక పోషణ, అసమతూలనం మరియు నిర్దిష్ట న్యూనతలను కల్గియుంటాయి.

## గుర్తుంచుకోండి

- మన శరీర పెరుగుదలకు మన శరీరానికి శక్తి పొందడానికి లేదా అవయువాల మరమ్మతు కొరకు అవసరమైన శక్తిని పొందుటకు మనకు ఆహారం అవసరం.
- ఆహారం మొక్కలు మరియు ప్రాణుల మూలాల నుండి లభిస్తుంది.
- సమత వాలన ఆహారం కార్బో హైడ్రేట్లు, ప్రోటీన్లు, లైపిడ్‌లు, విటమిన్‌లు, ఖనిజాలు మరియు పీచు పదార్థాలను కలిగియుంటుంది.
- కార్బో హైడ్రేట్లు కార్బన్, హైడ్రోజన్ మరియు ఆక్సిజన్‌లతో కూడియుంటుంది.
- కార్బో హైడ్రేట్ల మూడు రకాలు మోనో శాకరైడ్‌లు, ఆలిగో శాకరైడ్‌లు మరియు పాలి శాకరైడ్‌లు.
- ప్రోటీన్లు అమైనో ఆమ్లాలతో తయారు చేయబడుతాయి.
- ప్రోటీన్ల రెండు విధాలు - సరళ ప్రోటీన్లు, సంయుక్త ప్రోటీన్లు.
- లైపిడ్‌లు కార్బన్, హైడ్రోజన్ మరియు ఆక్సిజన్‌లతో తయారు చేయబడ్డాయి. అయితే అవి కార్బో హైడ్రేట్ల కంటే తక్కువ ఆక్సిజన్‌ను కల్గియుంటాయి.
- రెండు రకాల లైపిడ్‌లు ఏవనగా సరళ లైపిడ్‌లు మరియు సంయుక్త లైపిడ్‌లు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ////// సలహాలు \\\\\\

- ఆరోగ్యకర శరీరం కొరకు సమతోలన ఆహారం సేవించండి.
- మసాలా పదార్థాలు (జంక్ ఫుడ్స్) తినకండి. ఆహారాన్ని వివేచనముతో ఎన్నుకోండి.
- ప్రతి రోజు కనీసం 2 లీటర్ల శుభ్రమైన నీరు త్రాగండి.

## //////// అభ్యాసాలు \\\\\\\\

**I. ప్రతి పూర్ణ/అసంపూర్ణ వ్యాఖ్యానాల కింద నాలుగు పర్యాయ సమాధానాలు ఇవ్వబడినది. సరైన సమాధానాన్ని ఎన్నుకొని, దానిముందు (✓) గుర్తు వేయండి :**

1. కింది వాటిలో ఒక్కటి మన శరీరానికి అవసరమైన శక్తి మూలం కాదు

   అ) కార్బోహైడ్రేట్లు　　ఆ) ప్రోటీన్లు

   ఇ) క్రొవ్వులు　　ఈ) పీచు పదార్థాలు

2. ఆలిగో శాకరైడ్‌లో గల సరళ చక్కెరల అణువుల సంఖ్య

   అ) మూడు　　ఆ) రెండు నుండి పది

   ఇ) పదికంటే ఎక్కువ　　ఈ) రెండు

3. కింది వాటిలో మన దేహంలో శక్తి ప్రధాన మూలం

   అ) గ్లూకోస్　　ఆ) మాల్టోస్

   ఇ) స్టార్చ్(పిష్ట)　　ఈ) గ్లైకోజన్

4. కింది ఆహార అంశాలు ఉష్ణ నియంత్రకాలుగా పని చేస్తాయి.

   అ) కార్బో హైడ్రేట్లు　　ఆ) ప్రోటీన్లు

   ఇ) క్రొవ్వులు　　ఈ) పీచు పదార్థాలు

**II. ఖాళీలను సరైన పదాలతో పూరించండి :**

1. సాధారణ ఉష్ణోగ్రతలో ఘన స్థితిలో గల సరళ లైపిడ్ ______________ .
2. సంయుక్త ప్రోటీనుకు ______________ ఒక ఉదాహరణం.



©KTBS Not to be republished

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

3. కార్బోహైడ్రేట్లలో హైడ్రోజన్, ఆక్సిజన్ ____________ నిష్పత్తిలోవుంటాయి.
4. ప్రోటీన్లు ____________ తో తయారు చేయబడ్డాయి.
5. జంతు సంబంధ పిష్టాకు ఒక ఉదాహరణం ____________ .

**III. జతపరచి రాయండి :**

| అ | | ఆ |
|---|---|---|
| 1. ఫ్రక్టోస్ | అ) | పీచు పదార్థం |
| 2. గ్లైకోసైడిక్ బంధం | ఆ) | సరళ లైపిడ్ |
| 3. సెల్యులోస్ | ఇ) | సరళ ప్రోటీన్లు |
| 4. అమైనో ఆమ్లాలను మాత్రం ఉత్పత్తి చేయు ప్రోటీన్లు | ఈ) | రెండు మోనో శాకరైడ్ల మధ్యగల బంధం |
| 5. జంతు సంబంధ నూనెలు | ఉ) | మోనో శాకరైడ్ |
| | ఊ) | ఆలిగో శాకరైడ్ |

©KTBS Not to be republished

**IV. కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి :**

1. ఆహారంలోని ఏదైనా మూడు ప్రధాన అంశాలను పేర్కొనండి.
2. మన శరీరానికి శక్తినిచ్చు ఆహారపు రెండు ప్రధాన అంశాలు ఏవి?
3. కార్బోహైడ్రేట్లు అనగానేమి? రెండు ఉదాహరణాలనివ్వండి.
4. మోనో శాకరైడ్లు, ఆలిగో శాకరైడ్ల మధ్యగల ఏదైనా ఒక వ్యత్యాసం రాయండి. ప్రతిదానికి ఒక్కొక్క ఉదాహరణం ఇవ్వండి.
5. మన శరీరానికి కిందివాటి ప్రాముఖ్యతను తెల్పండి.

   అ) కార్బోహైడ్రేటులు

   ఆ) ప్రోటీన్లు

   ఇ) లైపిడ్‌లు



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

6. మొక్కలు మరియు జంతువులలో సేకరింపబడు కార్బోహైడ్రేట్లను తెల్పండి.
7. అమైనో ఆమ్లాలు మరియు ప్రోటీన్ల మధ్య వ్యత్యాసాన్ని తెల్పండి.
8. ప్రోటీన్లు అనగా నేమి? రెండు ఉదాహరణలివ్వండి.
9. సరళ ప్రోటీన్లను నిరూపించండి? ఒక ఉదాహరణమివ్వండి.
10. సంయుక్త ప్రోటీన్లు అనగా నేమి? ఒక ఉదాహరణ మివ్వండి.
11. లైపిడ్‌లు అనగానేమి? రెండు ఉదాహరణలివ్వండి.
12. క్రొవ్వులు మరియు నూనె మధ్య ఒక వ్యత్యాసాన్ని తెల్పండి. ప్రతి దానికి ఒక్కొక్క ఉదాహరణ నివ్వండి.
13. సరళ లైపిడ్‌లను వివరించండి. ఒక ఉదాహరణనివ్వండి.

## యోజనాకార్యం

- కుపోషణ(malnutrition)కు కారణాలు, పరిణామాలు మరియు పరిష్కారాల గురించి వివరాలు సేకరించండి.
- సమతోలన ఆహారం ప్రాముఖ్యత గురించి, జాగృతి కల్గించు ఒక పోస్టర్ ప్రదర్శనను(poster exhibition) మీ పాఠశాలలో ఉపాధ్యాయుల సహాయంతో ఏర్పరచండి. కుపోషణ, అర(పార్శ్వ)కుపోషణల పరిణామాలకు అధిక ప్రాధాన్యత నివ్వండి .
- ఒక సముదాయపు ప్రజల ఆహార అలవాట్ల గురించి తెలుసుకొనుటకు ఒక సమీక్షను చేపట్టండి. ఉపాధ్యాయుల సహాయంతో నిర్దిష్ట ప్రశ్నలను తయారు చేసుకొని, సమీక్షలో పాల్గొను వారినుండి ఆ ప్రశ్నలకు సమాధానాలను సేకరించండి. పొందిన వివరాలను విశ్లేషించి, ఆ ప్రశ్నల పోషణ మరియు ఆరోగ్య స్థితి గురించి మీ నిర్ణయాలు చేపట్టండి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## అధ్యాయం - 2

# జీవకణాలు మరియు జీవకణాల నిర్మాణం

## (CELL AND CELLULAR ORGANIZATION)

**ఈ అధ్యాయం అభ్యసించిన తరువాత మీరు :**

- జీవకణ నిర్మాణాన్ని అర్థంచేసుకుంటారు.
- ప్రోక్యారియోటులు, యూక్యారియోటులకు మధ్య వ్యత్యాసాలను తెలుపుతారు
- ఏకకణ జీవులు, బహుకణజీవులకు వ్యత్యాసం తెలుపుతారు.
- జీవకణం చిత్రంగీచి, భాగాలను గుర్తించు నైపుణ్యాన్ని పెంచుకుంటారు.
- జీవ వ్యవస్థ వివిధ దశలను ప్రశంసిస్తారు.

మన భూమిపైన వివిధ నివాసాలలో(habitat) చాలా రకాల సస్యాలు మరియు ప్రాణులుంటాయని మీరు కిందటి తరగతిలో తెలుసుకున్నారు. వీటితోపాటు వైరస్‌లు, బ్యాక్టీరియాలు మరియు కిందిజాతి సస్యాలు అలాగే ప్రాణులులాంటి వివిధ రకాల జీవులు నేడు కూడా ఉన్నాయి. ఈ జీవులు కేవలం కంటికి కనబడవు. అయితే సూక్ష్మదర్శిని ద్వారా చూసినప్పుడు కనబడుతాయి. అందువలన ఇలాంటి జీవులను **సూక్ష్మజీవులు** (micro-organisms) అంటారు.

**దీనిని తెలుసుకోండి :**

***ఆ్యంటోన్ వాన్ లీవెన్ హాక్*** *అను ఒక డచ్ దేశ కంటి అద్దాల నిపుణుడు(optician) చిన్న వస్తువులను అద్దాల(lens) ద్వారా చూసినప్పుడు పెద్దగా కనబడుటను గమనించారు. వారు కేవలం కంటితో కనబడిన వస్తువులను చూడదగు ఒక ఉపకరణాన్ని, అద్దాలు ఉపయోగించి తయారుచేశాడు. ఈ ఉపకరణాన్ని వారు* ***సూక్ష్మదర్శిని****(microscope) అని పేరు పెట్టాడు. దీని సహాయంతో వివిధ సూక్ష్మజీవులను అభ్యసించారు.*



*చిత్రం 2.1 సూక్ష్మ దర్శిని*

**కార్యాచరణం 2.1 :** వేర్వేరు రకాల సూక్ష్మదర్శినిలను పట్టీ చేయండి.

ఈ సూక్ష్మజీవుల శరీరం దేనితో తయారు చేయబడింది?

ప్రతిజీవి శరీరం జీవకణాలు(cell) అను సూక్ష్మ అంశాలతో తయారు చేయబడి ఉంటుందని ఇదివరకే తెలుసుకున్నారు.

జీవకణాలను ఎవరు కనుగొన్నారు?

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**రాబర్ట్ హుక్** అను ఆంగ్ల విజ్ఞాని జీవ కణాలను కనుగొన్నాడు. వారు కార్క్ యొక్క ఒక తేలికైన ముక్కలను సూక్ష్మదర్శిని ద్వారా వీక్షించినప్పుడు, దానిలో తేనెతుట్టెలో ఒత్తుగా అమర్చబడినట్లుగా కనబడు చిన్న గదులను చూసి, ఆశ్చర్యచకితుడయ్యారు. ఈ చిన్న నిర్మాణాలను వారు **కణాలు** అని పేరు పెట్టాడు.

**దీనిని తెలుసుకోండి :**

*__పరాశర__ అను ఋషి ప్రాచీన భారతదేశంలో ఒకటవ శతాబ్దంలో జీవించియుండేవారు. వారు __వృక్షాయుర్వేద__ అను గ్రంథం రాశాడు. దీనిలో సస్యాలు మరియు వ్యవసాయంలోని వివిధ అంశాలను వర్ణించాడు. వీరి ప్రకారం ఆకు మానవుని కంటికి కనబడు చాలా సూక్ష్మ నిర్మాణాలలో నిర్మాణమయింది. ఈ నిర్మాణాలను వారు __రసకణాలు__(ఇప్పుడు జీవకణాలు) అని పేరు పెట్టారు. ఈ రసకణాలు ఆహార ఉత్పాదనకు సహాయపడు రంగునిచ్చు __వర్ణము__(pigment) కలిగియున్నాయని చెప్పాడు.*

జీవకణం దేనితో చేయబడింది?

జీవకణం **జీవద్రవ్యం**(protoplasm) అను వర్ణరహిత మెత్తటి పదార్థం(jelly) తో చేయబడింది. అది **కణపొర**(cell membrane) లేదా **ప్లాస్మాపొర**(plasma membrane) అను పొరతో ఆవృతమైంది. ప్రతి జీవకణం **కణకేంద్రం** (nucleus) మరియు **కణద్రవ్యం**(cytoplasm)గా ఏర్పడింది. కణకేంద్రంలోపలి జీవద్రవ్యాన్ని **కణకేంద్ర ద్రవ్యం**(nucleoplasm) అంటారు. ఇది కణకేంద్ర పొర(nuclear membrane)తో ఆవరించియుంటుంది. కణకేంద్రం మరియు ప్లాస్మాపొర మధ్యలోగల జీవద్రవ్యాన్ని **కణద్రవ్యం** అంటారు. **కణాంగాలు**(organelle) అను అనేక చిన్న చిన్న కణాలువంటి నిర్మాణాలు కణద్రవ్యంలో కనబడుతాయి.

**పద సహాయం :**

కణాంగం - జీవకణంలోగల నిర్దిష్ట నిర్మాణం మరియు కార్యాలు కల్గియున్న జీవాంశం.

జీవులన్నింటి జీవకణాలు ఒకే విధంగా ఉన్నాయా?

ఉంటాయి. వివిధ జీవుల జీవకణ సాధారణ నిర్మాణం ఒకే విధంగా ఉంటుంది. జీవకణాన్ని ఒక జీవి యొక్క నిర్మాణం, కార్యాల మూలాంశంగా వర్ణించడమైంది. ఇంటి నిర్మాణానికి ఇటుకలు ఉన్నట్లుగా జీవకణాలు వివిధ ఆకారం, పరిమాణాలు కలిగియున్నాయి.

Not to be republished ©KTBS



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**దీనిని తెలుసుకోండి :**

- ***ఆస్ట్రిచ్*** *గుడ్డు సుమారు 15 cm పొడవు, 13 cm వెడల్పు మరియు సుమారు 2 kg ల బరువు కల్గియున్న చాలా పెద్ద జీవకణం.*
- ***నాడీకణం*** *చాలా పొడవైన ప్రాణి జీవకణమైయుండి, ఇది సుమారు 90 cm పొడవు ఉంటుంది.*
- ***హెంప్*** *(hemp) సస్యం యొక్క* ***స్క్లీరెంకైమా నార*** *(sclerenchyma fibre) చాలా పొడవైన సస్యజీవ కణం. ఇది సుమారు 100 cm పొడవు ఉంటుంది.*
- ***మైకోప్లాస్మా*** *(mycoplasma) బ్యాక్టీరియా కణం చాలా చిన్న జీవ కణ మైయుండి, అది 0.25 మైక్రోమీటర్ల నుండి (mm)0.1 మైక్రో మీటర్లంత పరి మాణం కల్గియుంటుంది.*

ఇప్పుడు మనం జీవులలో కణ దశల వ్యవస్థ(cellular organization) ను అర్థం చేసుకుందాం.

కణ నిర్మాణం ఆధారంగా జీవులలో రెండు మూలభూత కణ రకాలున్నాయి. అవి **ప్రోక్యారియోటిక్**(prokaryotic) మరియు **యూక్యారియోటిక్**(eukaryotic) జీవకణాలు.

కిందిస్థాయి జీవులలో శరీరం ఒక సరళ జీవకణంతో చేయబడి ఉంటుంది. కణంలో కణకేంద్రం కణపొరతో ఆవరించబడియుండదు. ఇలాంటి కణ కేంద్రాన్ని ప్రాచీన లేద ప్రథమావస్థయొక్క **కణ కేంద్రం** అంటారు. సాధారణంగా దాని వంశ పారంపర్య వస్తువు(genetic material) డి ఆక్సిరైబో న్యూక్లియిక్ యాసిడ్ (Deoxyribo Nucleic Acid - DNA) తో తయారుచేయ బడిఉంటుంది. జీవకణం కణపొర మరియు కణ గుత్తివలన ఆవరించబడియుంటుంది. కణ ద్రవ్యంలో చిన్న చిన్న రైబోసోమ్‌లు కనబడుతాయి. అయితే మైటోకాండ్రియా, ఎండో ప్లాస్టిక్ రెటిక్యులమ్ మరియు గాల్గి సంకీర్ణంలాంటి కణాంగాలు కనబడవు. ఈ మాదరి నిర్మాణం కల్గియున్న (చిత్రం 2.2ను చూడండి). జీవకణాన్ని **ప్రోక్యారియోటిక్ జీవ కణం** మరియు అలాంటి జీవకణం కల్గియున్న జీవిని **ప్రోక్యారియోట్** అంటారు. ప్రోక్యారియోటిక్ జీవకణాలు బ్యాక్టీరియా, సయనో బ్యాక్టీరియా మరియు మైకోప్లాస్మాలలో కనబడుతాయి.



*చిత్రం 2.2 : ప్రోక్యారియోటిక్ జీవకణ నిర్మాణం*

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**పద సహాయం :**

ప్రోక్యారియోట్ అను పదం **ప్రో** మరియు **క్యారియోన్** అను రెండు గ్రీకు పదాలనుండి వచ్చింది. ప్రో అనగా **ప్రాచీన** మరియు **క్యారియోట్** అనగా **కణకేంద్రం**

ఎక్కువ జీవులలో జీవకణం కణకేంద్ర పొరతో ఆవరించబడిన కణకేంద్రం కల్గియుంటుంది. కణకేంద్రంలోపల వంశపారంపర్య పదార్థం క్రొమ్యాటిన్ రూపంలో ఉంటుంది. ఇలాంటి కణకేంద్రాన్ని **నిజకణ కేంద్రం**(true nucleus) అంటారు. కణద్రవ్యం రెటిక్యులమ్ మరియు గాల్జీ సంకీర్ణంవంటి కణాంగాలతో కూడియుంటుంది. ఈ మాదరి నిర్మాణం కల్గియున్న జీవకణాన్ని **యూక్యారియోటిక్ జీవకణం** మరియు అలాంటి జీవకణం కల్గియున్న జీవిని **యూక్యారియోట్** అంటారు. బ్యాక్టీరియా మరియు సయనో బ్యాక్టీరియాలను మినహాయించి మిగిలిన జీవులన్నియు యూక్యారియోట్‌లకు ఉదాహరణలు.

**పద సహాయం :**

యూక్యారియోట్ అను పదం **యూ** మరియు **క్యారియోన్** అను రెండు గ్రీక్ పదాలనుండి వచ్చింది. **యూ** అనగా **అభివృద్ధి** చెందిన మరియు **క్యారియోన్** అనగా **కణకేంద్రం**.




*చిత్రం 2.3*
*యూక్యారియోటిక్ జీవకణ నిర్మాణం*

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

నిర్దిష్ట కార్యాలతో యూక్యారియోటిక్ జీవకణంలోని వివిధ భాగాలు.

| జీవకణం భాగాలు | కార్యం |
|---|---|
| కణకేంద్రం  | జీవకణం యొక్క కార్యాచరణాలన్నింటిని సంయోజిస్తుంది మరియు నియంత్రిస్తుంది. అందువలన దీనిని జీవకణ కేంద్ర కార్యస్థానం అంటారు. |
| మైటోకాండ్రియాన్  | ఆహారం నుండి శక్తి ఉత్పాదించుటకు సహాయపడుతుంది. దీన్ని జీవకణ శక్తి ఉత్పాదక కేంద్రం అంటారు. |
| రైబోసోమ్  | ప్రోటీన్ ఉత్పాదించుటలో సహాయపడుతుంది. అందువలన దీనిని ప్రోటీన్ల కర్మాగారం అంటారు. |
| సెంట్రియోల్  | కణ విభజనకు సహాయపడుతుంది. |
| రిక్తికలు  | కణంలో ఉత్పత్తియైన విసర్జనా వస్తువులు స్రవింపులు మరియు సేకరణా ఆహార ఉత్పత్తులను సేకరించి ఉంచుతుంది. |
| అంతర్జీవ ద్రవ్యజాలం (ఎండోప్లాస్మిక్ రెటిక్యులమ్)  | వివిధ వస్తువులను కణం ఒక భాగం నుండి మరొక భాగానికి మరియు ఒక కణంనుండి మరొక కణానికి రవాణా చేస్తుంది. |
| గాల్గీ సంకీర్ణం  | కణ కార్యాచరణాలకు అవసరమైన రసాయనాలను స్రవిస్తుంది. |
| లైసోజోమ్  | కణంలో గల సేంద్రీయ వస్తువులను జీర్ణించుటకు సహాయపడుతుంది. హానికరమైన లేదా హానికి లోనైనప్పుడు తన జీవకణాలను నాశనం చేస్తుంది. అందువలన దీనిని జీవకణ ఆత్మహత్యా సంచి అంటారు. |

*చిత్రం 2.4 : యూక్యారియోటిక్ జీవకణం - భాగాలు మరియు వాటి కార్యాలు*

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**దీనిని తెలుసుకోండి :**

*యూకార్యోటిక్ జీవకణం గల సస్యాలలో ప్లాస్టిడ్‌లు అను మరొక రకం కణాంగాలు ఉంటాయి. వివిధ రకాల ప్లాస్టిడ్‌లలో హరిత వర్ణ క్లోరోప్లాస్ట్‌లు సాధారణంగా ఉంటాయి. అవి కిరణ జన్య సంయోగ క్రియకు(Photosynthesis) సహాయపడుతాయి.*

ప్రోకార్యోటిక్ మరియు యూకార్యోటిక్ జీవ కణాల మధ్యగల వ్యత్యాసాలు.

| క్ర.సం. | లక్షణాలు | ప్రోకార్యోటిక్ జీవకణం | యూకార్యోటిక్ జీవకణం |
|---|---|---|---|
| 1. | కణకేంద్ర స్వభావం | కణ కేంద్ర పొరకు చుట్టూ ఆరించబడిన ప్రాచీన లేదా ప్రథమావస్థలోని జీవకణ కేంద్రం | నిర్దిష్ట కణ కేంద్ర పొరకు చుట్టూ ఆవరించబడిన నిజమైన కణకేంద్రం. |
| 2. | వంశ పారంపర్య వస్తువు | రూపంలేని (naked) డిఆక్సిరైబో న్యూక్లియిక్ యాసిడ్ నుండి ప్రతినిధించబడుతుంది. | నిర్దిష్ట క్రోమోజోమ్‌లుగా తయారయ్యింది. |
| 3. | మైటోకాండ్రియా, గాల్గీ సంకీర్ణం ఎండోప్లాస్మిక్ రెటిక్యులమ్ లాంటి కణాంగాలు | ఉండవు | ఉంటాయి. |
| 4. | రైబోజోమ్‌లు | చిన్నవి | పెద్దవి |

**కార్యాచరణం 2.2 :** ప్రత్యక్షంగా ఉల్లి తోళ్ళనుండి (పొరలు) జీవకణాలను చూపించడం.
**(ఉపాధ్యాయులనుండి)**
ఒక శుభ్రమైన గాజు ఫలక (*slide*) తీసుకోండి. దాని మీద ఒక నీటి చుక్క వేయండి. ఒక ఉల్లితోలునుండి శుభ్రపరచి ఆ తోలుయొక్క ఒక చిన్న ముక్కను నీటి చుక్కపైన ఉంచండి. ఈ ఉల్లి తోలుపైన ఇయోసిన్ లేదా సాఫ్రానిన్ రసాయనిక రంగు ఒక చుక్క వేయండి. ఇప్పుడు దానిపైన పలుచటి గాజు పట్టీని ఉంచి, సంయుక్త సూక్ష్మదర్శిని ద్వారా పరీక్షించండి. జీవకణాలలో కణపొర, కణద్రవ్యం మరియు కణకేంద్రాలను గుర్తించండి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

జీవులు ఒకే జీవకణం లేదా అనేక జీవ కణాలతో తయారుచేయబడియుంటాయి. జీవి శరీరం కేవలం ఒకే జీవకణంతో తయారు చేయబడినచో అలాంటి జీవులను **ఏకకణ జీవులు**(unicellular organisms) అంటారు. అలాంటి జీవులలో ఒకే జీవకణం ఏదైనా ఉన్నత సంకీర్ణ జీవిలాగా, ఆహారం సేవనం పెరుగుదల, శ్వాసక్రియ, విసర్జనక్రియ, ప్రచోదనకు తగిన ప్రతిక్రియ మరియు ప్రత్యుత్పత్తి కార్యాలు నిర్వహిస్తుంది. జీవకణం లోపల ఒక నిర్దిష్ట కార్యాలు నిర్వహించడానికి అనేక విశేష నిర్మాణాలు ఉంటాయి. ఏకకణ జీవులు, బ్యాక్టీరియా, క్లోరెల్లా వంటి కొన్ని శైవలాలు మరియు అమీబా, యూగ్లీనా, ప్యారామీసియమ్ లాంటి ప్రోటోజోవ్‌లను కూడి యుంటాయి.



చిత్రం 2.4 : ఏకకణ జీవులు

కొన్ని జీవుల శరీరం అనేక జీవకణాలతో తయారు చేయబడింది. అలాంటి జీవులను **బహుకణ జీవులు**(multicellular organisms) అంటారు. అవి హైడ్రా వంటి సూక్ష్మజీవులు కావచ్చు. లేదా పరిమాణంలో పెద్దవైన జీవులు కావచ్చు.



చిత్రం 2.6 : బహుకణ జీవులు

సాధారణంగా బహుకణ జీవులలో నిర్దిష్ట కార్యాలు నిర్వహించడానికి కణాలు బేధాలు కలిగియుంటాయి. అవయవాలు తారతమ్యాలులేని బహుకణ జీవులు ఉన్నాయి. అవి కణాల దశ శరీర నిర్మాణం కలిగియుంటాయి. అయితే, చాలామటుకు బహుకణ జీవులలో నిర్దిష్ట కార్యాలు నిర్వహించడానికి జీవకణాలు నిజమైన అవయవాలు

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

మరియు కణజాలాలుగా భేదాలుండుటను మనం గమనించవచ్చు. ఈ విధంగా అవి కణజాలాలదశ, అవయవాలు-అవయవ వ్యవస్థ దశపెద్ద నిర్మాణాన్ని చూపుతున్నాయి.

ప్రస్తుతం మనం మానవున్ని ఉదాహరణగా పరిగణించి, మానవ శరీర నిర్మాణ వ్యవస్థలోని వివిధ దశలను అధ్యయనం చేద్దాం.

| | | |
|---|---|---|
| **జీవి** ↑ | జీవ/జైవిక ప్రక్రియలకనుగుణంగా నడవడానికి మన దేహంలో కొన్ని అవయవ వ్యవస్థలు ఒకటిగా కార్యాన్ని నిర్వహిస్తాయి. |  |
| **అవయవ వ్యవస్థ** ↑ | ఒక నిర్దిష్ట కార్యాన్ని నిర్వహించుటకు వివిధ అవయవాలు ఒకటిగా పని చేయు వ్యవస్థ. |  |
| **అవయవం** ↑ | ఒక నిర్దిష్ట కార్యాన్ని నిర్వహించుటకు వివిధ కణజాలాలు ఒకటిగా పనిచేయు వ్యవస్థ. |  |
| **కణజాలం** ↑ | ఒకే రకమైన నిర్మాణం మరియు కార్యాన్ని పొందియున్న జీవకణాల గుంపు. |  |
| **జీవకణం** | ఒక జీవి యొక్క అత్యంత చిన్న ఘటకం/ యూనిట్ |  |

*చిత్రం 2.7 : మానవ శరీర నిర్మాణ వ్యవస్థలోని దశలు*

©KTBS Not to be republished

పై వివరాలవలన మనం ఏ నిర్ణయానికి రావచ్చు?

బహుకణ జీవులలో కణజాలం, అవయవాలు మరియు అవయవ వ్యవస్థలతో కార్యపంపకం ఉండుటను మనం తెలుసుకోవచ్చు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**కార్యాచరణం 2.3 :** ఒక పుష్పించు మొక్కలోని వివిధ కణజాలాలు పట్టీ చేయండి అలాగే మానవునిలోని వివిధ కణజాలాలు, అవయవాలు మరియు అవయవ వ్యవస్థలను కూడా పట్టీ చేయండి. వాటి కార్యాలను ఉపాధ్యాయులనుండి తెలుసుకోండి. అలాగే కార్య పంపకాల పరికల్పనలను ప్రశంసించండి.

| పుష్పించు మొక్క | | మానవుడు | | |
|---|---|---|---|---|
| కణజాలాలు | అవయవాలు | కణజాలాలు | అవయవాలు | అవయవ వ్యవస్థలు |
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |

©KTBS Not to be republished

## ////////////// గుర్తుంచుకోండి \\\\\\\\\\\\\\\

- సూక్ష్మదర్శినిని లీవెన్‌హుక్ కనిపెట్టారు.
- జీవకణాన్ని రాబర్ట్‌హుక్ కనిపెట్టారు.
- జీవకణం ఒక జీవి యొక్క అత్యంత చిన్న మూల ఘటకం.
- ప్రాచీన కణకేంద్రం సహిత సరళ జీవకణాలను కల్గియున్న జీవులను ప్రోక్యారియోటులు అంటారు.
- నిజమైన కణకేంద్ర సహిత సంకీర్ణ జీవకణాలను కల్గియున్న జీవులను యుక్యారియోటులు అంటారు.
- జీవులలో జీవకణం, కణజాలం, అవయం మరియు అవయవ వ్యవస్థలు లాంటి వివిధ దశల వ్యవస్థ ఉంటుంది.
- ఒకే రకమైన నిర్మాణం మరియు కార్యాన్ని కల్గియున్న జీవకణాల గుంపును కణజాలం అంటారు.
- ఒక నిర్దిష్ట కార్యాన్ని నిర్వహించడానికి వివిధ కణజాలాలు ఒకటిగా పనిచేయు వ్యవస్థయే అవయవం.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

- కేవలం ఒకే ఒక కణాన్ని కల్గియున్న జీవులను ఏకకణ జీవులు అంటారు.
- అనేక జీవకణాలను కల్గియున్న జీవులను బహుకణ జీవులు అంటారు.

## ////// సలహాలు \\\\\\

> *1 జౌల్ = 1 న్యూటన్ మీటర్*

©KTBS Not to be republished

**(2)** 5 న్యూటన్ల బలం వలన 40 జౌల్‌ల పని జరిగితే, బల దిశలో వస్తువు పొందిన స్థానభ్రంశాన్ని కనుగొనండి?

**సాధన :**

**దత్తాంశం :** F = 5 N

W = 40 J

s = ?

W = F s

$s = \frac{W}{F}$

$s = \frac{40\,J}{5\,N} = \frac{40Nm}{5N}$

s = 8 m



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ////////////// గుర్తుంచుకోండి \\\\\\\\\\\\\\

- ఏదైనా ఒక వస్తువు కలిగివుండే శక్తి రెండు రకాలేవనగా స్థితిశక్తి మరియు గతిశక్తి.
- స్థితిశక్తి మరియు గతిశక్తి సమ్మేళనంతో యాంత్రికశక్తి ఏర్పడుతుంది.
- వస్తువు తన స్థానం లేదా ఆకారం వలన పొందే శక్తి స్థితిశక్తి.
- చలించే వస్తువులు గతిశక్తిని కలిగివుంటాయి.
- స్థితిశక్తి వస్తువు ద్రవ్యరాశి మరియు పెరిగిన తన ఎత్తును కలిగి వుంటుంది.
- గతిశక్తి వస్తువు ద్రవ్యరాశి మరియు వేగాన్ని కలిగివుంటుంది.
- స్థితిశక్తి - P.E = mgh జౌల్
- గతిశక్తి - KE = $\frac{1}{2}$ mv$^2$ జౌల్
- బలం - F = m. a న్యూటన్
- జరిగిన పని - W = F.S జౌల్
- వస్తువు స్థానాన్ని ఎక్కువ ఎత్తుకు పెంచడం లేదా వస్తువును నిర్దిష్ట ఆకారానికి తీసుకురావడం ద్వారా స్థితిశక్తిని పెంచవచ్చు.
- బల ప్రయోగ పరిమాణాన్ని పెంచడం ద్వారా మరియు ఘర్షణను తక్కువ చేయడం ద్వారా వస్తువు యొక్క గతిశక్తిని పెంచవచ్చు.

## ////// సలహాలు \\\\\\

- చలిస్తున్న వాహనాల నుండి ఆత్రంగా దిగరాదు. మీ శరీరం పొందిన గతిశక్తి వలన మిమ్మల్ని కిందకు పడునట్లు చేస్తుంది.
- దూరంగా దూకడం మరియు ఎత్తులో ఎగరడం వంటి ఆటలలో వేగంగా పరుగెత్తి ఎక్కువ గతిశక్తిని పొందండి.
- పనికోసం నిల్వ స్థావరమనబడు శక్తిని వృధా చేయరాదు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ////////// అభ్యాసాలు \\\\\\\\\\

I. ప్రతి పూర్ణ/అసంపూర్ణ వ్యాఖ్యానాల కింద నాలుగు పర్యాయ సమాధానాలు ఇవ్వబడినది. సరైన సమాధానాన్ని ఎన్నుకొని, దానిముందు (✓) గుర్తు వేయండి :

1. యాంత్రికశక్తి వీటి సంయోగం వలన ఏర్పడుతుంది.

   అ) స్థితిశక్తి మరియు గతిశక్తి

   ఆ) సౌరశక్తి మరియు ఉష్ణశక్తి

   ఇ) పవనశక్తి మరియు విద్యుత్ శక్తి

   ఈ) జలశక్తి మరియు జైవికశక్తి

2. వస్తువు స్థితిశక్తి దీనివలన పెరుగుతుంది.

   అ) వస్తువు ద్రవ్యరాశి

   ఆ) వస్తువు ఎత్తు

   ఇ) వస్తువు ద్రవ్యరాశి మరియు ఎత్తు

   ఈ) వస్తువు వేగం

3. ఎక్కువ గతిశక్తిని పొందిన వస్తువు

   అ) ద్రవ్యరాశి 3 kg, వేగం 4 $ms^{-1}$

   ఆ) ద్రవ్యరాశి 5 kg, వేగం 6 $ms^{-1}$

   ఇ) ద్రవ్యరాశి 8 kg, వేగం 2 $ms^{-1}$

   ఈ) ద్రవ్యరాశి 10 kg, వేగం 3 $ms^{-1}$

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

4. పనికి అంతర్జాతీయ ప్రమాణం

అ) న్యూటన్ ఆ) వాట్

ఇ) జౌల్ ఈ) మీటర్

5. వస్తువు యొక్క ఈ స్థితిలో పని జరిగినది అనవచ్చు.

అ) విరామ స్థితి

ఆ) బలం దిశలో వస్తువు స్థానభ్రంశం చెందడం

ఇ) బలాన్ని ఉపయోగించినా వస్తువు విరామ స్థితిలో ఉండటం

ఈ) పరస్పరం సమానం మరియు వ్యతిరేఖమైన రెండు బలాల మధ్యవున్న వస్తువు

©KTBS Not to be republished

**II. ఆవరణంలో ఇచ్చిన పట్టికనుండి సరైన పదాలను ఎన్నుకొని ఖాళీలను పూరించండి :**

**(గతిశక్తి, బలం, విరామం, స్థానభ్రంశం, ద్రవ్యరాశి, స్థితిశక్తి)**

1. ఎత్తులో వున్న ట్యాంక్‌లో సేకరించిన నీరు ____________ కు ఉదాహరణ.

2. కొండపై నుండి కిందకు దొర్లుతున్న రాయి ____________ కు ఉదాహరణ.

3. వస్తువు ____________ స్థితికి వస్తే జరిగిన మొత్తం పనిని దాని గతిశక్తిగా కొలుస్తారు.

4. ఒకే వేగంతో వున్న రెండు వస్తువులు ఎక్కువ ____________ పొంది వున్న వస్తువు ఎక్కువ గతిశక్తిని పొంది వుంటుంది.

5. వస్తువు ____________ ఎక్కువైతే పని ప్రమాణం ఎక్కువవుతుంది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**III. 'అ' పట్టికలో ఇచ్చిన భౌతిక రాశులను 'ఆ' పట్టికలో ఇచ్చిన వాటి సూత్రాలతో జతపరచి రాయండి :**

| అ | ఆ |
|---|---|
| 1. యాంత్రికశక్తి (M.E) | a) m x a |
| 2. స్థితిశక్తి (P.E) | b) u + at |
| 3. గతిశక్తి (K.E) | c) F x S |
| 4. బలం (F) | d) mgh |
| 5. జరిగిన పని (W) | e) KE + PE |
| | f) $\frac{1}{2}mv^2$ |

©KTBS Not to be republished

**IV. కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి :**

1. రెండు రకాలైన యాంత్రిక శక్తులేవి?
2. స్థితిశక్తి అనగానేమి? రెండు ఉదాహరణలు ఇవ్వండి?
3. గతిశక్తి అనగానేమి? రెండు ఉదాహరణలు ఇవ్వండి?
4. వస్తువు యొక్క స్థితిశక్తి ఏ ఏ అంశాలను కలిగి ఉంటుంది?
5. ఒక వస్తువును ఎప్పుడు గతిశక్తిలో వున్నదని అంటాం?
6. స్థితిశక్తి మరియు గతిశక్తి మధ్యగల తేడాలను రాయండి.
7. ఒక వస్తువు పనిపై ప్రభావం చూపు రెండు అంశాలేవి?
8. ఏ సందర్భంలో వస్తువు యొక్క స్థితిశక్తి శూన్యమవుతుంది?
9. వస్తువు గతిశక్తి, ద్రవ్యరాశి మరియు వేగాల మధ్యగల సంబంధమేమి?



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

10. 20 N బలాన్ని ప్రయోగించి, ఒక మేజా (బల్ల)ను 8.5 m దూరానికి స్థానభ్రంశం చెందిస్తే, జరిగిన పని ప్రమాణాన్ని లెక్కించండి.

11. బొమ్మ కారు మీద 6 N బలాన్ని ప్రయోగించడం వలన 30 J పని జరిగితే, కారు చలించిన దూరం ఎంత?

12. నొక్కి వుంచిన స్ప్రింగ్ వదలడం వలన ఒక వస్తువు 8 మీ. దూరం చలించి, 68 J పని జరిగితే స్ప్రింగ్ ప్రయోగించిన బలాన్ని కనుగొనండి.

**V. కింది వాటికి కారణాలివ్వండి :**

1. జల విద్యుత్ ఉత్పాదనలో ప్రవహిస్తున్న నీటిని ఉపయోగిస్తారు.
2. కుచించిన స్ప్రింగ్ స్థితిశక్తిని కలిగి వుంటుంది.
3. విరామ స్థితిలో వున్న వస్తువు యొక్క గతిశక్తి శూన్యంగా పరిగణిస్తారు.

## యోజనాకార్యం

- దారం మరియు స్ప్రింగ్‌తో చేసిన రెండు లోలకాలను తీసుకోండి. అవి చేసే డోలనాల(oscillation)ను పరిశీలించండి. రెండు సందర్భాలలో స్థితిశక్తి నుండి గతిశక్తిగా మరియు గతిశక్తి నుండి స్థితిశక్తిగా పరివర్తనం చెందుటను క్లుప్తంగా వివరించండి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## అధ్యాయం - 6

# ఘన, ద్రవ మరియు వాయువుల లక్షణాలు

# (PROPERTIES OF SOLIDS, LIQUIDS AND GASES)

**ఈ అధ్యాయం అభ్యసించిన తరువాత మీరు :**

- ఘన, ద్రవ మరియు వాయువులలోని అణువుల అమరికకు గల కారణాలను తెలుసుకుంటారు.
- కార్యాచరణాల ద్వారా ఘన, ద్రవ మరియు వాయు పదార్థాల లక్షణాలను చెప్పుతారు.
- ఘన, ద్రవ మరియు వాయు లక్షణాలను పోల్చుతారు.
- ప్రయోగాలు చేయు నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకుంటారు.

©KTBS Not to be republished

మీ చుట్టుప్రక్కల పరిసరాలలో చెట్టు, రాయి, నీరు, పాలు, పొగ మరియు మంచు లాంటి వస్తువులుండటాన్ని మీరు గమనించి వుంటారు. ఈ వస్తువులు పదార్థాల యొక్క వివిధ భౌతిక స్థితులను కలిగి ఉంటాయి. పదార్థం యొక్క వివిధ భౌతిక స్థితులు ఏవేవి? ఇవి ఘన పదార్థాలు, ద్రవ పదార్థాలు మరియు వాయు పదార్థాలు అనే భౌతిక స్థితులు. ఇవి వేర్వేరుగా ఉంటాయి. వేర్వేరు ఈ భౌతిక స్థితులకు గల కారణం ఏమి?

వాటిలో గల అణువుల అమరిక వలన పదార్థం యొక్క భౌతిక స్థితులు ఏర్పడుతాయి. వాటి లక్షణాలలో కూడా వ్యత్యాసాలుంటాయి.



ఘన     ద్రవ     వాయువు

చిత్రం 6.1

ఘన, ద్రవ మరియు వాయువులలో అణువుల అమరిక



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**దీనిని తెలుసుకోండి :**

పదార్థం యొక్క నాల్గవ స్థితి ప్లాస్మా అయినీకరించిన వాయువు. ఇది నక్షత్రాలు, మెరుపు, అరోరా, జ్వాల మరియు కొన్ని రకాలైన కిరణా (X-rays) లలో ఉంటాయి.



చిత్రం 6.2 : మెరుపు

## ఘన పదార్థాల లక్షణాలు (Properties of solids):

**కార్యాచరణం 6.1** : సుమారుగా పెద్దగా వున్న ఒక రాయిని తీసుకొని, దానిని ఒక చిన్న గ్లాసులోకి వెళ్ళునట్లు చేయండి. ఈ పెద్ద రాయి చిన్న గ్లాసులోకి వెళ్తుందా? ఎంత ప్రయత్నించినా ఇది సాధ్యం కాదు. ఎందుకంటే రాయి ఘన మరియు కఠినమైన(rigid) వస్తువు. అందువలన ఘన పదార్థాలకు నిర్దిష్టమైన ఆకారం(shape) వుందని తెలుస్తుంది.

**కార్యాచరణం 6.2** : ఒక కొలిచే పరికరం(measuring jar) తీసుకోండి. దానిలోకి 100ml నీటిని పోయండి. దానికి ఒక చివరన ఘనవస్తువును కట్టి, కొలిచే పరికరంలోని గోడలను తాకకుండా ముంచండి. ఏమి గమనించారు? కొలిచే పరికరంలో నీటి మట్టం పెరుగుతుంది, పెరిగిన నీటిమట్టాన్ని గుర్తించండి. పెద్ద పరిమాణంలోని ఘనపదార్థాలు ఎక్కువ నీటిని బయటికి చిమ్ముట గమనించండి. దీనివలన ఘన పదార్థాలు స్థలాన్ని ఆక్రమిస్తాయి మరియు నిర్దిష్ట ఘన పరిమాణాన్ని(volume)కల్గివుంటాయని తెలుస్తుంది.




చిత్రం 6.3
ఘన పదార్థాలు స్థలాన్ని మరియు ఘన పరిమాణాన్ని కల్గి ఉంటాయి

©KTBS
Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

మీరు కూరగాయల అంగడికి వెళ్ళినపుడు మీరు అడిగిన కూరగాయలను కూరగాయలు అమ్మేవాడు తూకం చేయు విధానాన్ని చూసి వుంటారు. మీరు 1 kg బంగాళదుంపలు అడిగినప్పుడు అతనేమి చేస్తాడు? 1 kg బరువును తీసుకొని సామాన్య తులాదండం(common balance)లో ఒకవైపు పళ్ళెంలో వుంచుతాడు. అప్పుడు సామాన్య తులాదండం ఏమవుతుంది? 1 kg బరువు కల్గియున్న పళ్ళెం కిందకు వస్తుంది మరియు ఖాళీ పళ్ళెం పైకి తీస్తుంది. దీని నుండి ఘనపదార్థాలకు బరువు(weight) వుందని తెలుస్తుంది.

ఒక దారపు ముక్కను తీసుకొని, రెండు వైపులా గట్టిగా లాగండి. అదేవిధంగా పింగాణి(porcelin) కప్(cup)ను పైనుండి కిందకు వేయండి. ఏమవుతుంది? దారం ముక్కలవుతుంది మరియు కప్ పగిలిపోతుంది. కొన్ని ఘనపదార్థాలు పగులుతాయి.

ఒక చెట్టు ముక్కకంటే రబ్బరు బంతిని కత్తరించడం సులభమా? అవును. కొన్ని ఘనపదార్థాలు మృధు స్వభావాన్ని(soft) కలిగివుంటే, మరికొన్ని కఠినం(hard)గా ఉంటాయి.

**దీనిని తెలుసుకోండి :**

*స్పాంజ్(sponge) ఘనపదార్థమైనప్పటికీ అది సంపీడనానికి(compression) లోనయివుంటుంది. ఎందుకు? స్పాంజ్‌లో గాలితో నింపబడిన రంధ్రాలు వుంటాయి. సంపీడనానికి లోనయినప్పుడు రంధ్రాలలోని గాలి బయటకు వెళ్తుంది. సహజ ఘనపరిమాణానికి దీనిని సంపీడనం చేయవచ్చు. కాని దాని సాంద్రత(density) మారదు.*

కొన్ని ఘనపదార్థాలు అవి తయారు చేసిన పదార్థాల ఆధారంగా కొంతవరకు సంపీడనానికి లోనవుతాయి.

**ప్రయోగం :**

**బంతి మరియు రింగు ప్రయోగం:**

ఒక రింగు ద్వారా దూరిపోయే ఒక ఇనుపబంతి మరియు రింగును తీసుకోండి. రింగు గుండా బంతిని వదిలినపుడు సులభంగా దూరి వెళ్తుంది. బంతిని 5 నిమిషాలు వేడి చేయండి. ఇపుడు ఈ బంతి రింగు గుండా లోపలికి వేయడానికి ప్రయత్నించండి. రింగు గుండా బంతి దూరడానికి సాధ్యం కాదు. దీనినుండి ఘనపదార్థాలను వేడి చేసినప్పుడు వ్యాకోచిస్తాయని తెలుస్తుంది.




వేడిచేయడానికి ముందు　　వేడిచేసిన తరువాత

చిత్రం 6.4
ఘనపదార్థాలు వేడిచేసినప్పుడు వ్యాకోచిస్తాయి



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

మంచుగడ్డ $0^0C$ వద్ద మరియు ఇనుము 154 $0^0C$ వద్ద కరుగుతాయి. ఘనపదార్థాలకు నిర్దిష్టమైన ద్రవీభవనస్థానం ఉంది.

**ద్రవ పదార్థాల లక్షణాలు (Properties of liquids):**

**కార్యాచరణం 6.3 :** ఒక ఖాళీ బకెట్‌ను ఎత్తండి. తరువాత ఆ బకెట్ నిండా నీటితో నింపి ఎత్తండి. మీకు ఏమనిపిస్తుంది. బకెట్‌లో నీటిని పోసినప్పుడు ఖాళీ బకెట్ కంటే బరువుఉంటుంది. అందువలన నీటికి నిర్దిష్టమైన ద్రవ్యరాశి (mass) ఉందని తెలుస్తుంది.

**కార్యాచరణం 6.4 :** ఒక కొలజాడిలో నీరు పోయండి. దానిలో గల నీటి పరిమాణాన్ని కొలవండి. మనం నీటి పరిమాణాన్ని కొలవవచ్చు. అంటే నీరు ఘణపరిమాణాన్ని కల్గివుండే ఒక ద్రవం. కొలజాడిలోకి నీటి పోయవచ్చు మరియు అది స్థలాన్ని ఆక్రమిస్తుందని గమనించవచ్చు.




చిత్రం 6.5
నీరు గల కొలజాడి

**కార్యాచరణం 6.5 :** కొలజాడి, కోనికల్ ఫ్లాస్క్ మరియు బీకరులలోనికి 100ml నీటిని పోయండి. ఈ మూడు పాత్రలలోని నీటి ఆకారం ఒకటేనా? లేదు. నీరు తానువుండే పాత్రల ఆకారాన్ని కల్గివుంటుంది. అందువలన వాటికి నిర్దిష్టమైన ఆకారం లేదని నిరూపించవచ్చు.





చిత్రం 6.6 : ద్రవ పదార్థాలు అవి వుండే ఆకారాన్ని పొందుతాయి.

© KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## వాయు పదార్థాల లక్షణాలు (Properties of gases):

**కార్యాచరణం 6.6 :** గాలితో నింపిన బెలూన్ ఒక తులాదండం ఒక చివరన మరియు గాలితో నింపని రెండవ బెలూన్ రెండవ చివరన కట్టండి. తులాదండాన్ని మీ చేతివ్రేళ్ల సహాయంతో మధ్యలో పట్టుకొని సమతూలనం చేయండి. ఏమి గమనించారు? గాలితో నింపిన బెలూన్ వైపు తులాదండం వంగుతుంది. దీని ద్వారా గాలికి బరువుందని తెలుస్తుంది.

**కార్యాచరణం 6.7 :** బెలూన్, ఫుట్‌బాల్ మరియు టైర్లలో గాలిని నింపండి. వాటి ఆకారాలను పరిశీలించండి. వీటన్నింటి ఆకారం ఒకేరకంగా వుందా? లేదు. వాయువులు అవి నింపబడిన ఆకారాన్ని కలిగివుంటాయి. వాయువులు ప్రవహించడం వలన గరిష్ఠ స్థలాన్ని ఆక్రమిస్తాయి. వాయువులకు నిర్దిష్టమైన ఆకారం వుండదు.

వాయువులు సంపీడనానికి గురిచేయవచ్చు. కావున సిలిండర్లలో సేకరించవచ్చు మరియు వేర్వేరు స్థలాలకు తీసుకువెళ్ళవచ్చు.

**ఆలోచించండి :**

ప్రస్తుత కాలంలో బెలూన్లను నింపడానికి హైడ్రోజన్ వాయువుకు బదులుగా హీలియం వాయువును ఉపయోగిస్తారు. ఎందుకు?

### ప్రయోగం :

**(ఈ ప్రయోగాన్ని చేయుటకు ఉపాధ్యాయుల సహాయం మరియు మార్గదర్శకం అవసరం)**

రెండు వైపుల తెరచి వుంచిన, తేమలేని స్థూపాకారంలో వున్న శుద్ధమైన పరీక్షనాళిక (tube)ను తీసుకోండి. హైడ్రోక్లోరిక్ ఆమ్లంలో అద్దిన దూది మరియు అమ్మోనియం హైడ్రాక్సైడ్‌లో అద్దిన దూదిని తీసుకొని రెండు కొనల వద్ద ఒక్కొక్క దానిని వుంచి, రబ్బరు బిరడాతో వాటి మూతలను మూయండి. నాళికను కొద్దిగా వేడి చేయండి. ఏమి కనపడుతుంది? నాళిక లోపల తెలుపు రంగులో వున్న వలయం కనిపిస్తుంది. ఈ తెలుపు వలయమే అమ్మోనియం క్లోరైడ్. ఇది అమ్మోనియం హైడ్రాక్సైడ్ వెదజల్లిన (వ్యాపించిన)(diffused) ఆవిరి మరియు హైడ్రోక్లోరిక్ అమ్లాల సంయోగంతో అవుతాయి. వాయువులు వ్యాపిస్తాయని ఈ ప్రయోగం ద్వారా తెలుస్తుంది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com




చిత్రం 6.7 : వాయువులు వ్యాపిస్తాయి

కర్పూరం ఆవిరి, పూలవాసన, ఘుమఘుమ లాడే ఆహారం వాసన, వెలుగుతున్న అగరుబత్తి లేదా గాలిలో వున్న సుగంధ ద్రవ్యం(scent) వ్యాపించు విధానాన్ని **విసరణం**(diffusion) అంటారు.

©KTBS Not to be republished

## గుర్తుంచుకోండి

- అణువుల అమరిక వలన పదార్థాల భౌతిక స్థితులు ఏర్పడుతాయి.
- ఘన, ద్రవ, వాయువు మరియు ప్లాస్మాలు పదార్థాల నాలుగు స్థితులు.
- ఘన పదార్థాలు నిర్దిష్ట ఆకారం మరియు ఘన పరిమాణాన్ని పొంది, స్థలాన్ని ఆక్రమిస్తాయి.
- ఘన పదార్థాలకు నిర్దిష్టమైన ద్రవీభవన స్థానం మరియు ద్రవ్యరాశి కలిగి ఉంటాయి.
- ఘన పదార్థాలు ఉష్ణంవలన వ్యాకోచిస్తాయి.
- ఘన పదార్థాలు మృధువుగా లేదా గట్టిగా వుంటాయి. మరియు పగలవచ్చు.
- ద్రవ పదార్థాలు నిర్దిష్టమైన బరువును కలిగి స్థలాన్ని ఆక్రమిస్తాయి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

- ద్రవాలు స్థలాన్ని ఆక్రమిస్తాయి మరియు ప్రవహిస్తాయి.
- ద్రవాలకు నిర్దిష్టమైన ఆకారం లేదు.
- పాత్రల నుండి దొర్లినపుడు ద్రవాలు ప్రవహిస్తాయి.
- వాయువులకు నిర్దిష్టమైన ఆకారం మరియు ఘనపరిమాణం లేదు.
- వాయువులను పెద్ద పాత్రలలో కూడా సంకోచింప చేయవచ్చు.
- వాయువులు విసరణ చెందుతాయి.

## ////// సలహాలు \\\\\\

- ఘన, ద్రవ మరియు వాయు పదార్థాలను జాగ్రత్తగా ఉపయోగించాలి.
- ఎక్కడైనా ద్రవ పదార్థాలు చల్లింటే జాగ్రత్తగా ఉండాలి.

## //////// అభ్యాసాలు \\\\\\\\

**I. గుంపుకు చేరని పదం కింద గీతగీచి గుర్తించండి :**

1. కార్బన్ డై ఆక్సైడ్, కార్బన్, హైడ్రోజన్, కార్బన్ మోనాక్సైడ్.
2. పింగాణి, చెట్టు, ఇనుము, పాలు.

**II. కింది వాటికి ప్రతిదానికి రెండు ఉదాహరణలివ్వండి :**

1. నిర్దిష్ట ఆకారం ఉండే వస్తువులు
2. ప్రవహించే వస్తువులు
3. గోచరించే మరియు విసరణం చెందే వస్తువులు



©KTBS Not to be republished

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**III. కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి :**

1. పదార్థం యొక్క వివిధ స్థితులకు కారణమేమి?
2. ఇటుక లక్షణాలు, గాలి లక్షణాల కంటే ఏవిధంగా భిన్నమైనది?
3. వాయువులు మరియు ద్రవాల లక్షణాలలో వుండే రెండు పోలికలను రాయండి.
4. విసరణం అనగానేమి? ద్రవాలు విసరణం చెందుతాయా?
5. వాయువులు విసరణం చెందుతాయని నిరూపించుటకు ఒక ప్రయోగాన్ని చేసి, వివరించండి.
6. ఉష్ణం వలన ఘన పదార్థాలు వ్యాకోచిస్తాయని నిరూపించుటకు ఒక ప్రయోగాన్ని చేసి, వివరించండి.

**IV. కింది వాటికి కారణాలివ్వండి :**

1. ఘన పదార్థాలు నిర్దిష్ట ఆకారాన్ని కలిగి ఉంటాయి.
2. ద్రవ పదార్థాలు తమ ఆకారాన్ని మార్పు చెందే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి.
3. కర్పూరం వాసనను తక్కువ అంతరంనుండి గ్రహించవచ్చు.
4. వాయువులను సంకోచింప చేయవచ్చు (సంపీడనపరచవచ్చు).
5. నీటితో నింపిన ఒక బకెట్, ఒక ఖాళీ బకెట్ కంటే బరువుగా ఉంటుంది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## అధ్యాయం - 7

# ఉష్ణం మరియు ఉష్ణోగ్రత

## (HEAT AND TEMPERATURE)

**ఈ అధ్యాయం అభ్యసించిన తరువాత మీరు :**

- ఉష్ణం మరియు ఉష్ణోగ్రతను నిరూపిస్తారు.
- ఉష్ణం మరియు ఉష్ణోగ్రతల మధ్యగల వ్యత్యాసాలను పట్టీ చేస్తారు.
- ప్రయోగశాల ఉష్ణమాపక నిర్మాణాన్ని వివరిస్తారు.
- ప్రయోగశాల ఉష్ణమాపక చిత్రాన్ని గీచే నైపుణ్యాన్ని పొందుతారు.
- జ్వరమానిని(థర్మామీటర్) నిర్మాణాన్ని వివరిస్తారు.
- జ్వరమానిని చిత్రాన్ని గీచే నైపుణ్యాన్ని పొందుతారు.
- ప్రయోగశాల ఉష్ణమాపకం మరియు జ్వరమానిని ఉపయోగించి ఉష్ణోగ్రతలను కొలుస్తారు.

©KTBS Not to be republished

మీరు ఉదయం నుండి సాయంత్రం వరకు వాతావరణంలో జరిగే మార్పుల అనుభవాన్ని పొందివుంటారు కదా? ఎప్పుడు చల్లని అనుభవాన్ని మరియు ఏ వేళలో వెచ్చని అనుభవాన్ని పొందగలరు? ఇది ఎందుకు జరుగుతుంది?

ఉదయం మరియు సాయంత్రం వేళల్లో చల్లని అనుభవాన్ని మరియు మధ్యాహ్నం వేళ వెచ్చని అనుభవాన్ని పొందగలరు. దీనికి కారణం సూర్య కిరణాల వ్యత్యాసం.

చేతులను రుద్దడం, శరీరాన్ని వంచడం అనేవి చలికాలంలో సామాన్యంగా మనం చేస్తాం. చేతులను రుద్దునప్పుడు కండరాల శక్తి చేతులను చలించునట్లు పరివర్తనం చేస్తుంది. ఇది ఘర్షణను ఏర్పరచి, ఉష్ణం ఉత్పత్తి అవుతుంది.

పాత్రలను కడుగుతున్నప్పుడు, బట్టలను ఉతుకుతున్నప్పుడు వేడి నీటిని ఉపయోగిస్తే శుభ్రం చేయడం సులభం. వేడి నీరు చల్లని నీటి కంటే ఎక్కువ శక్తిని పొందటంవల్ల మురికి సులభంగా తొలగించబడుతుంది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**ఆలోచించండి :**

- పెట్రోల్ ఇంజిన్ లేదా డీజల్ ఇంజిన్ ఏవిధంగా పని చేస్తుంది?
- మలినాలు కరుగుట అనేది వేడి నీటిలో చల్లని నీటి కంటే వేగంగా ఉంటుంది ఎందుకు?

**కార్యాచరణం 7.1 :** చల్లని నీటిని ఒక బీకరులో మరియు వేడి నీటిని మరొక బీకరులో తీసుకోండి. రెండింటిలోకి ఒక్కొక్క చుక్క సిరా(ink)ను వేయండి.




చిత్రం 7.1

రెండు బీకర్లలలో ఏ వ్యత్యాసాలను మీరు గమనించారు?

©KTBS Not to be republished

చల్లని నీటిలో సిరా నిధానంగా ప్రవహిస్తే, వేడి నీటిలో సిరా వేగంగా ప్రవహిస్తుంది. సిరా ప్రవాహం నీటి అణువుల చలనం వలన ఏర్పడుతుంది.

పదార్థం(matter) లో వుండే పరమాణువులు మరియు అణువులు నిరంతరం చలిస్తుంటాయి. అందువలన అవి గతిశక్తి(kinetic energy) కల్గి ఉంటాయి.

పదార్థంలోని అణువులన్నింటి గతిశక్తుల మొత్తాన్ని **ఉష్ణం**(heat) అంటారు.

ఉష్ణం శక్తి రూపాలలోని ఒక శక్తిరూపం. కావున శక్తి ప్రమాణమే ఉష్ణం యొక్క ప్రమాణం అవుతుంది. అంతర్జాతీయ పద్ధతి(S.I)లో ఉష్ణానికి ప్రమాణం జౌల్ (J).

**ఉష్ణం మూలాలు (Sources of heat ):**

1. ఉష్ణశక్తికి ప్రాథమిక మూలం సూర్యుడు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

2. ఇందనంను మండించడం ద్వారా ఉష్ణం లభిస్తుంది.
   **ఉదాహరణ** : వంటచెరకు, కిరోసిన్, ఎల్.పి.జి (L.P.G.), నేలబొగ్గు, మరియు పెట్రోల్ - సామాన్యంగా ఉపయోగించే కొన్ని ఇందనాలు.
3. విద్యుచ్ఛక్తి ఉష్ణాన్ని ఉత్పత్తి చేస్తుంది.
   **ఉదాహరణ** : విద్యుత్ ఇస్త్రీపెట్టె, విద్యుత్ బాయిలర్లు మొదలైనవి విద్యుచ్ఛక్తిని ఉష్ణంగా మార్చే కొన్ని ఉపకరణాలు.

**ఉష్ణోగ్రత (Temperature):**

**కార్యాచరణం 7.2 :** చల్లని నీటితో నింపబడిన ఒక బీకరు స్పర్శించండి. మీకు ఎలాంటి అనుభవం కలుగుతుంది? ఆ బీకరును 2 నుండి 3 నిమిషాలు వేడిచేయండి. ఇప్పుడు దానిని తాకండి. మీకు ఎలాంటి అనుభవం కలుగుతుంది?

పై కార్యాచరణాలలో వేడి చేయుటకు మొదట బీకర్‌ను తాకినప్పుడు చల్లని అనుభవాన్ని, వేడి చేసిన తరువాత వెచ్చని అనుభవం కలుగుతుంది. ఉష్ణం చల్లటి వస్తువును వేడి వస్తువుగా మారుస్తుంది. వేడి చేయటం వలన ఒక వ్యవస్థ వెచ్చని స్థాయి పెరుగుతుంది.

ఒక వస్తువు యొక్క వేడిమి స్థాయిని కొలవడాన్ని **ఉష్ణోగ్రత** అంటారు.

మనం ఒక వ్యవస్థను వేడి చేసినప్పుడు దాని శక్తి పెరుగుతుంది. అందువల్ల అణువుల గతిశక్తి పెరుగుతుంది. ఈ విధంగా అణువుల సరాసరి గతిశక్తి కూడా పెరుగుతుంది.

**ఉష్ణోగ్రతను** అణువుల సరాసరి గతిశక్తి అని నిరూపించడమైనది.

పై కార్యాచరణాల నుండి ఉష్ణం పెరగడానికి ఉష్ణోగ్రత కారణం మరియు ఉష్ణోగ్రత పెరుగుదలకు ఉష్ణం పరిణామం అని మనం తెలుసుకోవచ్చు.

$$\text{సరాసరి గతిశక్తి} = \frac{\text{మొత్తం అణువుల గతిశక్తి}}{\text{అణువుల సంఖ్య}}$$

అంశాలు పెరిగేకొద్దీ భిన్నాంశ (fraction) విలువ కూడా పెరుగుతుంది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**కార్యాచరణం 7.3 :** వేడిగా వున్న ఒక సూదిని చల్లని నీటిలో ముంచండి. కొంత సేపటికి సూది చల్లగా అవుతుంది. నీరు వేడిగా అవుతుంది. సూది నుండి ఉష్ణం నీటికి మార్పు చెందుతుంది.

ఉష్ణం వేడి వస్తువుల నుండి చల్లని వస్తువులకు మార్పు చెందుతుంది.

**ఉష్ణం మరియు ఉష్ణోగ్రతల మధ్యగల వ్యత్యాసాలు :**

| ఉష్ణం | ఉష్ణోగ్రత |
|---|---|
| 1. ఉష్ణం ఒక శక్తిరూపం. | 1. వేడి తీవ్రతను కొలుచునది ఉష్ణోగ్రత. |
| 2. ఉష్ణానికి అంతర్జాతీయ ప్రమాణం J (జౌల్). | 2. ఉష్ణోగ్రతకు అంతర్జాతీయ ప్రమాణం K (కెల్విన్) |
| 3. పదార్థంలోని అణువులన్నింటి గతిశక్తుల మొత్తం. | 3. అణువుల సరాసరి గతిశక్తి. |

మన నిత్య జీవితంలో అనేక వస్తువులను చూస్తూ ఉంటాం. వాటిలో కొన్ని వేడిగా ఉంటాయి. మరికొన్ని చల్లగా ఉంటాయి.

**కార్యాచరణం 7.1 :** ఈ కింది వస్తువులను వేడి మరియు చల్లని వస్తువులుగా వర్గీకరించి, కింద ఇచ్చిన పట్టికలో రాయండి.

ఇస్క్రీం, కలాయి యొక్క లోహపు పిడి, గ్లూకోస్ ద్రావణం, ఆవిరితో నిండిన కుక్కర్, రిఫ్రిజిరేటర్లలో వుంచిన పళ్ళరసం, మరుగుతున్న పాలు.

| వేడి వస్తువులు | చల్లని వస్తువులు |
|---|---|
| | |

కొన్ని వస్తువులు వేడిగా వుంటాయి. మరికొన్ని వస్తువులు చల్లగా వుంటాయని మనం తెలుసుకున్నాం. కొన్ని వస్తువులు ఇతర వస్తువుల కంటే వేడిగా వుంటాయి. కొన్ని వస్తువులు ఇతర వస్తువుల కంటే చాలా చల్లగా ఉంటాయి. ఏ ఏ వస్తువులు ఇతర వస్తువుల కంటే ఎక్కువ వేడిగా వుంటాయో మనం ఏ విధంగా తీర్మానించగలం?

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**కార్యాచరణం 7.5 :** మూడు పెద్ద బీకరులను తీసుకొని, వాటికి - 1,2 మరియు 3 అని పేర్లు పెట్టండి. మొదటి (1వ) బీకరులో ఐస్ ముక్కలనుండి పొందిన నీటిని, రెండవ బీకరులో వేడి నీటిని వేయండి. మూడవ బీకరులో ఐస్ ముక్కల నుండి పొందిన కొంత నీరు మరియు కొద్దిగా వేడినీటిని కలపండి. మీ ఎడమ చేతిని బీకరు - 1 లో మరియు కుడి చేయిని బీకరు - 2లో వుంచండి. 2-3 నిమిషాల పాటు అలాగే వుంచండి. ఇపుడు రెండు చేతులను ఒకేసారి బీకరు - 3 లో వుంచండి.




చిత్రం 7.2

©KTBS Not to be republished

మీకు ఏ అనుభవం కలుగుతుంది? రెండు చేతులు ఒకే అనుభవాన్ని కలిగి ఉన్నాయా?

లేదు, రెండు చేతులు ఒకే అనుభవాన్ని కలగలేదు. ఎడమ చేయి వెచ్చని అనుభవాన్ని మరియు కుడిచేయి చల్లని అనుభవాన్ని పొందుతాయి.

ఇలాంటి సందర్భంలో ఏ వస్తువు ఎంత వేడిగా వున్నదో తీర్మానించడం కష్టం.

ఒక వస్తువు యొక్క వేడి తీవ్రతను కొలవడానికి సరైన కొలత దాని ఉష్ణోగ్రత కొలత.

**ఉష్ణోగ్రతను కొలవటం (Measurement of Temperature):**

ఉష్ణోగ్రతను **ఉష్ణమానిని**(thermometer) అనే పరికరంతో కొలుస్తారు.

ఒక వ్యవస్థ యొక్క ఉష్ణోగ్రతను పరిణామాత్మకంగా కొలిచే పరికరాన్ని **ఉష్ణమానిని** (మాపకం) అంటారు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఉష్ణమాపకాల యొక్క అన్వయం మరియు కార్యనిర్వహణకు అనుగుణంగా ఉష్ణమాపకాలను అనేక రకాలుగా విభజించడమైనది. **ప్రయోగశాల ఉష్ణమాని** (laboratory thermometer)మరియు **జ్వరమాని**(clinical thermometer) సామాన్యంగా ఉపయోగించే ఉష్ణమాపకాలు.

**1. ప్రయోగశాల ఉష్ణమాని :**

ప్రయోగశాల ఉష్ణమాపకంలో ఒక దృఢంగావున్న గాజు కేశనాళం వుంటుంది. కేశనాళపు ఒక చివరలో పాదరసం లేదా ఎర్రని ఆల్కహాలుతో నింపిన బుడగ ఉంటుంది. కేశనాళం లోపల వుండే గాలిని తొలగించి రెండవ చివరను భద్రంగా మూసివేసి వుంటుంది. కేశనాళికను గాజు గొట్టంలో భద్రంగా అమర్చి, దాని పూర్తి పొడవును ఉష్ణోగ్రతను కొలవడానికి అనుగుణంగా భాగాలుగా విభజించి, సంఖ్యలను గుర్తించబడి వుంటుంది.




చిత్రం 7.3
ప్రయోగశాలా-ఉష్ణమాపకం

> **కార్యాచరణం 7.6 :** ప్రయోగశాలా ఉష్ణమాని ఉపయోగించి వేర్వేరు వస్తువుల ఉష్ణోగ్రతను కొలవండి.

**2. జ్వరమాని :**

జ్వరమాని మానవులు మరియు ప్రాణుల కొరకు తయారు చేసినది. జ్వరమాని ఒక చివరన పాదరసంతో నింపిన ఒక లోహ కేశనాళం ఉంటుంది. పాదరసం నింపిన బుడగ కొద్ది పై భాగంలో కొద్దిగా వంగి ఉంటుంది. దీనిని **వక్రత** (constriction) అని అంటారు. రోగి నోరు లేదా చంకలో జ్వరమానిని బయటకు తీయగానే పాదరసం వెనుకకు పోవుటను ఈ వక్రత అడ్డుకుంటుంది. జ్వరమానిని మరలా ఉపయోగించడానికి మొదట దానిని భాగా చలనం చేసి, పాదరసం బుడగ వెనుక వెళ్ళే విధంగా చేయాలి.




చిత్రం 7.4 : జ్వరమాని

రోగులకు వ్యాపించు ప్రమాదాలను తప్పించడానికి ప్రతిసారి జ్వరమానిని క్రిమిసంహారకం (disinfection) చేయాలి.

మానవ శరీర సాధారణ ఉష్ణోగ్రత 98.6° F.(37° C) మన శరీర ఉష్ణోగ్రత 95° F కంటే తక్కువ మరియు 108° F కంటే ఎక్కువ ఉండదు. అందువలన వైద్యులు ఉపయోగించే జ్వరమాని 95° F నుండి108° F వరకు ఉంటుంది (35° C నుండి 422°C)

> F = ఫ్యారన్ హీట్ C = సెల్సియస్

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**కార్యాచరణం 7.7 :** మీ ప్రయోగశాల నుండి ఒక జ్వరమానిని తీసుకోండి. మీ శరీర ఉష్ణోగ్రతను కొలవండి. మీ స్నేహితుల ఉష్ణోగ్రతలను కొలవండి. ప్రతిసారి కొలవడానికి ముందు గమనికలను అనుసరించండి.

**ప్రయోగశాలా ఉష్ణమాపకం మరియు జ్వరమానిని మధ్యగల వ్యత్యాసాలు :**

| ప్రయోగశాలా ఉష్ణమాపకం | జ్వరమానిని |
|---|---|
| 1. ప్రయోగశాలలో ఉష్ణోగ్రతను కొలవడానికి ఉయోగిస్తారు. | 1. మానవశరీరం మరియు ప్రాణుల శరీరాల ఉష్ణోగ్రతాన్ని కొలవడానికి ఉపయోగిస్తారు. |
| 2. ఉష్ణోగ్రత వ్యాప్తి 30°C నుండి 110°C మధ్య ఉంటుంది. | 2. ఉష్ణోగ్రత వ్యాప్తి 95°F నుండి 108°F వరకు ఉంటుంది. (35°C నుండి 42.2°C) |
| 3. కేశనాళంలో వక్రత ఉండదు. | 3. కేశనాళంలో వక్రత ఉంటుంది. |

ప్రస్తుత కాలంలో అనేక రకాలైన ఉష్ణమాపకాలు వినియోగంలో వున్నాయి. **ఉదాహరణకు,** డిజిటల్ ఉష్ణమాపకం, స్థిర ఘనపరిమాణ వాయు ఉష్ణమాపకం, ప్లాటినమ్ నిరోధక ఉష్ణమాపకం, థర్మో ఎలక్ట్రిక్ ఉష్ణమాపకం మొదలైనవి.

## ////////////// గుర్తుంచుకోండి \\\\\\\\\\\\\\

- పదార్థంలో వుండే మొత్తం అణువుల గతిశక్తుల మొత్తమే ఉష్ణం.
- ఉష్ణం ఒక శక్తి స్వరూపం.
- ఒక వస్తువు యొక్క వేడి తీవ్రత కొలతే ఉష్ణోగ్రత. ఇది అణువుల సరాసరి గతిశక్తి.
- ఉష్ణోగ్రతను కెల్విన్‌లలో కొలుస్తారు.
- ఉష్ణోగ్రత మాపకం (ఉష్ణమానిని) ఒక వ్యవస్థ యొక్క ఉష్ణోగ్రతను పరిణామాత్మకంగా కొలిచే పరికరం.
- ప్రయోగశాలా ఉష్ణమానిని ప్రయోగశాలలో వేర్వేరు వ్యవస్థల ఉష్ణోగ్రతలను కొలవడానికి ఉపయోగిస్తారు.
- జ్వరమానిని వక్రతను కలిగి వుంటుంది.
- మానవ శరీరం మరియు ప్రాణుల శరీరాల ఉష్ణోగ్రతను కొలవడానికి జ్వరమానిని ఉపయోగిస్తారు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ////// సలహాలు \\\\\\

- వైద్యులు ఉపయోగించే జ్వరమానిని వేడినీటిలో కడగకండి.
- జ్వరమానిని ఉపయోగించుటకు ముందు దానిని క్రిమిసంహారకం చేయాలి.

## //////// అభ్యాసాలు \\\\\\\\

**I. ఖాళీలను సరైన పదాలతో పూరించండి :**

1. ఉష్ణానికి ప్రాథమిక మూలం ____________ .
2. వేడినీటిలోని అణువుల చలనం ____________ అవుతుంది.
3. ఉష్ణోగ్రతను కొలచుటకు ఉపయోగించే సాధనం ____________ .
4. ఉష్ణానికి అంతర్జాతీయ ప్రమాణం ____________ .
5. ఉష్ణోగ్రతకు అంతర్జాతీయ ప్రమాణం ____________ .

**II. కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి :**

1. ఉష్ణం మరియు ఉష్ణోగ్రతల మధ్యగల వ్యత్యాసాలను రాయండి.
2. ప్రయోగశాలా ఉష్ణమానిని చిత్రం గీచి, భాగాల పేర్లు రాయండి.
3. జ్వరమానిని చిత్రం గీచి భాగాలను గుర్తించండి.
4. ప్రయోగశాలా ఉష్ణమానిని మరియు జ్వరమానిని మధ్యగల వ్యత్యాసాలను రాయండి.
5. ఉష్ణం వేడి వస్తువుల నుండి చల్లని వస్తువులకు మార్పు చెందుతుంది. ఒక ఉదాహరణ ఇవ్వండి.

## ////////////// యోజనాకార్యం \\\\\\\\\\\\\\

- $0^0$ C మరియు $100^0$ C లకు సమానమైన ఫారన్‌హీట్ కొలతలు రాయండి.
- ఒక వారం వాతావరణపు ఉష్ణోగ్రతలను పట్టీ చేయండి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# అధ్యాయం - 8

## ఆమ్లాలు - క్షారాలు మరియు లవణాలు

## (ACIDS, BASES AND SALTS)

**ఈ అధ్యాయం అభ్యసించిన తరువాత మీరు :**

- కొన్ని సాధారణ ఆమ్లాలు, క్షారాలు మరియు లవణాల పేర్లు చెప్పుతారు.
- ఆమ్లాలు, క్షారాలు మరియు లవణాల అర్థాన్ని వివరిస్తారు.
- జైవిక మరియు ఖనిజ ఆమ్లాలను గుర్తిస్తారు.
- ఆమ్లాలు మరియు క్షారాలను నిర్వచిస్తారు.
- కార్యాచరణాలు, ప్రయోగాల ద్వారా ఆమ్లాలు మరియు క్షారాల భౌతిక, రసాయన లక్షణాలను పట్టీ చేయగలరు మరియు వివరిస్తారు.
- లవణాల లక్షణాలను పట్టీ చేస్తారు.
- ఆమ్లాలు మరియు క్షారాలకు సంబంధించిన ప్రయోగ వ్యవస్థను చూపే అందమైన చిత్రాలను గీయు, నైపుణ్యాన్ని అభివృద్ధి చేసికుంటారు.
- ఆమ్లాలు మరియు క్షారాల లక్షణాలలోని వ్యత్యాసాలను తెలుసుకుంటారు.
- ఆమ్లాలు, క్షారాలు మరియు లవణాల ఉపయోగాలను పట్టీ చేయగలరు.
- సూచకాలు నిర్వచిస్తారు.
- తటస్థీకరణం మరియు లవణాల సంయోగం అర్థాన్ని వివరిస్తారు.
- $p^H$ విలువ అర్థం, అది దేనిని సూచిస్తుంది మరియు జీవితంలో దాని ప్రాముఖ్యత గురించి వివరిస్తారు.

©KTBS Not to be republished

సమ్మేళనాల అర్థాన్ని గురించి మీరు ఇదివరకే తెలుసుకున్నారు. కొన్ని రకాలైన సమ్మేళనాల పేర్లు మరియు ఫార్ములాలను నేర్చుకున్నారు. కొన్ని సమ్మేళనాల పేర్లు చెప్పగలరా? కొన్ని సమ్మేళనాలు ప్రకృతి సిద్ధంగా లభిస్తాయి మరియు ఇవి మన జీవనానికి అవసరమైనవి. రసాయన సమ్మేళనాలను మూడు గుంపులుగా విభజించారు. అవి ఏమనగా -

1. ఆమ్లాలు
2. క్షారాలు
3. లవణాలు



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఇప్పుడు ఆమ్లాలు, క్షారాలు మరియు లవణాల గురించి వివరంగా తెలుసు కొందాం.

**1. ఆమ్లాలు (Acids):**

మనం ప్రతిరోజు సేవించే ఆహారంలో ఆహార ధాన్యాలు, కూరగాయలు, పండ్లు మొదలగునవి వుంటాయి. మీరు కొన్ని పండ్ల రుచి చూసి వుండవచ్చు. వాటి రుచి ఏవిధంగా ఉంటుంది?

**కార్యాచరణం 8.1** : నిమ్మకాయ రసాన్ని పిండి, దాని రుచిని చూడండి. దాని రుచి ఏవిధంగా ఉంటుంది? పుల్లగా ఉంటుంది. దానిలో ఆమ్లం అని పిలువబడే రసాయన సమ్మేళనం వలన అది పుల్లని రుచిని కల్గి ఉంటుంది. పుల్లని రుచి వుండే మరికొన్ని తినుబండారాల పేర్లను చెప్పగలరా?



చిత్రం 8.1
నిమ్మకాయ రుచి పుల్లగా ఉంటుంది

**దీనిని తెలుసుకోండి:**

**ఆమ్లం** (acid) అనే పదం **ఆసిడస్** అనే లాటిన్ పదం నుండి వచ్చింది. ఆసిడస్ అనగా **పులుపు** అని అర్థం.

©KTBS Not to be republished

నిమ్మకాయ, నారింజ కాయ, ఉసిరికాయ మరియు ద్రాక్ష పళ్ళలాంటి సిట్రస్ (citrus) జాతి పండ్లు విటమిన్ సి వనరులు. విటమిన్ సి ని రసాయనికంగా **ఆస్కార్బిక్ ఆమ్లం** అని అంటారు. వినిగర్, చింతపండు, పాలు, పెరుగు మరియు టమోటాలు కూడా ఆమ్లాలను కలిగిఉంటాయి.

ఎర్రని చీమ లేదా తేనేటీగ మానవున్ని కుట్టినప్పుడు చర్మం మీద మండినట్లు అనుభవం కలుగుతుంది. ఎందుకో మీకు తెలుసా? ఎందుకంటే ఈ కీటకాలు కుట్టినప్పుడు వ్యక్తి శరీరంలోకి ఆమ్లాలను విడుదల చేస్తాయి. ఇది ఫార్మిక్ ఆమ్లం.



చిత్రం 8.2 : ఎర్రని చీమ మరియు తేనేటీగ



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**ఆమ్లాల రకాలు (Types of acids):**

ఆమ్లాలను జైవిక ఆమ్లాలు (carbonic) మరియు ఖనిజయుక్త (acarbonic) ఆమ్లాలని రెండు రకాలుగా విభజించవచ్చు.

**1. జైవిక ఆమ్లాలు (Organic acids):**

ప్రకృతి సిద్ధంగా లభించే ఆమ్లాలను జైవిక ఆమ్లాలు అని అంటారు. కింది పట్టికలో ప్రకృతిలో లభించే ఆమ్లాలను మరియు అవి వుండే వస్తువులను పట్టీ చేయడమైనది.

**ఖాళీ వదిలిన స్థలాలను సరైన పదాలతో నింపి, కింది పట్టికను పూర్తి చేయండి :**

| క్రమ సంఖ్య | జైవిక ఆమ్లాలు | ఉండే వస్తువులు |
|---|---|---|
| 1. | సిట్రిక్ ఆమ్లం మరియు ఆస్కార్బిక్ ఆమ్లం | నిమ్మ, నారింజపండ్లు |
| 2. | టార్టారిక్ ఆమ్లం | చింత, మామిడి, ద్రాక్ష |
| 3. | ల్యాక్టిక్ ఆమ్లం | పాలు |
| 4. | ఆక్సాలిక్ ఆమ్లం | |
| 5. | ఫోలిక్ ఆమ్లం | |
| 6. | అసిటిక్ ఆమ్లం | |
| 7. | ట్యానిక్ ఆమ్లం | |
| 8. | మ్యాలిక్ ఆమ్లం | |

**దీనిని తెలుసుకోండి :**

టార్టారిక్ ఆమ్లాన్ని జామ్ మరియు కార్బనిక్ ద్రాక్ష పానీయాల తయారీలో ఉపయోగిస్తారు. చింతపండును ఇత్తడి పాత్రలను శుభ్రం చేయుటకు ఉపయోగిస్తారు. ఎందుకంటే ఇవి లోహాలను శుభ్రపరచి మెరిసేటట్లు చేస్తాయి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

2. **ఖనిజయుక్త ఆమ్లాలు (అజైవిక ఆమ్లాలు) (Mineral acids(inorganic acids)):**

భూమిలో లభించే ఖనిజాలను ఉపయోగించి ఖనిజయుక్త ఆమ్లాలను తయారుచేస్తారు. సల్ఫ్యూరికామ్లం($H_2SO_4$), హైడ్రోక్లోరికామ్లం(HCl) మరియు నైట్రిక్ అమ్లం($HNO_3$)లు సామాన్య ఖనిజయుక్త లవణాలు.

ఆమ్లాలలో రెండు భాగాలు వున్నాయి. 1) హైడ్రోజన్ భాగం 2) ఆమ్ల రాడికల్ భాగం. కింది పట్టిక నుండి దీని అర్థం వివరించవచ్చు.

| ఆమ్లం | హైడ్రోజన్ భాగం | ర్యాడికల్ భాగం |
|---|---|---|
| HCl | $H^+$ | $Cl^-$ |
| $H_2SO_4$ | $2H^+$ | $SO_4^{--}$ |

ఆమ్లాలు నీటిలో కరిగినప్పుడు హైడ్రోజన్ భాగం మరియు ర్యాడికల్ భాగంగా విభజన చెందుతాయి.

**దీనిని తెలుసుకోండి :**
విద్యుదావేశంగల పరమాణువుల గుంపును ర్యాడికల్ అంటారు.

$$HCl \xrightarrow{\text{నీటిలో కరిగినప్పుడు}} H^+ + Cl^-$$

హైడ్రోజన్ అయాన్ ($H^+$), క్లోరైడ్ అయాన్ ($Cl^-$)

$$H_2SO_4 \xrightarrow{\text{నీటిలో కరిగినప్పుడు}} 2H^+ + SO_4^{--}$$

హైడ్రోజన్ అయాన్ ($2H^+$), సల్ఫేట్ అయాన్ ($SO_4^{--}$)

ఆమ్లాలు నీటిలో కరిగినప్పుడు ధనావేశంగల హైడ్రోజన్ అయాన్లను విడుదల చేస్తాయని పై ఉదాహరణల ద్వారా తెలుస్తుంది.

ఆమ్లం ఒక సమ్మేళనమయిఉండి, ఇది నీటిలో కరిగినప్పుడు ధనావేశంగల అయాన్‌లుగా కేవలం హైడ్రోజన్ ($H^+$) అయాన్‌లను మాత్రమే ఇస్తాయి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**ఆమ్లాల ధర్మాలు (Properties of acids):**

**ఆమ్లాల భౌతిక ధర్మాలు (Physical properties of acids):**

1. **రుచి :** ఆమ్లాలు రుచికి పుల్లగా ఉంటాయి.
2. **వాహకత :** కొన్ని ఆమ్ల చుక్కలను నీటి లోకి వేస్తే నీరు ఉత్తమ విద్యుత్ వాహకం అవుతుంది.
3. **ద్రావణీయత :** ఆమ్లాలు నీటో విలీనమవుతాయి. వరుసగా కలబెడుతూ ఒకొక్క చుక్క ఆమ్లాలను నీటిలో కలపవలెను. ఈ ద్రవాన్ని పొంది వుండే బీకరు వేడిగా అవుతుంది. ఎందుకంటే ఇది ఎక్సోధర్మిక్ (ఉష్ణమోచక)(exothermic) చర్య.

**గమనిక !**

- ఏ ఆమ్లాన్నైనా నేరుగా రుచి చూడరాదు.
- ఆమ్లాలలోకి నీటిని చేర్చరాదు.

**సంక్షారకత్వం (Corrosiveness):**

**కార్యాచరణం 8.2 :** అతి జాగ్రత్తగా కొన్ని సల్ఫ్యూరిక్ ఆమ్లపు చుక్కలను బట్టల ముక్కలపై వేయండి. ఏమి గమనించారు? బట్ట ముక్కపై రంధ్రం అవుతుంది. అందువలన ఆమ్లాలు కాగితం, చెట్టు మరియు లోహాలను నాశనం చేస్తాయి. అదే విధంగా చర్మాన్ని కాల్చుతాయి. అందువలన ఎక్కువ ఆమ్లాలు సంక్షారకాలు (ప్రమాదకరమైనవి) అవుతాయి.



చిత్రం 8.3
ఆమ్లాలు ప్రమాదకరమైనవి

**దీనిని తెలుసుకోండి :**

ఆమ్లాలు ఇనుము మరియు అల్యూమినియం లాంటి లోహాలను నాశనం చేస్తాయి. అందువలన ఆమ్లాలను లోహ పాత్రలలో సేకరించరు. వాటిని గాజు పాత్రలలో సేకరించడం సురక్షితంగా ఉంటుంది.

**లిట్మస్ పరిణామం (Litmus effect):**

**కార్యాచరణం 8.3 :** ఒక నిమ్మపండు రసాన్ని పిండి ఒక పాత్రలో వేయండి. దానిలోకి నీలి లిట్మస్ కాగితాన్ని ముంచండి. ఏమి గమనించారు? ఆమ్లాలు నీలి లిట్మస్‌ను ఎర్రగా మారుస్తాయి.



చిత్రం 8.4 : ఒక చుక్క ఆమ్లం గల లిట్మస్ కాగితం

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**దీనిని తెలుసుకోండి :**



చిత్రం 8.5
జాన్‌రుడాల్ఫ్ గ్లాబర్

జాన్ రుడాల్ఫ్ గ్లాబర్ 1604లో జర్మనీలో జన్మించారు. ఇతడు రసవాద మరియు రసాయన శాస్త్రజ్ఞుడు. కొందరు పురాతన వైజ్ఞానిక చరిత్ర కారులు ఇతడిని ప్రప్రథమ రసాయన శాస్త్రవేత్తలలో ఒకరని అభివర్ణించారు.

వీరు పేదలకు ఔషధాలను మరియు వైద్య సదుపాయాన్ని కల్పించేవారని తెలుస్తున్నది. ఇతడు నైట్రిక్ ఆమ్లాన్ని తయారు చేయు విధానాన్ని అభివృద్ధి చేశారు. మరియు హైడ్రోక్లోరిక్ ఆమ్లాన్ని మొట్ట మొదటిసారిగా తయారు చేశాడు.

జాన్ రుడాల్ఫ్ గ్లాబర్ గారు సోడియం సల్ఫేట్‌ను తయారు చేసి, దానిని **సాల్ మిరాబిల్స్** అని పేరు పెట్టాడు. అనగా **అద్భుతమైన లవణం** అని దాని అర్థం. తరువాత ఇది గ్లాబర్ లవణంగా పిలువబడింది.

©KTBS Not to be republished

## ఆమ్లాల రసాయన ధర్మాలు (Chemical properties of acids):

**1. లోహాలతో చర్య :**

**ప్రయోగం :** ఒక పరీక్ష నాళికలో కొద్దిగా హైడ్రోక్లోరిక్ ఆమ్లాన్ని తీసుకొని, దానిలోనికి రెండు లేదా మూడు మెగ్నీషియం తీగలను వేయండి. ఏమి గమనించారు? వాయువు విడుదల అవుతుంది. పరీక్ష నాళిక మూతి దగ్గర వెలుగుతున్న అగ్గిపుల్లను తీసుకురండి. **పాప్** అనే శబ్దంతో వాయువు వెలువడుతుంది. వెలువడిన వాయువే హైడ్రోజన్.




చిత్రం 8.6
మెగ్నీషియం తీగ, HCl తో చర్యజరిపి హైడ్రోజన్ ఉత్పత్తి చేస్తుంది

కొన్ని లోహాలు సజల (dilute) ఆమ్లాలతో చర్యజరిపి, లవణాన్ని మరియు హైడ్రోజన్ విడుదల చేస్తాయి..

**లోహం + ఆమ్లం ⟶ లవణం + హైడ్రోజన్ (↑)**

**దీనిని తెలుసుకోండి :**

ఇక్కడ లవణం అనగా ప్రతిరోజు ఉపయోగించే సాధారణ ఉప్పు(NaCl) కాదు. ఆమ్లాలు, మూలకాలు మరియు సమ్మేళనాలతో చర్యజరిపినప్పుడు ఏర్పడే సమ్మేళనానికి లవణం అని పేరు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**ఉదాహరణం :**

అ) మెగ్నీషియం + హైడ్రోక్లోరిక్ ఆమ్లం ⟶ మెగ్నీషియం క్లోరైడ్ + హైడ్రోజన్ (↑)
ఆ) జింక్ + సల్ఫ్యూరిక్ ఆమ్లం ⟶ జింక్ సల్ఫేట్ + హైడ్రోజన్ (↑)

సోడియం, పొటాషియం మరియు క్యాల్షియం లాంటి లోహాలు సజల ఆమ్లాలతో బలమైన చర్య జరుగుతాయి.

బంగారం, వెండి మరియు రాగిలాంటి లోహాలు ఆమ్లాలతో తక్కువగా చర్యలో పాల్గొంటాయి. ఎందుకంటే వాటికి ఆమ్లాలలోని హైడ్రోజన్ పరమాణువును స్థానభ్రంశం చెందించలేవు.

**2. కార్బొనేట్ మరియు బై కార్బొనేట్‌లతో ఆమ్లాల చర్య :**

**ప్రయోగం :**

ఒక పరీక్షనాళికలో 0.5g క్యాల్షియం కార్బొనేట్‌ను తీసుకోండి. పరీక్ష నాళికను రెండు రంధ్రాలుగల రబ్బరు బిరడాతో మూయండి. చిత్రంలో చూపినవిధంగా గరాటు మరియు డెలివరి ట్యూబ్‌ను అమర్చండి.




*చిత్రం 8.7 : క్యాల్షియం కార్బొనేట్ HCl తో చర్య జరిపి $CO_2$ ను విడుదల చేస్తుంది*

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

సున్నపు నీరు లేదా క్యాల్షియం హైడ్రాక్సైడ్ [$Ca(OH)_2$] వుండే చిన్న పరీక్షనాళికను తీసుకొని, చిత్రంలో చూపినట్లుగా డెలివరి ట్యూబ్ చివరన అమర్చండి.

గరాటు ద్వారా సజల హైడ్రోక్లోరిక్ ఆమ్లం(HCl) ను పరీక్షనాళికలో వేయండి. ఏమి గమనించారు? దట్టమైన నురుగు వెలువడుతుంది. ఈవిధంగా వెలువడిన వాయువు సున్నపు నీటిలోకి ప్రవహిస్తుంది. ఇపుడు మీరేమి పరిశీలించారు? సున్నపు నీరు పాల రంగు పొందినది. ఈవిధంగా విడుదలైన వాయువు కార్బన్ డై ఆక్సైడ్ అయి వుంటుంది. కార్బన్ డై ఆక్సైడ్($CO_2$) వాయువు సున్నపు నీటిని తెల్లని పాలరంగుకు మారుస్తుంది.

లోహ కార్బోనేట్‌లు/బై కార్బోనేట్‌లు + ఆమ్లం → లవణం + కార్బన్ డైఆక్సైడ్ (↑) + నీరు

**ఉదాహరణ :**

అ) క్యాల్షియం కార్బోనేట్ + హైడ్రోక్లోరిక్ ఆమ్లం → క్యాల్షియం క్లోరైడ్ +నీరు + కార్బన్ డై ఆక్సైడ్(↑)

ఆ) సోడియం బై కార్బోనేట్ + హైడ్రోక్లోరిక్ ఆమ్లం → సోడియం క్లోరైడ్ + నీరు +కార్బన్ డై ఆక్సైడ్ (↑)

**దీనిని తెలుసుకోండి :**

ప్రయోగశాలలో సోడియం కార్బోనేట్‌ను సల్ఫ్యూరిక్ ఆమ్లాలతో చర్య జరిపించుట వలన కార్బన్ డైఆక్సైడ్‌ను తయారు చేస్తారు.

ఆమ్లాలను మన ఇండ్లలోను మరియు కర్మాగారాలలో ఎక్కువగా ఉపయోగిస్తారు.

**ఆమ్లాల ఉపయోగాలు (Uses of acids):**

1. **హైడ్రోక్లోరిక్ ఆమ్లం (HCl) ఉపయోగాలు:**

- బంక(glue) తయారీలో ఉపయోగిస్తారు.
- సాధారణ ఉప్పును శుద్ధీకరించుటకు ఉపయోగిస్తారు.
- గ్లూకోస్ మరియు క్లోరైడ్‌ల తయారీలో ఉపయోగిస్తారు.
- దుస్తుల పరిశ్రమలలో చలువకారిగా(bleaching) ఉపయోగిస్తారు.
- లోహాలను అతికించడానికి లేదా గ్యాల్వనీకరణం చేయుటానికి ముందు వాటిని శుద్ధీకరించడానికి ఉపయోగిస్తారు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**దీనిని తెలుసుకోండి :**

ఇనుము లేదా స్టీలును ద్రవీకరించిన జింక్‌లో మునిగించి లేదా జింక్ సల్ఫేట్ ద్రావణంలో నిక్షేపించడం ద్వారా కరగించిన జింక్‌ను తయారుచేయడాన్ని గ్యాల్వనీకరణం అని అంటారు. ఇది సంక్షారకత్వాన్ని దూరం చేయుటకు ఉపయోగిస్తారు.

**2. నైట్రిక్ ఆమ్లం ($HNO_3$) ఉపయోగాలు:**

- రాగి, ఇత్తడి లేదా కంచు లాంటి లోహాలపై పేర్లను లేదా విన్యాసాలు చెక్కడానికి ఉపయోగిస్తారు.
- బంగారం లేదా వెండిలాంటి విలువైన లోహాలను శుద్ధి కరించడానికి ఉపయోగిస్తారు.
- ధాతువుల నుండి లోహాలను పొందుటకు ఉపయోగిస్తారు.
- కొన్ని రకాలైన రంగులు(dyes), సుగంధ ద్రవ్యాలు (perfumes), ప్లాస్టిక్‌లు, రేయాన్‌లు (కృత్రిమ పట్టు), ఎరువులు (అమ్మోనియం, నైట్రేట్ లాంటి), ప్రేలుడు పదార్థాలు (ట్రై నైట్రో టాలిన్ మరియు నైట్రోగ్లిసరిన్) మరియు ఔషధాల తయారీలో ఉపయోగిస్తారు.



చిత్రం 8.8
లోహ పాత్రపై విన్యాసం

**దీనిని తెలుసుకోండి:**

ధాతువు అనునది ప్రకృతిలో దొరికే ఖనిజం. దీనినుండి లోహాలు మరియు విలువైన ఖనిజాలను పొందవచ్చు.

**3. సల్ఫ్యూరిక్ ఆమ్లం ($H_2SO_4$) ఉపయోగాలు :**

- పెట్రోల్‌ను శుద్ధీకరించడానికి ఉపయోగిస్తారు.
- ఎరువులు (అమ్మోనియం సల్ఫేట్, సూపర్ ఫాస్ఫేట్), సబ్బులు, మందులు, ప్లాస్టిక్‌లు, రంగులు మరియు రసాయనాలు (కాపర్ సల్ఫేట్, ఎప్సమ్ లవణం) తయారీలో ఉపయోగిస్తారు.

**దీనిని తెలుసుకోండి :**

అనేక రకాలుగా సల్ఫ్యూరిక్ ఆమ్లాన్ని ఉపయోగించుటవలన దీనిని **రసాయనాల రాజు** అంటారు.

- కాగితం, చర్మం, దుస్తులు మరియు ఆటోమొబైల్ పరిశ్రమలలో ఉపయోగిస్తారు.

© KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**దీనిని తెలుసుకోండి :**

మెగ్నీషియం సల్ఫేట్ ($MgSO_4 . 7H_2O$) ని ఎప్సం లవణం అని అంటారు. ఇది సాధారణంగా నీటిలో వుండే ఖనిజం. దీనిని ఇంగ్లాండులోని ఎప్సమ్ అనే నగరంలో ప్రప్రథమంగా శుద్ధీకరించుట వలన ఆ పేరు వచ్చినది.

**4. కార్బోనిక్ ఆమ్లం ($H_2CO_3$) ఉపయోగాలు:**

- కార్బోనిక్ ఆమ్లాన్ని మృదు(శీతల) పానీయాల తయారీలో ఉపయోగిస్తారు.

**5. అక్వా రేజియా ఉపయోగాలు :**

- బంగారం మరియు ప్లాటినం లాంటి విలువైన లోహాలపై డిజైన్ చేయుటకు అక్వా రేజియాను ఉపయోగిస్తారు.

**దీనిని తెలుసుకోండి :**

అక్వారేజియా 3 : 1 నిష్పత్తిలో గాఢ హైడ్రోక్లోరిక్ ఆమ్లం మరియు గాఢ నైట్రిక్ఆమ్లాల మిశ్రమం. ఈ మిశ్రమం బంగారం మరియు ప్లాటినం లాంటి విలువైన లోహాలను కరిగిస్తుంది.

**క్షారాలు (Bases):**

మీరు కాకరకాయ రుచిని చూశారా? దీనిరుచి ఏవిధంగా ఉంటుంది. ఇది చేదుగా వుంటుంది కదా? దీనిలో వుండే రసాయన సమ్మేళనాల వలన కాకరకాయ రుచి చేదుగా వుంటుంది. చేదు రుచిని కలిగివుండే రసాయన సమ్మేళనాలను **క్షారాలు** అంటారు.



చిత్రం 8.9
కాకరకాయ

ఆమ్లాలలో హైడ్రోజన్ వున్నట్లుగా, క్షారాలలో హైడ్రాక్సిల్ (OH) భాగం ఉంటుంది. ఒకటి లేదా ఎక్కువ హైడ్రాక్సిల్ గుంపులు(OH) లోహాలతో కలవడం వలన క్షారాలు ఏర్పడుతాయి.

| క్షారము | లోహభాగం | హైడ్రాక్సిల్ భాగం |
|---|---|---|
| Na(OH) | $Na^+$ | $OH^-$ |
| $Ca(OH)_2$ | $Ca^{++}$ | $2(OH)^-$ |

క్షారాలు నీటిలో కరిగినప్పుడు పైపట్టికలో చూపినవిధంగా లోహభాగం మరియు హైడ్రాక్సిల్ భాగంగా విభజన చెందుతాయి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**దీనిని తెలుసుకోండి :**

లోహాల ఆక్సైడ్ మరియు హైడ్రాక్సైడ్‌లు క్షారాలు అవుతాయి.

క్షారాలన్ని నీటిలో కరుగుతాయా? లేదు. క్షారాలన్ని నీటిలో కరగవు. నీటిలో కరిగే హైడ్రాక్సిల్ $(OH)^-$ గుంపును విడుదల చేయుటవలన వీటిని సున్నపు **ఆల్కలీలు**(alkalis) అంటారు.

**దీనిని తెలుసుకోండి :**

ఆల్కలీలన్ని క్షారాలు అవుతాయి. అయితే అన్ని క్షారాలు ఆల్కలీలు కావు.

| నీటిలో కరిగే క్షారాలు ఆల్కలీలు | నీటిలో కరగని క్షారాలు ఆల్కలీలు కావు |
|---|---|
| ◆ సోడియం హైడ్రాక్సైడ్<br>◆ పొటాషియం హైడ్రాక్సైడ్ | ◆ అల్యూమినియం హైడ్రాక్సైడ్<br>◆ కాపర్ హైడ్రాక్సైడ్ |

©KTBS Not to be republished

**క్షారాల ధర్మాలు (Properties of bases):**

**క్షారాల భౌతిక ధర్మాలు (Physical properties of bases):**

1. **రుచి** : క్షారాలు రుచికి చేదుగా ఉంటాయి.
2. **స్పర్శ** : క్షారాలు తాకినపుడు సబ్బులాగా స్పర్శ కలుగుతుంది.
3. **వాహకత్వం** : క్షారాల ద్రావణాలు ఉత్తమ విద్యుత్ వాహకాలు.
4. **సంక్షారకత్వం** : కొన్ని క్షారాలు సంక్షారకత్వాన్ని కలిగి ఉన్నాయి.

**దీనిని తెలుసుకోండి :**

*NaOH అతి ఎక్కువ సంక్షారకత్వాన్ని కలిగిన క్షారం చాలా తక్కువ సంక్షారకత్వం వుండే ఆమ్లం కార్బోనిక్ ఆమ్లం.*



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**5. లిట్మస్ పరిణామం :**

**కార్యాచరణం 8.4 :** సోడియం హైడ్రాక్సైడ్ ద్రావణంలో ఎర్రని లిట్మస్ కాగితాన్ని ముంచండి. ఏమి గమనించగలరు? క్షారాలు ఎర్ర లిట్మస్ కాగితాన్ని నీలి రంగులోకి మార్చుతాయి.



*చిత్రం 8.10 : ఒక చుక్క క్షారము వుండే ఎర్రలిట్మస్ కాగితం*

**కార్యాచరణం 8.5 :** మీ ఇంటిలోనే మీ లిట్మస్ కాగితాన్ని తయారు చేయండి. ఒక పాత్రలోకి కొన్ని కోసు ముక్కలను వేసి, నీటినిపోసి వేడిచేయండి. తరువాత దానిని చల్లార్చండి. రంగు నీటిని వడబోయండి. బ్లాటింగ్ కాగితపు ముక్కలను కత్తిరించి, వాటిని ఈ రంగు నీటిలోకి వేయండి. తరువాత వాటిని బయటకు తీసి, ఒక ప్లాస్టిక్ కాగితంపై ఆరబెట్టండి. ఈవిధంగా మీ ఇంటిలోనే లిట్మస్ కాగితం తయారవుతుంది.



*చిత్రం 8.11*
*ఎర్రని కోసుగడ్డ*

©KTBS Not to be republished

**రసాయన ధర్మాలు (Chemical properties):**

క్షారాలు, ఆమ్లాలతో చర్యజరిపి లవణాన్ని మరియు నీటిని ఇస్తాయి. **ఉదాహరణకు** క్యాల్షియం హైడ్రాక్సైడ్ అనే క్షారము సల్ఫ్యూరిక్ ఆమ్లంతో చర్యజరిపించినప్పుడు క్యాల్షియం, లవణం మరియు నీరు ఏర్పడుతాయి.

క్యాల్షియం హైడ్రాక్సైడ్ + సల్ఫ్యూరిక్ ఆమ్లం ⟶ క్యాల్షియం సల్ఫేట్ (లవణం) + నీరు

సోడియం హైడ్రాక్సైడ్ + హైడ్రోక్లోరిక్ ఆమ్లం ⟶ సోడియం క్లోరైడ్ (లవణం) + నీరు

**సూచకాలు (Indicators):**

ఏదైనా ఒక వస్తువు ఆమ్లమా, క్షారమా లేదా తటస్థమా (ఆమ్లము కాదు క్షారము కాదు) అని సూచించే రసాయనిక వస్తువును **సూచకం** అని అంటారు.

లిట్మస్ సామాన్యంగా ఉపయోగించే సూచకం. పసుపు మరియు ఎర్రని కోసు గడ్డ సామాన్య సూచకాలు. ప్రయోగశాలలో ఉపయోగించే ఇతర సూచకాలేవనగా



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

మిథైల్ ఆరంజ్ మరియు ఫినాప్థలీన్. ఆమ్లాలకు, క్షారాలకు వేర్వేరు సూచకాలను వేసినప్పుడు ఏర్పడే మార్పును కింది పట్టికలో ఇవ్వడమైనది.

| క్ర.సం. | సూచకం | ఆమ్లాలలోరంగు | క్షారములలో రంగు |
|---|---|---|---|
| 1. | ఎర్రని కోసు (ఉదారంగు) | ఎరుపు | ఆకుపచ్చ |
| 2. | పసుపు ద్రావణం (పసుపు) | మార్పులేదు | ఎరుపు మిశ్రమం |
| 3. | నీలి లిట్మస్ | ఎరుపు | — |
| 4. | ఎర్ర లిట్మస్ | — | నీలి |
| 5. | మిథైల్ ఆరంజ్ | ఎరుపు | పసుపు |
| 6. | ఫినాప్థలీన్ | రంగులేదు | గులాబిరంగు |

©KTBS Not to be republished

**క్షారాల ఉపయోగాలు (Uses of bases):**

సోడియం హైడ్రాక్సైడ్, క్యాల్షియం హైడ్రాక్సైడ్ మరియు అమ్మోనియం హైడ్రాక్సైడ్‌లు సామాన్యంగా ఉపయోగించే క్షారాలు.

1. **సోడియం హైడ్రాక్సైడ్ (NaOH) కాస్టిక్ సోడా ఉపయోగాలు:**

- దుస్తులు, ప్లాస్టిక్ మరియు సబ్బుల తయారీలో ఉపయోగిస్తారు.
- పెట్రోలియం శుద్ధీకరణలో ఉపయోగిస్తారు.
- రేయాన్, ఔషధాలు మరియు కాగితం పరిశ్రమలలో ఉపయోగిస్తారు.

2. **క్యాల్షియం హైడ్రాక్సైడ్ (సున్నపు నీరు) [$Ca(OH_2)$] ఉపయోగాలు :**

- గోడలకు సున్నం వేయుటకు ఉపయోగిస్తారు.
- ఆమ్లం విషంవిరుగుడుకు ఉపయోగిస్తారు.
- చలువ పొడి(bleaching powder), సిమెంట్, గార మరియు శిలీంధ్ర నాశకాల తయారీలో ఉపయోగిస్తారు.
- ప్రాణుల చర్మం(skin) నుండి రోమాలను(fur) వేరు చేయుటలో ఉపయోగిస్తారు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**3. అమ్మోనియం హైడ్రాక్సైడ్ [$NH_4(OH)$] ఉపయోగాలు:**

- దుస్తుల పై పడిన సిరా మరకలు మరియు కందెనపు మరకల్ని శుభ్రం చేయుటలో ఉపయోగిస్తారు.
- అమ్మోనియం నైట్రేట్ లాంటి ఎరువులు, రంగులు, ప్లాస్టిక్ మరియు నైలాన్ తయారీలో ఉపయోగిస్తారు.

**దీనిని తెలుసుకోండి :**

*లోహ పరమాణువు పొందని ఏకైక క్షారం అమ్మోనియం హైడ్రాక్సైడ్. లోహానికి బదులుగా ($NH_4$ )$^+$ అనే ర్యాడికల్ కల్గియుంది.*

**తటస్థీకరణం (Neutralization):**

ప్రయోగం :

ఒక కోనికల్ ఫ్లాస్కులో 10ml సోడియం హైడ్రాక్సైడ్ తీసుకోండి. డ్రాపర్ సహాయంతో కొన్ని ఫినాఫ్తలీన్ చుక్కలను వేసి కలపండి. ద్రావణం రంగు ఏమవుతుంది? సోడియం హైడ్రాక్సైడ్ ఒక క్షారమగుట వలన అది గులాబి రంగులోకి వస్తుంది.




*చిత్రం 8.12*
తటస్థీకరణ చర్య

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఇప్పుడు బ్యూరెట్‌ను ఉపయోగించి కొన్ని చుక్కల సజల సల్ఫ్యూరిక్ ఆమ్లాన్ని వేసి కోనికల్ ఫ్లాస్క్‌ను బాగా గిలకరించండి. ఏమి గమనించగలరు?

సజల సల్ఫ్యూరిక్ ఆమ్లాన్ని వేసేటప్పుడు నిధానంగా గులాబి రంగు వర్ణం (fade) తగ్గుతూ పోతుంది. ఎక్కువ మోతాదులో సజల సల్ఫ్యూరిక్ ఆమ్లాన్ని వేస్తే గులాబి రంగు పోయి ద్రావణం వర్ణరహితం అవుతుంది. దీని నుండి ఏమి తెలుసుకోవచ్చు? ఇపుడు ద్రావణం ఆమ్లీయ గుణాన్ని పొందినది.

ఇప్పుడు కొన్ని చుక్కల సోడియం హైడ్రాక్సైడ్ వేసి గిలకరించండి. పునః ద్రావణం గులాబి రంగుకు వస్తుంది. సల్ఫ్యూరిక్ ఆమ్లం చుక్కను వేస్తే ఏమవుతుంది? ద్రావణం వర్ణరహితం అవుతుంది.

క్షారాలు ఆమ్లాలతో చర్య జరిపించినప్పుడు లవణం మరియు నీరు విడుదలయ్యే చర్యను **తటస్థీకరణ చర్య**(neutralization reaction) అని అంటారు. దీని ద్వారా ఏర్పడిన ద్రావణాన్ని **తటస్థ ద్రావణం**(neutralized solution) అంటారు.

ఈ ద్రావణం ఆమ్లత్వాన్ని మరియు క్షారత్వాన్ని పోగొట్టుకుని తటస్థ ద్రావణంగా మారటం వలన దీనిని **తటస్థ ద్రావణం** అంటారు.

**తటస్థీకరణ అనువర్తనాలు (Applications of neutralization):**

మన నిత్య జీవితంలో తటస్థీకరణ విధానం చాలా ఉపయోగకరమైనది.

తేనేటీగల ముళ్ళు ఆమ్లీయమైనవి. అందువల్ల తేనెటీగలు కుట్టిన చోట క్షారగుణ మైన బేకింగ్ పౌడర్‌ను వేసినప్పుడు తటస్థీకరణం జరిగి, నొప్పి(pain) మరియు మంట(burning sensation) స్వభావం తగ్గుతుంది.

ఆహారం జీర్ణమవడానికి అవసరమైన సజల హైడ్రోక్లోరిక్ ఆమ్లం మన జీర్ణాశయంలో కొద్ది ప్రమాణంలో ఉంటుంది. సమయానికి సరిగ్గా ఆహారం సేవించకపోతే లేదా శుభ్రంలేని ఆహారాన్ని సేవించినప్పుడు జీర్ణాశయంలో ఎక్కువ ఆమ్లం ఉత్పత్తి అయ్యి అనారోగ్యాన్ని కలిగిస్తుంది. క్షారాలైన ఆమ్ల రోధకా(antacid)లను ఉపయోగించి అనారోగ్యాన్ని నివారించవచ్చు. దీనివలన జీర్ణాశయం తటస్థీకరణం చెందుతుంది.

రైతులు ఆమ్ల గుణంగల మట్టికి సున్నాన్ని (క్యాల్షియం ఆక్సైడ్) కలపడం ద్వారా మట్టి తటస్థీకరణం చెంది, మొక్కల పెరుగుదలకు సహాయపడుతుంది. ఎక్కువ ఆమ్లత్వం లేదా ఎక్కువ క్షారత్వం ఉన్న నేలలో మొక్కలు సరిగ్గా పెరగవు.



©KTBS Not to be republished

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**ఆమ్లాలు మరియు క్షారాల మధ్య పోలిక (Acids and bases - A comparison):**

| లక్షణం | ఆమ్లాలు | క్షారాలు |
|---|---|---|
| రుచి | పులుపు | చేదు |
| స్పర్శ | చర్మాన్ని కాల్చుతాయి | సబ్బువలె వుంటాయి |
| లిట్మస్ కాగితంతో చర్య | నీలి లిట్మస్‌ను ఎరుపుగా మారుస్తాయి | ఎర్ర లిట్మస్‌ను నీలిరంగుగా మారుస్తాయి |
| సంక్షారకత్వం | సంక్షారకాలయ్యాయి | కొన్ని సంక్షారకత్వాన్ని కల్గి ఉన్నాయి |
| వాహకత్వం | విద్యుత్ వాహకాలు | విద్యుత్ వాహకాలు |
| పరస్పర చర్య | క్షారాలతో చర్యజరిపి లవణం మరియు నీటిని విడుదల చేస్తాయి | ఆమ్లాలతో చర్యజరిపి లవణం మరియు నీటిని విడుదల చేస్తాయి |

©KTBS Not to be republished

**లవణాలు (Salts):**

ఆమ్లాలు మరియు క్షారాలను చర్య జరిపించుట వలన లవణాలను తయారు చేస్తారని తెలుసుకున్నారు. లోహాలు, లోహ ఆక్సైడ్‌లు, లోహ కార్బోనేట్‌లు మరియు లోహ బైకార్బోనేట్లను ఆమ్లాలతో చర్యజరిపించుట ద్వారా లవణాలు లభిస్తాయని మీకు తెలిసింది.

**లవణాల ధర్మాలు (Properties of salts):**

**లవణాల సామాన్య ధర్మాలేవనగా-**

1. దాదాపుగా లవణాలన్ని ఘనపదార్థాలై ఉండి, అధిక ద్రావీభవన (high melting point)స్థానాలను మరియు అధిక ద్రవీభవన (high boiling point) స్థానాలను కలిగి ఉంటాయి.
2. ఎక్కువ లవణాలు నీటిలో కరుగుతాయి.
3. నీటిలో కరిగే లవణాలు, ద్రావణాన్ని ఉత్తమ విద్యుత్ వాహకాలుగా చేస్తాయి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**ప్రముఖ లవణాల ఉపయోగాలు (Uses of important salts):**

1. **సోడియం క్లోరైడ్ (సామాన్య ఉప్పు):**

- మన శరీరానికి కొద్ది మోతాదులో అవసరమై ఉండి, మనం తినే ఆహారానికి రుచిని ఇస్తుంది.
- ఊరగాయ(pickling)లలో చేపలు మరియు మాంసం శుద్ధీకరణ(curing)లో ఉపయోగిస్తారు.
- కుమ్మరి గుంటలు వేయడానికి ఉపయోగిస్తారు.
- క్లోరిన్, హైడ్రోక్లోరిక్ ఆమ్లం, సోడియం కార్బోనేట్, సోడియం హైడ్రాక్సైడ్ మరియు సోడియం బై కార్బోనేట్ తయారీలో దీని అవసరంవుంది.

2. **సోడియం కార్బోనేట్ (వాషింగ్‌సోడా) ($Na_2CO_3$) ఉపయోగాలు:**

- దుస్తులను శుభ్రం చేయుటకు ఉపయోగిస్తారు.
- పెట్రోలియంను శుద్ధీకరించుటలో ఉపయోగిస్తారు.
- కాస్టిక్ సోడా, బోరాక్స్, డిటర్జంట్లు, కాగితాలు మరియు గాజు తయారీలో సోడియం కార్బోనేట్‌ను ఉపయోగిస్తారు.

3. **సోడియం బై కార్బోనేట్ (బేకింగ్‌సోడా) ($NaHCO_3$) ఉపయోగాలు:**

- బ్రెడ్ మరియు కేక్ లాంటి బేకరి ఉత్పన్నాలలో ఉపయోగిస్తారు.
- ఆమ్ల నిరోధకంగా ఉపయోగిస్తారు.
- అగ్నిమాపక యంత్రాలలో ఉపయోగిస్తారు.



చిత్రం 8.13
అగ్నిమాపక యంత్రం

4. **కాపర్ సల్ఫేట్ (మైలుతుత్త) ($CuSO_4$) ఉపయోగాలు:**

- ఔషధాల తయారీలో ఉపయోగిస్తారు.
- శిలీంధ్ర వినాశకారిగా ఉపయోగిస్తారు.
- విద్యుత్లేపనం రంగుల తయారీలో మరియు క్యాలికో ముద్రణ(calico printing) లలో ఉపయోగిస్తారు.

5. **పొటాషియం నైట్రేట్ ($KNO_3$) ఉపయోగాలు :**

- గాజు, ఎరువులు మరియు శీతలీకరణాల పరిశ్రమలలో మరియు గన్ పౌడర్ల తయారీలో ఉపయోగిస్తారు.

©KTBS
Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

6. **పొటాష్ ఆలం [$KAl(SO_4)_2$] ఉపయోగాలు:**

- నీటి శుద్ధీకరణాలలో మరియు ట్యానింగ్ పరిశ్రమలలో ఉపయోగిస్తారు.

| **దీనిని తెలుసుకోండి :** |
| --- |
| జంతువుల చర్మాల నుండి తోళ్ళను పొందే ప్రక్రియను **ట్యానింగ్** అంటారు. |

7. **సిల్వర్ నైట్రేట్ ($AgNO_3$) ఉపయోగాలు:**

- ఫిల్మ్‌లను అభివృద్ధి చేయుటలో ఉపయోగిస్తారు. ఇప్పుడు డిజిటల్ ఛాయాగ్రహణం వినియోగంలో ఉండటంలో ఫిల్మ్‌ల వినియోగం తక్కువయ్యింది.

## $p^H$ విలువ ($p^H$ Value):

వస్తువుల ఆమ్లత్వాన్ని మరియు క్షారత్వాన్ని తెలుసుకొనుటకు సాధ్యమా? దీనిని ప్రత్యేకమైన కొలత $p^H$ ద్వారా కొలవవచ్చు.




*చిత్రం 8.14 : $p^H$ కొలత బద్ద*

| **దీనిని తెలుసుకోండి :** |
| --- |
| $p^H$ అనునది హైడ్రోజన్ అయాన్ సామర్థ్యపు కొలత బద్ద. $p^H$ కొలత ఒక ద్రావణం ఆమ్లమా లేదా క్షారమా అని తెలుపుతుంది. |

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఒక పదార్థం విలువ pH కొలతబద్దలో సున్న నుండి ఏడు లోపల (అనగా 0, 1, 2, 3, 4, 5, 6 అయితే 7 కాదు) వుంటే ఆ పదార్థం ఆమ్లమై ఉంటుంది.

ఒక పదార్థం విలువ $p^H$ కొలతబద్దలో ఏడు కంటే ఎక్కువ ఉండి, పద్నాలుగు వరకు (అనగా 8, 9, 10, 11, 12, 13, 14) వుంటే ఆ వస్తువు క్షారమవుతుంది.

ఒక పదార్థం విలువ $p^H$ కొలతబద్ద పైన ఏడు అయితే ఏమవుతుంది? $p^H$ విలువ ఏడు అయితే ఆ ద్రావణం ఆమ్లమూ కాదు, క్షారమూ కాదు. ఇది తటస్థ ద్రావణమై ఉంటుంది.

**నిత్యజీవితంలో $p^H$ ప్రాముఖ్యత (Importance of $p^H$ in daily life):**

మానవ శరీరం 7 నుండి 7.8 ల $p^H$ వ్యాప్తిలో పని నిర్వహిస్తుంది. మానవ జీర్ణాశయం జీర్ణక్రియలో సహాయపడే హైడ్రోక్లోరిక్ ఆమ్లం (1.5 నుండి 4 $p^H$) ను ఉత్పత్తి చేస్తుంది. ఈ ఆమ్ల ప్రమాణం ఎక్కువైనప్పుడు ఆమ్ల నిరోధ (సరళ క్షారం) కాన్ని తీసుకొని ఎక్కువ ఆమ్లాన్ని తటస్థీకరించవచ్చు.




*చిత్రం 8.15*
*మానవ జీర్ణాశయ మార్గంలో $p^H$ వ్యాప్తి పట్టిక*

నోటిలో $p^H$ విలువ సుమారు 6.5 నుండి 7.5 ఉండాలి. $p^H$ విలువ 6.5 కంటే తక్కువైతే అసిడిటీ(acidity) ఎక్కువై, దంతాలు చెడిపోతాయి. క్షార గుణమున్న టూత్‌పేస్ట్‌ను ఉపయోగించి, దంతాలను శుభ్రపరచుకోవచ్చు.

మొక్కల పెరుగుదలలో మట్టి $p^H$ చాలా ప్రముఖ పాత్రను పోషిస్తుంది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ////////////// గుర్తుంచుకోండి \\\\\\\\\\\\\\

- రసాయనిక పదార్థాలను ఆమ్లాలు, క్షారాలు మరియు లవణాలుగా విభజించడమైనది.
- ఆమ్లాలను జైవిక ఆమ్లాలు మరియు ఖనిజయుక్త ఆమ్లాలుగా వర్గీకరించవచ్చు.
- ప్రకృతిలో లభించే ఆమ్లాలను జైవిక (కర్బన) ఆమ్లాలు అని అంటారు.
- భూమిలో దొరికే ఖనిజాలనుండి తయారు చేసిన ఆమ్లాలు ఖనిజయుక్త ఆమ్లాలు.
- ఆమ్లాలు నీటిలో కరిగినపుడు హైడ్రోజన్ భాగం మరియు ర్యాడికల్ భాగాలుగా విభజన చెందుతాయి.
- నీటిలో కరిగినప్పుడు హైడ్రోజన్ అయాన్‌లను ధన అయాన్‌లుగా విడుదల చేసే సమ్మేళనమే ఆమ్లం అవుతుంది.
- ఆమ్లాలు పుల్లని రుచిని కల్గియుండి, సంక్షారకత్వాన్ని కలిగి ఉంటాయి.
- నీటిలో కరిగిన ఆమ్లం ద్రావణాన్ని వాహకంగా చేస్తాయి.
- ఆమ్లాలు నీలి లిట్మస్‌ను ఎరుపు రంగులోకి మారుస్తాయి.
- ఆమ్లాలు లోహాలతో చర్యనొంది అనుక్రమంగా లవణాలను ఏర్పరచి, హైడ్రోజన్‌ను విడుదల చేస్తాయి.
- ఆమ్లాలతో లోహ కార్బోనేట్లు మరియు లోహ బై కార్బోనేట్లతో చర్య జరిపి లవణాలు, కార్బన్ డై ఆక్సైడ్ మరియు నీరు ఏర్పడుతాయి.
- బంకను తయారుచేయుటకు, సాధారణ ఉప్పును శుద్ధి చేయుటకు గ్లూకోస్ మరియు క్లోరైడ్‌లను తయారు చేయడానికి, హైడ్రోక్లోరిక్ ఆమ్లాన్ని ఉపయోగిస్తారు. దీనిని దుస్తుల పరిశ్రమలు మరియు లోహాలు శుభ్రపరుచుటలో లేదా గ్యాల్వనీకరణానికి ముందు లోహాలను శుద్ధీకరించుటలో ఉపయోగిస్తారు.
- రాగి, ఇత్తడి లేదా కంచు వంటి పాత్రలపై డిజైన్ చేయుటకు మరియు విలువైన లోహాల శుద్ధీకరణలో నైట్రిక్ ఆమ్లాన్ని ఉపయోగిస్తారు. ధాతువుల నుండి లోహాలను సేకరించుటలో మరియు కొన్ని రకాలైన రంగులు, సుగంధ ద్రవ్యాలు, ప్లాస్టిక్, రేయాన్, ఎరువులు, ప్రేలుడు పదార్థాలు మరియు ఔషధాల తయారీలో నైట్రిక్ ఆమ్లాన్ని ఉపయోగిస్తారు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

- పెట్రోలియంను శుద్ధీకరించడానికి, ఎరువుల తయారీలో, డిటర్జెంట్లు, డ్రగ్స్, ప్లాస్టిక్, పెయింట్‌లు మరియు రసాయనాల తయారీలో సల్ఫ్యూరిక్ ఆమ్లాన్ని ఉపయోగిస్తారు. ఇంకా దీనిని కాగితం, చర్మం, దుస్తులు మరియు ఆటోమొబైల్ పరిశ్రమలలో ఉపయోగిస్తారు.
- శీతల పానీయాల తయారీలో కార్బోనిక్ ఆమ్లాన్ని ఉపయోగిస్తారు.
- అతి విలువైన లోహాలపై డిజైన్‌లను వేయుటకు అక్వారేజియాను ఉపయోగిస్తారు.
- నీటిలో క్షారాలు కరిగినప్పుడు లోహ భాగం మరియు హైడ్రాక్సిల్ గుంపులుగా విభజన చెందుతుంది.
- క్షారాలు రుచికి చేదుగావుంటాయి.
- నీటిలో వున్న క్షారాల ద్రావణాలు ఉత్తమ విద్యుత్ వాహకాలు.
- కొన్ని క్షారాలు సంక్షారకత్వాన్ని కలిగిఉంటాయి.
- క్షారాలు ఎర్ర లిట్మస్ కాగితాన్ని నీలి రంగుకు మారుస్తాయి.
- క్షారాలు ఆమ్లాలతో చర్యనొంది, లవణాలు మరియు నీటిని విడుదల చేస్తాయి.
- పదార్థం ఆమ్లమా, క్షారమా లేదా తటస్థమా అని సూచించే రసాయనిక వస్తువు సూచకము.
- పసుపు మరియు ఎర్ర కోసుగడ్డ సహజ సూచకాలు.
- లిట్మస్ కాగితం, మిథైల్ ఆరంజ్ మరియు ఫినాఫ్తలీన్‌లు సామాన్యంగా ఉపయోగించే ఇతర సూచకాలు.
- సోడియం హైడ్రాక్సైడ్ (కాస్టిక్ సోడా)ను దుస్తులు, ప్లాస్టిక్ మరియు డిటర్జంట్ల పరిశ్రమలలో, పెట్రోలియం శుద్ధీకరించుటలో, రేయాన్, ఔషధాలు మరియు కాగితం తయారీలో ఉపయోగిస్తారు.
- సున్నం వేయుటకు చలువపొడి, సిమెంట్ మరియు శిలీంధ్ర నాశక తయారీలో కాల్షియం హైడ్రాక్సైడ్‌ను ఉపయోగిస్తారు. ఆమ్లం విషం విరుగుడులో విషకారిగా ఉపయోగిస్తారు మరియు ప్రాణుల శరీర చర్మంనుండి రోమాలను వేరు చేయుటకు ఉపయోగిస్తారు.



©KTBS Not to be republished

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

- సిరావరకలు మరియు గ్రీన్ మరకలను తొలగించుటకు అమ్మోనియం హైడ్రాక్సైడ్‌ను ఉపయోగిస్తారు. ఇంకా దీనిని ఎరువులు, రంగులు, ప్లాస్టిక్ మరియు నైలాన్‌ల తయారీలో ఉపయోగిస్తారు.
- ఆమ్లమూకాని, క్షారమూకాని ద్రావణాన్ని తటస్థ ద్రావణం అంటారు.
- ఆమ్లాలు లోహాలతో, లోహ ఆక్సైడ్‌లతో, లోహ కార్బొనేట్లతో చర్య జరిపి, తటస్థీకరణం చేయడం ద్వారా లవణాలు ఏర్పడుతాయి.
- లవణాలన్ని దాదాపుగా ఘన పదార్థాలై అధిక ద్రవీభవన స్థానాలను మరియు అధిక భాష్పీభవన స్థానాలను కలిగివుంటాయి. అవి నీటిలో కరుగుతాయి మరియు ద్రావణాలను ఉత్తమ విద్యుత్ వాహకాలుగా చేస్తాయి.
- మానవ శరీరానికి సోడియం క్లోరైడ్ అత్యవసరమైనది. ఊరగాయలలో, చేపలు మరియు మాంసం శుద్ధీకరించుటలో ఉపయోగిస్తారు.
- వాషింగ్ సోడాను దుస్తులను శుభ్రపరచుటకు మరియు పెట్రోలియం శుద్ధీకరణలో ఉపయోగిస్తారు.
- బేకింగ్ సోడాను బేకరి ఉత్పన్నాల తయారీలో ఉపయోగిస్తారు.
- కాపర్ సల్ఫేట్‌ను ఔషధాల తయారీలో మరియు శిలీంధ్ర నాశకాలలో ఉపయోగిస్తారు.
- పొటాషియం నైట్రేట్‌ను గాజు, ఎరువులు మరియు శీతలీకరణ యంత్ర పరిశ్రమలలో ఉపయోగిస్తారు.
- నీటిని శుద్ధీకరించుటలో పొటాష్ ఆలంను ఉపయోగిస్తారు.
- ఫిల్మ్‌లను అభివృద్ధి చేయుటలో సిల్వర్ నైట్రేట్‌ను ఉపయోగిస్తారు.
- పదార్థం ఆమ్ల తీవ్రతను గాని క్షార తీవ్రతను గాని, $p^H$ కొలతబద్ద ఉపయోగించి కొలవవచ్చు.
- $p^H$ కొలతబద్దపై సున్న నుండి ఏడు లోపల విలువ ఆమ్లీయ వస్తువును సూచిస్తుంది.
- 7 కంటే ఎక్కువ మరియు 14 వరకు గల విలువలు క్షారాలను సూచిస్తాయి.
- $p^H$ కొలతబద్దలో సరిగ్గా ఏడు గల విలువలు తటస్థ ద్రావణం లేదా వస్తువును సూచిస్తారు.
- ఆమ్లత్వం ఎక్కువైతే కడుపులో అనారోగ్యం ఏర్పడుతుంది.
- నోటిలో ఆమ్లీయత ఎక్కువైతే దంతక్షయం ఏర్పడుతుంది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ////// సలహాలు \\\\\\

- సమయానికి సరిగ్గా భోంచేసి అసిడిటికి దూరంగావున్నండి.
- మన శరీరంలో జీర్ణక్రియకు ఆటంకాన్ని కల్గించే జంక్‌ఫుడ్ (junk food) ను తినకూడదు. మరియు కార్బోనేట్ పానీయాలిను సేవించరాదు.
- ఉత్తమ ఆహార అలవాట్లు పెంచుకోండి. ఉదయాన్నే రాజు లాంటి ఆహారం సేవించండి.
- మీ శరీర రోగ నిరోధక వ్యవస్థను అభివృద్ధి చేసే విటమిన్ సి వుండే పండ్లు మరియు కూరగాయలను తినండి.

## //////// అభ్యాసాలు \\\\\\\\

**I. ప్రతి పూర్ణ/అసంపూర్ణ వ్యాఖ్యానాల కింద నాలుగు పర్యాయ సమాధానాలు ఇవ్వబడినది. సరైన సమాధానాన్ని ఎన్నుకొని, దానిముందు (✓) గుర్తు వేయండి :**

1. కింది వాటిలో ఏది జైవిక (కర్బన్) ఆమ్లం కానిది.

   అ) లాక్టిక్ ఆమ్లం　　　　ఆ) అసిటిక్ ఆమ్లం

   ఇ) కార్బోనిక్ ఆమ్లం　　　　ఈ) సిట్రిక్ ఆమ్లం

2. హైడ్రోక్లోరిక్ ఆమ్లాన్ని దీనిలో ఉపయోగిస్తారు.

   అ) బంగారం లాంటి విలువైన లోహాల శుద్ధీకరణంలో

   ఆ) పెట్రోల్ శుద్ధీకరించుటలో

   ఇ) సాధారణ లవణం (ఉప్పు) శుద్ధీకరణంలో

   ఈ) శీతలపానీయాల తయారీలో

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

3. కాస్టిక్ సోడాను ఈ పరిశ్రమలలో ఉపయోగించరు.

అ) దుస్తులు ఆ) రేయాన్

ఇ) సబ్బు ఈ) సిమెంట్

4. నేలలో ఆమ్లత్వాన్ని తటస్థీకరించుటలో రైతులు ఉపయోగించే రసాయనం

అ) క్యాల్షియం ఆక్సైడ్ ఆ) క్యాల్షియం హైడ్రాక్సైడ్

ఇ) క్యాల్షియం కార్బోనేట్ ఈ) క్యాల్షియం క్లోరైడ్

**II. ఖాళీలను సరైన పదాలతో పూరించండి :**

1. విటమిన్ సి ని రసాయనికంగా ____________ ఆమ్లం అంటారు.
2. ఖనిజ ఆమ్లాలను ____________ ఆమ్లాలు అంటారు.
3. నీటిలో కరిగే క్షారాలను ____________ అంటారు.

**III. కింది వాటి రసాయన పేర్లను రాయండి :**

1. ఉప్పు 2. కాస్టిక్ సోడా 3. వాషింగ్ సోడా

4. తడి సున్నం 5. బేకింగ్ సోడా 6. ఎప్సం లవణం

**IV. 'అ' పట్టికలో ఇచ్చిన జైవిక ఆమ్లాలను 'ఆ' పట్టికలో ఇచ్చిన ఆహార పదార్థాలతో జతపరచి రాయండి :**

| అ | ఆ |
|---|---|
| 1. ల్యాక్టిక్ ఆమ్లం | అ) కోసుగడ్డ ఆకులు |
| 2. పోలిక్ ఆమ్లం | ఆ) యాపిల్ పండు |
| 3. ట్యానిక్ ఆమ్లం | ఇ) మామిడి కాయ |
| 4. టార్టారిక్ ఆమ్లం | ఈ) టమోటా |
| 5. మ్యాలిక్ ఆమ్లం | ఉ) టీ |
| | ఊ) వినిగర్ |
| | ఋ) పాలు |

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**V. కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి :**

1. జైవిక ఆమ్లాలు అనగానేమి?
2. ఈ కింది వాటికి నాలుగు భౌతికధర్మాలను పట్టీ చేయండి.

   అ) ఆమ్లాలు

   ఆ) క్షారాలు
3. సూచకాలు అనగానేమి? రెండు ఉదాహరణలివ్వండి?
4. తటస్థీకరణ చర్య అనగానేమి?
5. తటస్థీకరణ చర్య రెండు ఉపయోగాలను పట్టీ చేయండి?
6. $p^H$ విలువ అనగానేమి? పదార్థం $p^H$ విలువ 13 అయితే ఇది దేనిని సూచిస్తుంది?
7. ఒక ద్రావణం $p^H$ విలువ 7 దీని నుండి ద్రావణం గురించి ఏమి తెలియును?
8. కింది వాటిలో ప్రతి దానికి రెండు ఉపయోగాలను రాయండి.

   అ) హైడ్రోక్లోరిక్ ఆమ్లం

   ఆ) సల్ఫ్యూరిక్ ఆమ్లం

   ఇ) కాస్టిక్ ఆమ్లం

   ఈ) తడి సున్నం

   ఉ) సోడియం క్లోరైడ్

   ఊ) బేకింగ్ సోడా

   ఋ) వాషింగ్ సోడా
9. ఆమ్లాలు లోహాలతో చర్య జరిగినప్పుడు హైడ్రోజన్ విడుదల అవుతుంది- దీనిని ఒక ప్రయోగం ద్వారా వివరించండి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

10. ఆమ్లము క్యాల్షియం కార్బోనేట్‌తో చర్యజరుపుటను చిత్రసహాయంతో వివరించండి.

11. క్షారము ఆమ్లంతో చర్య జరిపించినపుడు తటస్థీకరణాన్ని చూపు ఒక ప్రయోగాన్ని వివరించండి.

12. ఆమ్లము మరియు క్షారాల ధర్మాలలో ఏవైనా నాలుగు వ్యత్యాసాలను పట్టీ చేయండి.

13. నిత్యజీవితంలో $p^H$ విలువ ప్రాముఖ్యత ఏమి

**VI. కింది సందర్భాలలో ఏమవుతుంది ?**

1. నిమ్మపండు రసంలో నీలి లిట్మస్‌ను అద్దినపుడు
2. సల్ఫ్యూరిక్ ఆమ్లంతో పొటాషియమ్ చర్యజరిపినపుడు
3. సల్ఫ్యూరిక్ ఆమ్లంతో క్యాల్షియమ్ చర్యజరిపినపుడు
4. సల్ఫ్యూరిక్ ఆమ్లంతో మెగ్నీషియమ్ కార్బోనేట్ చర్య జరిపినపుడు
5. క్షారము ఆమ్లంతో చర్యజరిపినపుడు

**VII. కింది వాటికి కారణాలివ్వండి :**

1. ఎర్రచీమ కుట్టినప్పుడు మానవుని చర్మం పై మంట ఏర్పడుతుంది.

2. దుస్తులపై గాఢ సల్ఫ్యూరిక్ ఆమ్ల చుక్కలను వేస్తే, దుస్తులపై రంధ్రం ఏర్పడుతుంది.

3. ఆమ్లాలను లోహపు పాత్రలలో సేకరించరు.

4. ఆల్కలీలన్నీ క్షారాలే అయితే క్షారాలన్నీ ఆల్కలీలు కావు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# అధ్యాయం - 9

# పరమాణువు

# (ATOM)

**ఈ అధ్యాయం అభ్యసించిన తరువాత మీరు :**

- పరమాణువును వ్యాఖ్యానిస్తారు.
- జాన్‌డాల్టన్ చేసిన ఊహలను పట్టీ చేస్తారు.
- ఉప పరమాణువు లేదా పరమాణువు మూలభూత కణాలను పట్టీ చేస్తారు.
- పరమాణువు యొక్క మూలభూత కణాల స్థానాన్ని గుర్తిస్తారు.
- పరమాణువు యొక్క మూలభూత కణాల గుణాలను పోల్చుతారు.
- హైడ్రోజన్ పరమాణువు నిర్మాణాన్ని వివరిస్తారు.
- పరమాణు సంఖ్య, మరియు రాశి సంఖ్యలాంటి పదాలను వ్యాఖ్యానిస్తారు.
- పరమాణువు నిర్మాణంలో కక్ష్యలను గుర్తిస్తారు.
- కక్ష్యలో ఉండాల్సిన గరిష్ఠ ఎలెక్ట్రాన్ల సంఖ్యను లెక్కిస్తారు.
- ఎలెక్ట్రాన్ విన్యాసాన్ని వ్యాఖ్యానిస్తారు.
- మొదటి 12 మూలకాల పరమాణు నిర్మాణాన్ని రాస్తారు.

©KTBS Not to be republished

ప్రాచీన భారతదేశ తత్వజ్ఞానియైన మహర్షి కణాద ఏ పదార్థాన్నైనా పగల కొట్టినప్పుడు అదే పదార్థపు చిన్న చిన్న కణాలు లభిస్తాయి అని ప్రతిపాదించారు. ఇలా చేసేటప్పుడు ఈ కణాలను ఇంక విభజించుటకు అసాధ్యమైన కణాన్ని **పరమాణువు** (atom) అని పిలుస్తారు. గ్రీక్ తత్వజ్ఞానియైన లాసిపస్ మరియు డెమోక్రిటస్ దీనిని **పరమాణువు**(atom) అని పిలిచారు. అంటే విభజించుటకు సాధ్యంకాదని దీని అర్థం. ఈ పరికల్పనలు ప్రయోగాలను ఆధరింపబడివుండలేదు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

బ్రిటిష్ రసాయన శాస్త్రవేత్త అయిన జాన్‌డాల్టన్ ఈ తత్వాన్ని ఒప్పుకున్నారు. ఎన్నో ప్రయోగాలు చేసిన తరువాత తమదే అయిన డాల్టన్ పరమాణు సిద్ధాంతాన్ని ప్రదిపాదించారు. డాల్టన్ పరమాణు సిద్ధాంతం రసాయనిక సంయోగ తత్వాలను ఆధరింపబడియుండెను.

**దీనిని తెలుసుకోండి :**

రసాయనిక సంయోగాల రెండు తత్వాలు ఉన్నాయి.

- రసాయనిక క్రియలో పదార్థాలను సృష్టించుటకు సాధ్యంకాదు మరియు నాశనం చేయుటకు సాధ్యంకాదు.
- రసాయనిక పదార్థాలలో మూలకాలు నిర్దిష్ట ప్రమాణంలో ఉంటాయి.



*చిత్రం 9.1*
*జాన్ డాల్టన్*

జాన్ డాల్టన్ ఒక బ్రిటిషు విజ్ఞాని. తన 12వ వయస్సులోనే అతడు తన అన్నకు పాఠశాలను నిర్వహించడంలో సహాయం చేసేవాడు. రసాయన శాస్త్రంలో ఇతని అత్యంత ప్రతిష్ఠితమైన కార్యం అనగా 1808వ సం. లో ప్రతిపాదించిన పరమాణు సిద్ధాంతం. ఇది రసాయన శాస్త్రంలో పునాదిగా నిలిచిపోయింది. ఇతడు వర్ణాంధత గురించి అధ్యయనం చేసి, దీనిని **డాల్టనిజమ్** అని పిలిచారు.

©KTBS Not to be republished

**డాల్టన్ పరమాణు సిద్ధాంతం (Dalton's Atomic Theory):**

జాన్ డాల్టన్ తన పరమాణు సిద్ధాంతాన్ని 1808 వ సం.లో ప్రతిపాదించారు. అతని తత్వాలు లేదా ఊహలు ఇలా వున్నాయి.

- అన్ని పదార్థాలు పరమాణువు అను చిన్న అవిభాజ్య కణాలతో ఏర్పడినవి.
- పరమాణువులను సృష్టించుటకు మరియు నాశనపరచుటకు సాధ్యంకాదు.
- ఎన్ని రకాల మూలకాలు కలవో అన్ని రకాల పరమాణువులు ఉన్నాయి.
- మూలకాల పరమాణువుల ద్రవ్యరాశి ఒకటే అయివుండి, రసాయన ధర్మాలు ఒకటే అయివుంటాయి.
- వేర్వేరు మూలకాల పరమాణువుల ద్రవ్యరాశి వేర్వేరుగా వుండి, వేరే రసాయనిక ధర్మాలు కల్గియుంటాయి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

- మూలకంలోగల పరమాణువు రసాయనిక క్రియలో పాల్గొంటుంది.
- వివిధ మూలకాల పరమాణువులు సరళ పూర్ణాంకాల నిష్పత్తిలో సంయోగంచెంది, సమ్మేళనాలను ఏర్పరుస్తాయి.
- వివిధ మూలకాల పరమాణువులు వాటి పరమాణు భారాన్ని ఆధరించి, భిన్నంగావుంటాయి.

**దీనిని తెలుసుకోండి :**

*పరమాణు ద్రవ్యరాశి పరమాణువు యొక్క ద్రవ్యరాశియైఉండి, దీనిని పరమాణు ద్రవ్యరాశి ప్రమాణం (atomic mass unit - amu)లో కొలుస్తారు. 1 amu ను డాల్టన్ అని పిలుస్తారు. ఇది కార్బన్ 12 పరమాణువు భారం $\frac{1}{12}$ వ భాగం అయివుంటుంది.*

డాల్టన్ పరమాణు సిద్ధాంతం మరియు పరమాణువు యొక్క అవిభాజ్యత కల్పనను చాలా సంవత్సరాల వరకు ఒప్పుడమైంది. తరువాత విలియమ్ క్రూక్స్ (1878), జె.జె.థామ్సన్ (1879) మరియు గోల్డ్‌స్టీన్ (1886) లాంటి విజ్ఞానులు డాల్టన్ సిద్ధాంతానికి విరుద్ధంగా సిద్ధాంతాలను ప్రతిపాదించారు.

పరమాణువు గురించి డాల్టన్ యొక్క కొన్ని ఊహలు ఖచ్చితంగా వుండలేదు. ఇది కొంత మార్పు చెంది, ప్రస్తుతం దీనిని **ఆధునిక పరమాణు సిద్ధాంతం** (modern atomic theory) అని పిలుస్తారు.

**పరమాణువు యొక్క మూలభూత కణాలు (Fundamental Particles of an atom):**

జీవుల మూలభూత అంశాలు జీవకణాలు ఉన్నట్లుగానే పదార్థపు అంశాలు పరమాణువులయినాయి. పరమాణువును **ఉప పరమాణుకణాలు**గా విభజించవచ్చునని స్పష్టంగా చెప్పుడమైంది.

**ఉప - పరమాణు కణాలు (Sub - atomic particles):**

ఎలెక్ట్రాన్‌లు, ప్రోటానులు, మరియు న్యూట్రానులు పరమాణువు యొక్క ఉప పరమాణు కణాలు. ఈ కణాలను చాలావరకు పరమాణువులన్నింటిలోను చూడవచ్చును. పరమాణువులో ఉపపరమాణువుల కణాల సంఖ్య వేర్వేరు మూలకాలలో వేర్వేరుగా ఉండి, ఎప్పుడూ పూర్ణాంకంగా వుంటుంది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఇప్పుడు మీరు ఈ ఉపపరమాణు కణాలు ఎక్కడ చూడవచ్చునో తెలుసుకోవడానికి కుతూహలంగా వుండవచ్చు.

**ఉప పరమాణు కణాల స్థానం (Position of sub - atomic particles):**

అన్ని పరమాణువులు **కేంద్రకం**(nucleus) అని పిలువబడు నిర్దిష్టమైన ప్రదేశాన్ని పొందివుంటాయి. ప్రోటాన్లు మరియు న్యూట్రాన్లు పరమాణువు యొక్క న్యూక్లియస్‌లో వుంటాయి. కావున వాటిని **న్యూక్లియాన్లు**(nucleons) అంటారు. అలాగయితే ఎలెక్ట్రానులు ఎక్కడ వుంటాయి?




చిత్రం 9.2
పరమాణువు యొక్క ఉపపరమాణు కణాలు

నిర్ధిష్ట కక్ష్యలలో గ్రహాలు సూర్యుని చుట్టూ చుట్టునట్లు, పరమాణువులోగల ఎలెక్ట్రానులు న్యూక్లియస్ చుట్టూ కక్ష్య(orbit)అను నిర్ధిష్ట పథంలో తిరుగుతాయి.

**దీనిని తెలుసుకోండి :**
జె.జె.థామ్సన్ ఎలెక్ట్రాన్‌ను కనుగొన్నారు మరియు జేమ్స్ చేడ్విక్ న్యూట్రాన్‌ను కనుగొన్నారు గోల్డ్‌స్టీన్ ప్రోటాన్‌ను కనుగొన్నారు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**ఎలెక్ట్రానుల లక్షణాలు (Characteristics of electrons):**

- ఎలెక్ట్రాన్‌లు ఋణావేశాన్ని పొందియున్న కణాలు, అవి అన్ని పరమాణువులలో వుంటాయి.
- ఎలెక్ట్రాన్ ద్రవ్యరాశి హైడ్రోజన్ పరమాణు ద్రవ్యరాశి యొక్క $\frac{1}{1840}$ భాగాలంత వుంటుంది.



*చిత్రం 9.3*
*సర్ జె.జె. థామ్సన్*

**దీనిని తెలుసుకోండి:**

సర్ జోసెఫ్ జాన్ థామ్సన్ ఒక బ్రిటిష్ భౌతిక శాస్త్రవేత్త. ఇతడు ఎలెక్ట్రాన్‌ను కనిపెట్టారు. ఈ పరిశోధనకు భౌతిక శాస్త్రంలో 1906 లో నోబెల్ ప్రశస్తి దొరికింది. ఇతడు రసాయన మూలకాల సమస్థానిలను (isotope) వేరుపరచిన ప్రథమ విజ్ఞాని. 1911వ సం.లో ఆర్నెస్ట్ రూథర్ ఫోర్డ్ మరియు 1913వ సం.లో నీల్‌బోర్ అనునతను పరమాణువు యొక్క నూతన మాదరీలను ప్రతిపాదించిన తరువాత థామ్సన్ యొక్క పరమాణు మాదరి వాడుకలో లేక పోయింది.

©KTBS Not to be republished

**ప్రోటానుల లక్షణాలు (Characteristics of protons):**

- ప్రోటానులు పరమాణువులన్నింటిలో కనబడు ధనావేశాన్ని పొందిన కణాలు.
- ప్రోటాను యొక్క సాపేక్ష ద్రవ్యరాశి 1 amu అవుతుంది.

**దీనిని తెలుసుకోండి :**

కార్బన్ 12 పరమాణువు ద్రవ్యరాశి $\frac{1}{12}$ వ భాగానికి పోల్చినపుడు పరమాణువు యొక్క సరాసరి ద్రవ్యరాశిని ఒక మూలకం యొక్క పరమాణు సాపేక్ష ద్రవ్యరాశి అని వ్యాఖ్యానిస్తాం.

**న్యూట్రాన్ల లక్షణాలు (Characteristics of neutrons):**

- న్యూట్రానులు ఏ ఆవేశాలను కలిగియుండవు. అందువలన అవి తటస్థ కణాలు.
- న్యూట్రాన్ సాపేక్ష ద్రవ్యరాశి ప్రోటాన్ ద్రవ్యరాశియంత అంటే 1 amu అయి వుంటుంది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**దీనిని తెలుసుకోండి :**



చిత్రం 9.4
సర్ జె చాడ్‌విక్

*సర్ జేమ్స్ చాడ్‌విక్ ఒక బ్రిటీష్ భౌతికశాస్త్రవేత్త. న్యూట్రాన్‌ను కనిపెట్టినందుకు 1935వ సంవత్సరంలో భౌతికశాస్త్రంలో నోబల్ ప్రశస్తిని పొందారు. ఇతడు న్యూట్రాన్ యొక్క ద్రవ్యరాశిని కూడా కనిపెట్టాడు.*

ఇప్పుడు మనం ఉపపరమాణు కణాల స్థానం, సాపేక్ష ఆవేశం మరియు సాపేక్ష ద్రవ్యరాశులను క్రోడీకరిద్దాం.

| **ఉపపరమాణు కణాలు** | **స్థానం** | **సాపేక్ష ఆవేశం** | **సాపేక్ష ద్రవ్యరాశి (amu)** |
|---|---|---|---|
| ఎలెక్ట్రాన్ | న్యూక్లియస్ బయట నిర్దిష్ట కక్ష్యలలో | ఋణావేశం | హైడ్రోజన్ పరమాణువు యొక్క $\frac{1}{1840}$ భాగం |
| ప్రోటాన్ | న్యూక్లియస్ లోపల | ధనావేశం | 1 |
| న్యూట్రాన్ | న్యూక్లియస్ లోపల | సున్న (ఆవేశం వుండదు) | 1 |

హైడ్రోజన్‌ను వదలిపెట్టి మిగిలిన అన్ని పరమాణువులలో న్యూట్రాన్లు వుంటాయని మీకు ఇదివరకే తెలిసింది. ఇప్పుడు హైడ్రోజన్ పరమాణువు యొక్క నిర్మాణాన్ని తెలుసుకొందాం.

**హైడ్రోజన్ పరమాణువు నిర్మాణం (Structure of hydrogen atom):**

హైడ్రోజన్ పరమాణువును చూపడానికి **H** అక్షరాన్ని వినియోగిస్తారు. **హైడ్రోజన్** పదం గ్రీక్ భాషనుంచి వచ్చింది. **నీరు ఏర్పరచడం** అని దీని అర్థం. ఇది మనకు తెలిసిన అత్యంత తేలికైన, సరళమైన పరమాణువు.

**సర్ హెన్రి క్యావెండిష్** అనునతడు హైడ్రోజన్‌ను కనిపెట్టి, 1766లో ఇది మూలకమని గుర్తించారు. దీనిని **లెవాసియో** హైడ్రోజన్ అని పేరుపెట్టారు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**దీనిని తెలుసుకోండి :**



చిత్రం 9.5
సర్ హెన్రి క్యావెండిష్

సర్ హెన్రి క్యావెండిష్ ఒక బ్రిటిష్ భౌతిక శాస్త్రవేత్త మరియు రసాయన శాస్త్రవేత్త. 1766లో హైడ్రోజన్ లక్షణాలను కనిపెట్టి, దీనిని మూలకమని గుర్తించారు మరియు **జ్వలనీయగాలి** (inflammable air) అని పిలిచారు. తరువాత నీరు హైడ్రోజన్, ఆమ్లజని యొక్క సమ్మేళనమని తెలిపారు. విద్యుచ్ఛక్తి గురించి జరిగిన పరిశోధనలు మూలభూత సిద్ధాంతాలుగా రూపుగొన్నాయి.

హైడ్రోజన్ పరమాణువు నిర్మాణలో న్యూక్లియస్‌లో ఒక ప్రోటాన్ కల్గియుండి, ఒక ఎలెక్ట్రాన్ న్యూక్లియస్ చుట్టూ చుట్టుతుంది.




చిత్రం 9.6

ఏ మూలకములోనైన పరమాణువులోని ప్రోటాన్ల సంఖ్య ఆ నిర్ధిష్ట మూలకానికి అద్వితీయంగా వుంటుంది. ఈ సంఖ్యను **పరమాణుసంఖ్య** (atomic number) అంటారు. హైడ్రోజన్ ఒక ప్రోటాన్‌ను కల్గియుండడం వల్ల దాని పరమాణు సంఖ్య ఒకటి.

**ద్రవ్యరాశి సంఖ్య** (mass number) అని పిలువబడు ఒక అద్వితీయ సంఖ్యను ఒక మూలకం యొక్క ప్రతి పరమాణువు పొందియుంటుంది. పరమాణువు యొక్క న్యూక్లియన్‌లో గల ప్రోటాన్ మరియు న్యూట్రాన్ల మొత్తం సంఖ్యయే ఆ పరమాణువు యొక్క **ద్రవ్యరాశి సంఖ్య**. హైడ్రోజన్‌లో ఒక ప్రోటాన్ వుంటుంది. న్యూట్రాన్లు లేనందువలన దాని ద్రవ్యరాశి సంఖ్య ఒకటి.

**పరమాణువులోగల కక్ష్యలు (Shells of an atom):**

పరమాణువు యొక్క న్యూక్లియన్ చుట్టూ వుండు కక్ష్యలను **కవచాలు** (shells) అంటారు. అవి న్యూక్లియన్ చుట్టూ ఏకకేంద్రీయ వృత్తాలతో చూపుతాయి. ఈ కవచాలను K,L,M,N మొదలగు పేర్లు పెట్టారు.




చిత్రం 9.7 : పరమాణువు యొక్క ఎలెక్ట్రాన్ కక్ష్యలు

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**K- కవచం :**

న్యూక్లియస్‌కు అతి దగ్గరలో గల కవచమే K - కవచం లేదా మొదటి కవచం. ఈ కవచం గరిష్ఠం 2 ఎలెక్ట్రాన్‌లను పొందవచ్చు.

**L- కవచం :**

K - కవచం తరువాత గల కవచమే L - కవచం లేదా రెండవ కవచం. ఇది గరిష్ఠం 8 ఎలవక్ట్రాన్‌లను పొందవచ్చును.

**M- కవచం :**

L - కవచం తరువాత గల కవచమే M - కవచం లేదా మూడవ కవచం ఇది గరిష్ఠం 18 ఎలెక్ట్రాన్‌లను పొందవచ్చును.

**N- కవచం :**

M - కవచం తరువాత గల కవచమే N - కవచం లేదా నాల్గవ కవచం. ఇది గరిష్ఠం 32 ఎలెక్ట్రాన్‌లను పొందవచ్చును.

**ఒక కవచంలో ఉండవలసిన గరిష్ఠ ఎలెక్ట్రాన్‌ల సంఖ్య**
**(Maximum number of electrons in a shell):**

నిర్దిష్ట కవచంలో గల గరిష్ఠ ఎలెక్ట్రాన్‌ల సంఖ్యను కనిపెట్టడం ఎలా? $2n^2$ సూత్రాన్ని ఉపయోగించి, దీనిని కనిపెట్టవచ్చు. ఇక్కడ **n** అంటే కవచ సంఖ్య. K - కవచానికి n = 1, L - కవచానికి n = 2 మొదలగునవి.

ప్రతి కవచంలోగల గరిష్ఠ ఎలెక్ట్రాన్‌ల సంఖ్యను కనిపెట్టండి.

| కవచం పేరు | n | $2n^2$ | గరిష్ఠ ఎలెక్ట్రాన్ల సంఖ్య |
|---|---|---|---|
| K | 1 | $2 \times 1^2 = 2$ | 2 |
| L | 2 | $2 \times 2^2 = 8$ | 8 |
| M | | | |
| N | | | |
| O | | | |
| P | | | |

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**ఎలెక్ట్రాన్ విన్యాసం (Electronic configuration):**

పరమాణువు యొక్క వివిధ కవచాలలో ఎలెక్ట్రాన్‌ల పంపకాన్ని లేదా వితరణను దాని **ఎలెక్ట్రానిక్ విన్యాసం** అంటారు. మొదటి 12 మూలకాల పరమాణువు నిర్మాణాన్ని మరియు ఎలెక్ట్రానుల విన్యాసాన్ని అర్థం చేసుకొనుటకు కింది పట్టికను గమనించండి.

| మూలకం | సంకేతం | పరమాణు నిర్మాణం | ఎలెక్ట్రాన్ విన్యాసం | | | |
|---|---|---|---|---|---|---|
| | | | K | L | M | N |
| హైడ్రోజన్ | H |  | 1 | | | |
| హీలియమ్ | He |  | 2 | | | |
| లిథియమ్ | Li |  | 2 | 1 | | |
| బెరిలియమ్ | Be |  | 2 | 2 | | |
| బోరాన్ | B |  | 2 | 3 | | |

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| కార్బన్ | C |  | 2 | 4 | | |
| నైట్రోజన్ | N |  | 2 | 5 | | |
| ఆక్సిజన్ | O |  | 2 | 6 | | |
| ఫ్లోరిన్ | F |  | 2 | 7 | | |
| నియాన్ | Ne |  | 2 | 8 | | |
| సోడియమ్ | Na |  | 2 | 8 | 1 | |
| మెగ్నీషియమ్ | Mg |  | 2 | 8 | 2 | |

*చిత్రం 9.8 : మూలకాల పరమాణు నిర్మాణం మరియు ఎలెక్ట్రాన్ విన్యాసం*

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ////////////// గుర్తుంచుకోండి \\\\\\\\\\\\\\

- జాన్ డాల్టన్ 1808 లో డాల్టన్ పరమాణు సిద్ధాంతం ప్రతిపాదించారు.
- ఎలెక్ట్రాన్‌లు, ప్రోటాన్లు మరియు న్యూట్రాన్లు పరమాణులోగల ఉపపరమాణు కణాలు.
- ప్రోటాన్, న్యూట్రాన్లు పరమాణువు యొక్క కేంద్రకం (న్యూక్లియస్) లోపల ఉంటాయి.
- పరమాణువు యొక్క న్యూక్లియస్ చుట్టూ ఎలెక్ట్రాన్లు చుట్టుతాయి.
- ఎలెక్ట్రానులు ఋణావేశంగల కణాలు. దీని ద్రవ్యరాశి హైడ్రోజన్ సాపేక్ష ద్రవ్యరాశి యొక్క $\frac{1}{1840}$ భాగంగా వుంటుంది.
- ప్రోటాన్లు ధనావేశంగల కణాలు. దీని సాపేక్ష ద్రవ్యరాశి 1 amu.
- న్యూట్రాన్లు తటస్థంగా వుంటాయి.
- హైడ్రోజన్ తప్ప మిగతా అన్ని మూలకాల పరమాణువులు న్యూట్రాన్లను కల్గివుంటాయి.
- న్యూట్రాన్ సాపేక్ష ద్రవ్యరాశి 1 amu.
- సర్.జె. చాడ్‌విక్ న్యూట్రాన్‌ను కనిపెట్టారు.
- మనకు తెలిసిన అత్యంత తేలికైన, సరళమైన పరమాణువు హైడ్రోజన్
- హైడ్రోజన్‌ను కనిపెట్టినవారు సర్ హెన్రి క్యావెండిష్.
- పరమాణువులోగల ప్రోటాన్ల సంఖ్యను దాని పరమాణు సంఖ్య అంటారు.
- ఒక పరమాణువులో గల ప్రోటాన్, న్యూట్రాన్ల మొత్తం సంఖ్యను ద్రవ్యరాశి సంఖ్య అంటారు.
- పరమాణువు కక్ష్యలను వాటి కవచాలు అంటారు. ఈ కవచంలో గరిష్ట ఎలెక్ట్రాన్‌ల సంఖ్య ఈ విధంగా వుంటుంది. K - కవచం 2, L - కవచం 8, M - కవచం 18 మరియు N - కవచం 32.
- $n$ = 1, 2, 3, 4, 5 వున్నప్పుడు ఒక పరమాణువు కవచంలోగల గరిష్ట ఎలెక్ట్రాన్‌లను $2n^2$ సూత్రంలో కనిపెట్టవచ్చును.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## అభ్యాసాలు

**I. ప్రతి పూర్ణ/అసంపూర్ణ వ్యాఖ్యానాల కింద నాలుగు పర్యాయ సమాధానాలు ఇవ్వబడినది. సరైన సమాధానాన్ని ఎన్నుకొని, దానిముందు (✓) గుర్తు వేయండి :**

1. N - కవచంలో ఉండవలసిన గరిష్ట ఎలెక్ట్రాన్ల సంఖ్య

   అ) 12 ఆ) 18

   ఇ) 2 ఈ) 32

2. ఎలెక్ట్రాన్లు అని పేరు పెట్టిన విజ్ఞాని

   అ) జె.జె.థామ్సన్ ఆ) జాన్ డాల్టన్

   ఇ) కణాద ఈ) జేమ్స్ చాడ్‌విక్

3. న్యూట్రాన్‌ను కనిపెట్టిన విజ్ఞాని

   అ) అర్నెస్ట్ రూథర్ ఫోర్డ్ ఆ) జె.జె.థామ్సన్

   ఇ) జేమ్స్ చాడ్‌విక్ ఈ) జాన్ డాల్టన్

4. న్యూక్లియస్‌లో గల ఉప పరమాణువుల సంఖ్య

   అ) ఎలెక్ట్రానులు మరియు కక్ష్య

   ఆ) ఎలెక్ట్రానులు మరియు న్యూట్రానులు

   ఇ) న్యూట్రానులు మరియు ప్రోటానులు

   ఈ) ప్రోటానులు మరియు ఎలెక్ట్రానులు

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

5. **M** కవచంలోగల గరిష్ఠ ఎలెక్ట్రానుల సంఖ్య

అ) 2 ఆ) 18

ఇ) 50 ఈ) 32

6. హైడ్రోజన్ పరమాణువు సంకేతం

అ) He ఆ) $H_2$

ఇ) Hg ఈ) H

**II. ఖాళీలను సరైన పదాలతో పూరించండి :**

1. మూలకం యొక్క మూలభూత అంశం ___________ .
2. పరమాణువులోగల అత్యంత చిన్న కణాలను ___________ అంటారు.
3. ఎలెక్ట్రాన్ యొక్క ఆవేశం ___________ .
4. ప్రోటాను సాపేక్ష ద్రవ్యరాశి ___________ amu.

**III. 'అ' పట్టికలో ఇవ్వబడిన మూలకాలను 'ఆ' పట్టికలో ఇచ్చిన వాటి ఎలెక్ట్రాన్ విన్యాసాలతో జతపరచి రాయండి :**

| అ | ఆ |
|---|---|
| 1. హైడ్రోజన్ | అ) 2 |
| 2. నైట్రోజన్ | ఆ) 2, 8, 2 |
| 3. లిథియమ్ | ఇ) 2, 8 |
| 4. నియాన్ | ఈ) 2, 5 |
| 5. మెగ్నీషియమ్ | ఉ) 1 |
| | ఊ) 2, 1 |

© KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**IV. కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి :**

1. పరమాణు సంఖ్య అనగానేమి?
2. 1 amu అనగానేమి?
3. ఉప పరమాణువుల కణాలను వివరింటండి.
4. ద్రవ్యరాశి సంఖ్య అనగానేమి?
5. ఎలెక్ట్రాన్ విన్యాసం అనగానేమి?
6. వీటి లక్షణాలను తెల్పండి.

   అ) ఎలెక్ట్రాన్‌లు

   ఆ) ప్రోటాన్‌లు

   ఇ) న్యూట్రాన్‌లు
7. డాల్టన్ పరమాణు సిద్ధాంతం యొక్క నాలుగు తత్వాలను పట్టీ చేయండి.
8. న్యూట్రానులను తటస్థ కణాలు అంటారు. ఎందుకు?

### యోజనాకార్యం

- ఒక మూలకం పరమాణు నిర్మాణాన్ని చూపించు మాదరీని తయారు చేయండి.
- మొదటి 20 మూలకాల సంకేతాలు మరియు ఎలెక్ట్రాన్ పంపకం చార్ట్ తయారు చేయండి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## అధ్యాయం - 10

# కఠిన మరియు మృధు జలం

## (HARD AND SOFT WATER)

**ఈ అధ్యాయం అభ్యసించిన తరువాత మీరు :**

- కఠిన జలం అర్థాన్ని స్మరించుకుంటారు.
- కఠిన జలంను వ్యాఖ్యానిస్తారు.
- కఠిన జలంలో గల లవణాలను పట్టీ చేస్తారు.
- కఠిన జలం అనానుకూలాలను పట్టీ చేస్తారు.
- మృధు జలంను వ్యాఖ్యానిస్తారు.
- కఠిన జలాన్ని మృధుపరచు సరళ ప్రయోగాలను చేస్తారు.
- మృధు జలం ఉపయోగాలను ప్రశంసిస్తారు.
- కఠినజలం, మృధుజలం మధ్య వ్యత్యాసాలను తెలుసుకుంటారు.
- హైడ్రోజన్ పరమాణువుల రకాలను గుర్తిస్తారు.
- భారజలాన్ని వ్యాఖ్యానిస్తారు.
- భారజలం భౌతిక ధర్మాలను పట్టీ చేస్తారు.
- భారజలం ఉపయోగాలను తెలుసుకుంటారు.
- భారజలం అనానుకూలాలను తెలుసుకుంటారు.

©KTBS Not to be republished

భూమి ఉపరితలం పైన వివిధ నీటి మూలాలు గలవని మీకు తెలుసు. సముద్రం మరియు మహాసముద్రాలు నీటియొక్క అత్యంత పెద్ద మూలాలు. ఈ నీటిని మానవులు ఉపయోగించుటకు యోగ్యమైనదా? లేదు. ఎందుకో మీకు తెలుసా?

**దీనిని తెలుసుకోండి :**

*మార్చ్ 22వ తేదీని **విశ్వజలదినోత్సవంగా** ఆచరిస్తాం.*

ఉప్పు, చక్కెర, బెల్లం లాంటి వస్తువులను నీటిలో కరిగించుటకు ప్రయత్నించారా? అవి కరుగునా? అనేక వస్తువులు నీటిలో కరుగుతాయి. ఎందుకు? అని మీకు తెలుసునా? ఎందుకనగా నీరు ఒక సార్వత్రిక ద్రావణి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

వస్తువులు లేదా రసాయనాలు నీటిలో కరిగినప్పుడు ఏమగునో తెలుసుకొందాం.

**ప్రయోగం:**

ఐదు పరీక్షనాళికలలో - A, B, C, D మరియు E లలో సమ ప్రమాణపు స్వేదన జలాన్ని (distilled water) తీసుకోండి. సోడియమ్, పొటాషియమ్, అమోనియమ్, క్యాల్షియమ్ మరియు మెగ్నీషియం క్లోరైడ్‌లను క్రమంగా ఈ పరీక్షనాళికలలో కరిగించండి.




*చిత్రం 10.1 : ద్రావణాల మాదరీలు*

ప్రతి పరీక్షనాళికకు కొద్దిగా సబ్బు (soap) నీటి ద్రావణాన్ని కలపండి. పరీక్షనాళికలను బాగా గిలకరించండి. ఏమి గమనించారు?

**A, B** మరియు **C** పరీక్షనాళికలోగల ద్రావణాలు సబ్బు ద్రావణంతో నురుగును ఏర్పరుస్తాయి. **D** మరియు **E** పరీక్షనాళికలలోగల ద్రావణాలు సబ్బు ద్రావణంతో నురుగును ఏర్పరచవు?

దీని వలన ఏమి తెలుస్తుంది? నీటిలోగల క్యాల్షియం మరియు మెగ్నీషియం లవణాలు సబ్బు ద్రావణంతో నురుగు ఏర్పడటాన్ని అరికట్టుతాయి.

**కఠిన జలం (Hard water):**

క్యాల్షియం మరియు మెగ్నీషియమ్‌ల క్లోరైడ్‌లు, సల్ఫేట్‌లు మరియు బై కార్బోనేట్ లవణాలు నీటిలో కరిగివుంటే ఆ నీటిని **కఠిన జలం** అంటారు.

**ఉదాహరణం** : కొన్ని సముద్రాలు నీరు మరియు బావులనీరు కఠినంగా వుంటుంది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**మృధు జలం (Soft water) :**

నీటి యొక్క కఠినత్వానికి కారణమైన క్యాల్షియమ్ మరియు మెగ్నీషియం లవణాలు లేని నీటిని **మృధు జలం** అంటారు.

**ఉదాహరణ** : వర్షపు నీరు, స్వేదన జలం

| **దీనిని తెలుసుకోండి :** |
|---|
| క్యాల్షియం క్లోరైడ్, క్యాల్షియం సల్ఫేట్, క్యాల్సియం బైకార్బోనేట్, మెగ్నీషియం క్లోరైడ్ మెగ్నీషియం సల్ఫేట్ మరియు మెగ్నీషియమ్ కార్బోనేట్‌లలో ఏదో ఒకటి కఠిన జలంతో కూడివుండవచ్చు. |

కఠిన జలాన్ని పొందియున్న ప్రాంతాలు కొన్ని సమస్యలను ఎదుర్కొంటున్నాయి.

**కఠిన జలం అనానుకూలాలు (Disadvantages of hard water) :**

మూలాలన్నింటి నీరు సబ్బుతో చర్యనొంది నురుగు ఏర్పరచకుండా వుండటాన్ని మీరు గమనించారా? ఎందుకో మీకు తెలుసా?

కఠిన జలంతో బట్టలను ఉతికినప్పుడు, నీటిలోగల మెగ్నీషియమ్ అయానులు ($Mg^{++}$) మరియు క్యాల్షియం అయానులు($ca^{++}$) సబ్బుతో చర్యజరిపి, నీటిలో కరగని మైలం(scum)ను ఏర్పరుస్తాయి. దీనివల్ల సబ్బు వృథా అవుతుంది. అలాగే బట్టలు కూడా శుభ్రంకావు.

ఎక్కువ కర్మాగారాలలో జరుగు ప్రకియలకు అతి వేడిమి గల ఆవిరి (super heated steam) అవసరం వుంటుంది. ఈ ఎక్కువ ఉష్ణంగల ఆవిరిని తయారు చేయుటకు పెద్ద బాయిలర్(boiler) లలో నీటిని వేడిచేసి, పైపుల ద్వారా పంపబడుతుంది.

ఈ ఉద్దేశంకోసం క్యాల్షియమ్ కార్బోనేట్ గల కఠిన జలాన్ని ఉపయోగిస్తే, క్యాల్షియం బై కార్బోనేట్, కరగని క్యాల్షియం కార్బోనేట్‌గా వియోగం చెందుతుంది.

క్యాల్షియం బై కార్బోనేట్ $\xrightarrow{\text{మరిగించడం}}$ క్యాల్షియం కార్బోనేట్+కార్బన్ డై ఆక్సైడ్+నీరు.

ఇలా ఏర్పడిన క్యాల్షియమ్ కార్బోనేట్ బాయిలర్ అడుగుబాగాన మరియు పైపుల గోడలలో సేకరింపబడుతుంది. ఈ సేకరణ రాయిలాగా వుంటుంది. దీనిని **స్కేలింగ్** (scaling) అంటారు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



చిత్రం 10.2 : పైపులలో స్కేలింగ్

ఇలా సేకరించబడిన క్యాల్షియమ్ కార్బోనేట్ ఉష్ణ అవాహకం. ఎక్కువ ఎక్కువగా కఠిన నీటిని మరిగిస్తే, అధికంగా సేకరింపబడుతుంది. నీటిని ఇంకా వేడిచేసినప్పుడు అది మరగడానికి ఇంకా ఎక్కువ సమయాన్ని తీసుకోవడం గమనించవచ్చును. క్యాల్షియం కార్బోనేట్ యొక్క ఈ సేకరణ బాయ్లర్‌లలో చీలిక(crack) లను మరియు బాయ్లర్ పగిలి హాని కలిగించవచ్చును. కావున పరిశ్రమలలో కఠిన నీటి ఉపయోగం మితవ్యయం(economical) కాదు. మరియు సురక్షితము(safe) కాదు.

పాత్రలను కఠిన జలంతో కడిగినప్పుడు, కాంతిని పోగొట్టుకొంటాయి. ఈ పాత్రలు కాంతిహీనంగాను మరియు మురికిగాను కనబడుతాయి.

**కఠిన జలం విధాలు (Types of hard water):**

కఠిన జలంలో రెండు రకాలు ఉన్నాయి. అవి తాత్కాలిక కఠిన జలం మరియు శాశ్వత కఠిన జలం.

**తాత్కాలిక కఠిన జలం (Temporary hard water):**

కరగియున్న క్యాల్షియమ్, మెగ్నీషియమ్‌ల బైకార్బోనేట్‌ల వల్ల నీటి తాత్కాలిక కఠినత్వం ఏర్పడుతుంది. నీటి యొక్క తాత్కాలిక కఠినత్వాన్ని మరిగించడం(boiling) వల్ల నివారించవచ్చును. దీనివల్ల బైకార్బోనేట్‌లు కార్బోనేట్‌లుగా వియోగం చెందుతాయి. ఇలా ఏర్పడిన కార్బోనేట్‌లను వడబోసి తీయవచ్చును.

**శాశ్వత కఠిన జలం (Permanent hard water):**

కరగియున్న క్యాల్షియమ్ మరియు మెగ్నీషియమ్ క్లోరైడ్ మరియు సల్ఫేటులవల్ల శాశ్వత కఠినత్వం ఏర్పడుతుంది. సోడియం కార్బోనేట్‌ను నీటిలో కలపడంవల్ల లేదా శాశ్వత కఠిన జలాన్ని జియోలైట్ (zeolite) ద్వారా పంపడం ద్వారా శాశ్వత కఠినత్వాన్ని నివారించవచ్చును.

కఠిన జలం కొన్ని అనానుకూలాలను పొందియుండడంవల్ల దీనిని మృధు పరచాలి. అందులో కరిగివున్న లవణాల ఆధారంగా నీటిని మృధు పరచుటకు వివిధ విధానాలను అనుసరించబడుతుంది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**కఠిన జలాన్ని మృధుపరచు విధానాలు (Methods to soften hard water):**

1. మరిగించడం (boiling) నీరు కఠినత్వాన్ని నివారించుటకు కఠిన నీటిని మరిగించి, వడబోయవలెను.

2. సోడియం బై కార్బోనేట్ (washing soda) ను చేర్పించడం.

**కార్యాచరణం 10.1 :** ఒక బీకరులో 20 ml కఠిన జలాన్ని తీసుకోండి ఒక స్పూన్ సోడియమ్ బైకార్బోనేట్‌ను దానిలో కలపండి. మీరు ఏమి గమనిస్తారు? కరగని అవక్షేపం (precipitate) ఏర్పడుతుంది.

తీసుకున్న క్యాల్షియమ్ కార్బోనేట్ లేదా మెగ్నీషియమ్ కార్బోనేట్ అయివుంటుంది. ఈ అవక్షేపాన్ని వడబోసి తీయండి. ఇలా పొందిన నీరు మృధువుగా ఉంటుంది.

ఈ నీటిని మళ్ళీ పరీక్షించుటకు సబ్బు ద్రావణాన్ని కలిపి, గిలకరించండి. నురుగు వచ్చునా? ఔను, నురుగు రావడంవల్ల నీరు మృధువుగా మారిందని తెలుసుకోవచ్చు.

**అయాను వినిమయ పద్ధతి (Ion Exchange Process ):**

క్యాల్షియమ్, మెగ్నీషియమ్ కరిగియున్న క్లోరైడ్, సల్ఫేట్ లవణాల కారణంగా శాశ్వత కఠిన జలం ఏర్పడుతుంది. ఇలాంటి కఠినత్వాన్ని అయాను వినిమయ పద్ధతి ద్వారా నివారించవచ్చు.



*చిత్రం 10.3 : అయానుల వినిమయ ప్రక్రియ*

కఠిన జలాన్ని జియోలైట్ అను మిశ్రమం ద్వారా పంపి మృధుజలాన్ని పొందవచ్చును. సోడియం, అల్యూమినిమమ్ మరియు సిలికేట్ ఆక్సైడ్‌ల మిశ్రమమే జియోలైట్. కఠిన జలాన్ని ఈ మిశ్రమం ద్వారా పంపినపుడు మిశ్రమం యొక్క సోడియం అయానులు. కఠిన జలంలోని క్యాల్షియమ్ అయానులు మరియు మెగ్నీషియమ్ అయానులను స్థలాంతరం చేయడం ద్వారా నీరు మృధువవుతుంది. గృహకృత్యాల ఉపయోగంలో వాణిజ్య ఉపయోగాలలో నీటి శుద్ధీకరణానికి జియోలైట్‌ను విస్తారంగా ఉపయోగిస్తారు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**దీనిని తెలుసుకోండి :**

జియొలైట్‌కు ఒక ఉదాహరణం న్యాట్రోలైట్ $Na_2Al_2Si_3O_{10}.\ 2H_2O$ సంశ్లేషించిన జియొలైట్‌ను **పర్ముటిట్** అంటారు. అందువలన ఈ పద్ధతిని **పర్ముటిట్ పద్ధతి** అంటారు.

**మృధుజలం ఉపయోగాలు (Uses of soft water):**

1. మృధుజలం సబ్బుతో చర్యనొందిన వెంటనే నురుగునివ్వడం వల్ల కఠిన జలం కన్నా ఎక్కువ ప్రయోజనకారి.
2. మృధుజలం ఉపయోగించడంవల్ల వస్తువులు ఎక్కువగా మన్నిక వస్తాయి.
3. మృధుజలం మానవులలో జీర్ణక్రియ ఉత్తమపరచడానికి సహాయపడుతుంది.



*చిత్రం 10.4 : మృధుజలం సబ్బుతో నురుగు ఇస్తుంది*

**కఠిన జలం మరియు మృధు జలం మధ్యగల వ్యత్యాసాలు (Differences between hard water and soft water):**

| కఠినజలం | మృధుజలం |
|---|---|
| 1. కఠినజలం సబ్బుతో సులభంగా నురుగునివ్వదు. | 1. మృధుజలం సబ్బుతో సులభంగా నురుగునిస్తుంది. |
| 2. ఇందులో కరిగిన క్యాల్షియమ్ మరియు మెగ్నీషియమ్ లవణాలుంటాయి. | 2. కఠినజలంలో కరిగిన క్యాల్షియమ్ మరియు మెగ్నీషియమ్ లవణాలు ఉండవు. |

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

### హైడ్రోజన్ పరమాణువు విధాలు (Types of hydrogen atom) :-

హైడ్రోజన్ పరమాణు నిర్మాణాన్ని ఇది వరకే మీరు తెలుసుకొన్నారు. హైడ్రోజన్ పరమాణువులలో వివిధ రకాలుఉన్నాయి. ఈ వివిధ హైడ్రోజన్ పరమాణువుల మధ్య వ్యత్యాసమేమిటి?




చిత్రం 10.5
హైడ్రోజన్ పరమాణు నిర్మాణం

హైడ్రోజన్ పరమాణువులలో ఒక ప్రోటాన్ మరియు ఒక ఎలెక్ట్రాన్ కలిగివుంటుంది దీనిని ప్రోటియమ్ అంటారు.

ఒక ప్రోటాన్, ఒక న్యూట్రాన్ మరియు ఒక ఎలెక్ట్రాన్ పొందియున్న హైడ్రోజన్ పరమాణువును **డ్యుటేరియమ్**(duterium) అంటారు.

ఒక ప్రోటాన్, రెండు న్యూట్రాన్లు మరియు ఒక ఎలెక్ట్రాన్ పొందియున్న హైడ్రోజన్ పరమాణువును **ట్రిటియమ్**(tritium) అంటారు.

**దీనిని తెలుసుకోండి :**

ఒకే సంఖ్య ప్రోటానులను, వేర్వేరు సంఖ్య న్యూట్రానులను పొందియున్న మూలకాలను ***ఐసోటోపులు (సమస్థానీయములు)*** *(isotopes) అంటారు.*

### భారజలం (Heavy water):

డ్యుటేరియమ్ ఆక్సిజన్‌తో చర్యనొంది డ్యుటేరియమ్ ఆక్సైడ్($D_2O$)అను సమ్మేళనాన్ని ఏర్పరుస్తుంది. దీనిని **భారజలం**(heavy water) అంటారు.

**దీనిని తెలుసుకోండి :**

*అమెరికాకు చెందిన రసాయన శాస్త్రవేత్త అయిన హెరాల్డ్ సి.యూరి డ్యుటేరియమ్‌ను కనిపెట్టారు. ఈ పరిశోధన కోసం 1934 లో రసాయన శాస్త్ర నోబల్ ప్రశస్తి వీరికి లభించింది.*

*ద్రవ హైడ్రోజన్ మాదరిని, మళ్ళీ మళ్ళీ స్వేదనం (distilling) చేయుట ద్వారా హైడ్రోజన్ స్థిర ఐసోటోప్ అయిన డ్యుటేరియమ్‌ను వేరుపరచారు.*

*పరమాణు బాంబ్ తయారీలో హెరాల్డ్ సి.యూరి మహత్తరమైన పాత్ర వహించారు. నిర్జీవ ద్రవ్యంనుండి జైవిక వస్తువులను అభివృద్ధి చేయు విషయంలో వైజ్ఞానిక క్షేత్రంలో ప్రసిద్ధులైనారు.*



చిత్రం 10.6
హెరాల్డ్ సి.యూరి

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**భారజలం భౌతిక ధర్మాలు (Physical properties of heavy water):**

భార జలం భౌతిక ధర్మాలు నీటికంటే ఎక్కువ భిన్నంగా వుంటాయి. హైడ్రోజన్ మరియు డ్యుటేరియం యొక్క పరమాణు ద్రవ్యరాశులలో వ్యత్యాసంగా వుండడమే దీనికి కారణం.

| దీనిని తెలుసుకోండి : |
|---|
| హైడ్రోజన్ పరమాణు ద్రవ్యరాశి 1.0079 amu మరియు డ్యుటేరియమ్ పరమాణు ద్రవ్యరాశి 2.014 amu.(amu-atomic mass unit) |

సామాన్య నీటికంటే భారజలం 10 శాతం భారంగా వుంటుంది. డ్యుటేరియమ్‌లో గల ఎక్కువ న్యూట్రాన్లే దీనికి కారణం.

కింద పట్టికలో నీరు మరియు భారజలం మధ్య వ్యత్యాసాలను ఇవ్వడమైనది.

| నీరు | భారజలం |
|---|---|
| 1. $0^0$C లో మంచుగడ్డగా ఉంటుంది | $3.82^0$ C వద్ద మంచుగడ్డ అవుతుంది. |
| 2. $100^0$C వద్ద మరుగుతుంది. | $101.42^0$C వద్ద మరుగుతుంది. |
| 3. నీటిలో మంచుగడ్డ తేలుతుంది. | భారజలంలో మంచుగడ్డ మునుగుతుంది. |

**భారజలం ఉపయోగాలు (Uses of heavy water):**

డ్యుటేరియమ్‌ను తయారు చేయడానికి మరియు న్యూక్లియర్ రియాక్టర్‌లలో (nuclear reactor) భారజలాన్ని ఉపయోగిస్తారు. పైతరగతులలో న్యూక్లియర్ రియాక్టర్ల గురించి తెలుసుకుంటారు.

**భారజలం అనానుకూలాలు (Disadvantages of heavy water):**

నీరు మనకు చాలా అవసరమైననూ, భారజలం కొన్ని అనానుకూలాలను పొందియుంది.

1. భారజలం కొంచెం విషకారి.
2. జీవులకు ఇది హానికారకం.
3. ఇది వ్యవసాయానికి యోగ్యంకాదు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ////////////// గుర్తుంచుకోండి \\\\\\\\\\\\\\

- నీరు ఒక సార్వత్రిక ద్రావిణి.
- కఠిన జలంలో క్యాల్షియమ్ లేదా మెగ్నీషియమ్‌లు కరిగిన క్లోరైడ్‌లు, సల్ఫేట్‌లు మరియు బై కార్బోనేట్‌లు ఉంటాయి.
- నీటి కఠినత్వానికి కారణమైన క్యాల్షియమ్, మెగ్నీషియమ్ లవణాలు లేని ముక్త నీటిని మృధుజలం అంటారు.
- కరిగిన క్యాల్షియమ్ మెగ్నీషియమ్ బై కార్బోనేట్‌ల వల్ల నీటికి తాత్కాలిక కఠినత్వం ఏర్పడుతుంది.
- కఠిన జలాన్ని మృధువు చేయడానికి కాంచాలి, సోడియమ్ కార్బోనేట్‌ను చేర్చాలి లేదా అయాన్ పద్ధతిని ఉపయోగించాలి.
- కరిగిన క్యాల్షియమ్ మెగ్నీషియమ్‌లు క్లోరైడ్ మరియు సల్ఫేట్‌లతో శాశ్వత కఠినత్వం ఏర్పడుతుంది.
- నీటి తాత్కాలిక కఠినత్వాన్ని మరిగించుట ద్వారా నివారించవచ్చు.
- సోడియమ్ కార్బోనేట్ వేయడం ద్వారా లేదా అయాను వినిమయ పద్ధతి ద్వారా నీటి శాశ్వత కఠినత్వాన్ని నివారించవచ్చు.
- మృధునీరు సబ్బుతో కఠిన జలం కన్నా ఎక్కువ నురుగును ఇవ్వడంవల్ల మరియు మృధుజల ఉపయోగంవల్ల విద్యుత్ ఉపకరణాలు ఎక్కువ మన్నికకు రావడంవల్ల మృధుజలం చౌకం మరియు సమర్థమైనది.
- ఒక ప్రోటాన్, ఒక న్యూట్రాన్ మరియు ఒక ఎలెక్ట్రాన్ కల్గియున్న హైడ్రోజన్ మరియు అణువును డ్యుటేరియమ్ అంటారు.
- ఒక ప్రోటాన్, రెండు న్యూట్రానులు మరియు ఒక ఎలెక్ట్రాన్‌ను పొందియున్న హైడ్రోజన్‌ను ట్రిటియమ్ అంటారు.
- డ్యుటేరియమ్ ఆక్సైడ్‌ను భారజలం అంటారు.
- హెరాల్డ్ సి.యూరి డ్యుటేరియమ్‌ను కనుగొన్నారు.
- సాధారణ నీటికంటే భారజలం 10 శాతం భారంగా ఉంటుంది.
- భారజలం $3.82^{0}C$ వద్ద మంచుగడ్డ అవుతుంది మరియు $101.42^{0}C$ వద్ద మరుగుతుంది.



©KTBS Not to be republished

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

- మంచుగడ్డ నీటిలో తేలితే, భారజలంలో మునుగుతుంది.
- న్యూక్లియస్ రియాక్టర్లలో మరియు డ్యుటేరియమ్ తయారీలో భారజలాన్ని ఉపయోగిస్తారు.
- భారజలం కొంచెం విషకారిగాఉండి, జీవులకు హాని కలిగిస్తుంది మరియు వ్యవసాయానికి యోగ్యంకాదు.

## ////// సలహాలు \\\\\\

- సబ్బును మితంగా వాడటానికి బట్టలు ఉతుకునప్పుడు మరియు పాత్రలు కడుగునప్పుడు మృదుజలాన్ని ఉపయోగించండి.
- నీటిని మితంగా ఉపయోగించండి.

## //////// అభ్యాసాలు \\\\\\\\

**I. ప్రతి పూర్ణ/అసంపూర్ణ వ్యాఖ్యానాల కింద నాలుగు పర్యాయ సమాధానాలు ఇవ్వబడినది. సరైన సమాధానాన్ని ఎన్నుకొని, దానిముందు (✓) గుర్తు వేయండి :**

1. క్యాల్షియమ్ కార్బోనేట్ రసాయన సూత్రం

అ) $CaHCO_3$ ఆ) $Ca(HCO_3)_2$

ఇ) $CaH(CO_3)_2$ ఈ) $Ca_2(HCO_3)_2$

2. నీటిలో కరిగిన క్లోరైడ్ మరియు సల్ఫేట్ల కారణంగా నీటికి శాశ్వత కఠినత్వం ఏర్పడుతుంది.

అ) Na మరియు Mg ఆ) Ca మరియు Fe

ఇ) Ca మరియు Mg ఈ) Na మరియు Mn

3. డ్యుటేరియమ్‌లోగల ప్రోటానులు, న్యూట్రానులు మరియు ఎలెక్ట్రానుల సంఖ్య

అ) 1, 1, 1 ఆ) 1, 0, 2

ఇ) 0, 1, 1 ఈ) 1, 2, 3

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**II. ఖాళీలను సరైన పదాలతో నింపండి :**

1. నీటి తాత్కాలిక కఠినత్వం ____________ మరియు ____________ ల కరిగిన బై కార్బోనేట్‌లనుండి ఏర్పడుతుంది.
2. వాణిజ్య ఉపయోగానికి ఉపయోగించు నీటిని ____________ తో శుభ్రపరుస్తారు.
3. హైడ్రోజన్ ____________ ప్రోటానులు మరియు ____________ న్యూట్రానులను పొందియుంటుంది.
4. కఠిన జలం ____________ ఉష్ణోగ్రతలో గడ్డకట్టుతుంది
5. కఠిన జలం ____________ $^0$C వద్ద మరుగుతుంది.
6. పరమాణువులో ____________ మరియు ____________ ల మొత్తం సంఖ్యను ద్రవ్యరాశి సంఖ్య అంటారు.

**III. గుంపుకు చేరని పదాన్ని, దాని కింద గీత గీసి గుర్తించండి:**

1. హైడ్రోజన్, హీలియమ్, ట్రైటియమ్, డ్యుటేరియమ్
2. క్యాల్షియమ్ క్లోరైడ్, మెగ్నీషియమ్ సల్ఫేట్, కార్బన్ డై ఆక్సైడ్, క్యాల్షియమ్ బై కార్బోనేట్.

**IV. ఈ కిందివాటిని పేర్కొనండి :**

1. భార జలంలో గల హైడ్రోజన్ ఐసోటోప్.
2. డ్యుటేరియమ్‌ను కనిపెట్టిన విజ్ఞాని.
3. నీటి తాత్కాలిక కఠినత్వాన్ని నివారించు విధానం.
4. సోడియమ్ మరియు అల్యూమినియమ్ ఆక్సైడ్‌లు, ఇసుక మరియు నీటి మిశ్రమం.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**V. కింద ప్రశ్నలకు సమాధానాలివ్వండి :**

1. కఠిన జలం యొక్క రెండు అనానుకూలాలను రాయండి.
2. మృదుజలం అనగానేమి?
3. కఠిన జలాన్ని మృదుపరచు రెండు విధానాలను వివరించండి.
4. మృదుజలం ఉపయోగాలను రాయండి.
5. కఠిన జలం మరియు మృదుజలం మధ్య వ్యత్యాసాలను తెల్పండి.
6. కఠిన జలంలోగల లవణాలను తెల్పండి.
7. జియోలైట్‌ను ఎందుకు ఉపయోగిస్తారు?
8. నీటి కఠినత్వం మరియు మృదుత్వంను కనిపెట్టడానికి ఒక ప్రయోగాన్ని వివరించండి.

**VI. కింది సందర్భాలలో ఏమి జరుగునో తెల్పండి :**

1. బట్టలను ఉతుకుటకు కఠినజలాన్ని ఉపయోగించినపుడు
2. భారజలం గల బీకరులో మంచుగడ్డను వేసినపుడు
3. ఎల్లప్పుడు కఠినజలంతో పాత్రలు కడిగినపుడు
4. కఠినజలం గల బీకర్‌లో వాషింగ్ సోడాను కలిపినపుడు.

**VII. ఈ కింది వాటికి కారణాలివ్వండి :**

1. కర్మాగారాలలోగల బాయిలర్‌లలో కఠినజలాన్ని ఉపయోగించడం అపాయకరం.
2. వ్యవసాయానికి భారజలం యోగ్యంకాదు.
3. భారజలం యొక్క భౌతిక ధర్మాలు సాధారణ నీటికంటే భిన్నంగా ఉంటాయి.



©KTBS Not to be republished

Downloaded from https:// www.studiestoday.com